శ్రీమతే రామానుజాయ నమః.

అపారకరుణామృతసాగరులైన, శ్రీపరాశరభట్టార్యుల

పరమకృపతో ప్రసాదించిన

సవ్యాఖ్యాన అష్టశ్లోకి.

శ్రీ-ఉ-వే-శ్రీమాన్, ప్రతివాదిభయంకరం అణ్ణంగారు

[illegible] వ్యాఖ్యానము ననుసరించి

మూలమునకు

శ్రీ-ఉ-వే-శ్రీమాన్, [illegible]

[illegible]

తిరుమల [illegible] స్వామి [illegible]

[illegible] ర్యులైన,

భాష్యకారాచార్యుల వారిచే,

రచించిన

ఆంధ్ర ప్రతిపదటీకా తాత్పర్యసహితము.

ప్లవంగ సంవత్సర చైత్రమాసములో

శ్రీమాన్ [illegible] ఆచారి తాతాచార్యులవారిచేతను,

[illegible] భాష్యకారాచార్యులవారిచేతను,

చెన్నపురి :

శ్రీగీతాచార్యముద్రాక్షరశాలయందు,

ముద్రింపించి, ప్రచురింపబడియె.

[illegible]

రిజిస్టర్డ్ కాపీరైట్.

1907.

గ్రంథములపట్టీ.

ఆంధ్రప్రతిపదటీకాతాత్పర్యసహిత సవ్యాఖ్యార్థ అష్టశ్లోకీ.

కీర్తిక్షమా [illegible]

ఆంధ్రప్రతిపదటీకాతాత్పర్యసహితంబగు తిరుప్పావై [illegible]

శ్రీ రామానుజ మార్తాండాదియను ప్రపన్న గాయత్రి [illegible]

పోస్టేజిచార్జీలు గ్రంథములను కొనువారే భరింపవలయును

ఈ గ్రంథములు వలయువారు

శ్రీ-ఉ-వే-శ్రీమాన్, కందళ్లభట్టర్,

తి-రాం-భాష్యకారాచార్యులవారు.

వీరికోరను.

ఈ క్రింది అడ్రసుకువ్రాసి తెప్పించుకొనవచ్చును.

చెన్నపురి, సైనాబజారువీధి, 87 నెం. గృహము. } తాలూకాజిల్లా పోష్టులను స్పష్టముగ వ్రాసి పంపగోరెదము.

ఇట్లు,

గ్రంథాధికారి,

శ్రీమాన్-అలకొండై-ఆసూరి తాతాచార్యులవారు.







శ్రీమతే రామానుజాయ నమః.

ఆంధ్ర ప్రతిపద టీకా తాత్పర్యసహిత సవ్యాఖ్యాన అష్టశ్లోకీ ప్రారంభః.



అష్టశ్లోకీవ్యాఖ్యను [illegible]యించిన, ప్రతివాదిభయంకరాచార్యులవారి [illegible]

(౧) వేదాన్తదేశికకటాక్షవివృద్ధబోధం ।
కాన్తోపయన్తృయమినః కరుణైకపాత్రమ్ ।
వత్సాన్వవాయమనవద్యగుణైరుపేతం ।
భక్త్యాభజామిపరవాదిభయఙ్కరార్యమ్॥

ఈ ప్రతివాదిభయంకరాచార్యులవారు, మూలగ్రంథకర్తలగు శ్రీభట్టార్యులనుగూర్చి అనుసంధించిన [illegible]

---

(౧) తాత్పర్యము.— వేదాన్తదేశికులయొక్క కటాక్షముచేత వృద్ధిపొందిన (సకలమైన వేదాన్తశాస్త్ర) జ్ఞానముగలవారును శ్రీమణవాళమహామునులకు ప్రియ ముఖ్యశిష్యులును శ్రీవత్సగోత్రోద్భవులును దోషములేని (జ్ఞాన, భక్తి, వైరాగ్యాదిసమస్త) గుణపూర్ణులునగు ప్రతివాదిభయంకరాచార్యులవారిని, భక్తితో సేవించెదను.

(౨) శ్రీపరాశరభట్టార్య శ్శ్రీరంగేశపురోహితః ।
శ్రీవత్సాంకసుత శ్శ్రీమాన్ శ్రేయసే మేఽస్తు భూయసే ॥

నేను శ్రేష్ఠమైన శ్రేయస్సు పొందుటకై ముందు ఘటికాచల నాయకుని స్తుతింపనున్నానని ప్రార్థనము చేయుచున్నాను.

(3) వందేహం ఘటికాద్రీశం శ్రీనిధిం కరుణానిధిమ్ ।
వాధూలకులదైవం తం సతామ్మానధనం నిధిమ్ ॥

ఎప్పటికి వెంకటాచల నాథులను ధ్యానించుచున్నాను.

(౪) అఖిలచిదచిదీశశ్శ్రీనివాసో దయాళుః
స్వపదకమలయుగ్మం ప్రాపకస్సంశ్రితానామ్ ।
నగవరశిఖరగమ్యో నిత్యమవ్యాజబంధుః
విలసతు మమ చిత్తే వేఙ్కటేశో ముకుందః ॥

(౨) తా.— శ్రీరంగనాథునికి పురోహితులును, శ్రీవత్సాంక (శ్రీ కూరత్తాళ్వార్) పుత్రులును నగు శ్రీపరాశరభట్టులవారు, నాకు మిక్కిలి శ్రేయస్సును కలుగజేయుదురు గాక.

(౩) తా.— లక్ష్మీ నివాసభూతులును దయానిధులును వాధూల గోత్రజుల కులదైవమును సత్పురుషులకు అనర్ఘ రత్న నిధియు నగు ఘటికాచలాధీశులను ధ్యానించుచున్నాను.

(౪) తా.— సమస్త చేతనాచేతనములకు నాథుండును లక్ష్మీ నివాసభూతుండును దయాళుండును, ఆశ్రితులకు తన పాదపద్మములను ప్రాపించునట్టివాడును శేషాద్రి పర్వతాగ్రమున నిలిచిన నిరుపాధిక నిర్వ్యాజబంధువును వేంకటాద్రి నాథుండును అగు ముకుందుడు నా మనస్సున ప్రకాశించుగాక.

గురువారల సమస్తాచార్య సమష్ట్యాత్మకమని యెఱుఁగు క్రమమును చెప్పుచున్నారు.

(౫) ప్రణమ్య దేశికాన్ సర్వానష్టశ్లోక్యా యథా శ్రుతమ్
అర్థో వైష్ణవదాసేన బాలబోధాయ వర్ణ్యతే ॥

అ వ తా రి కా.

అథపరమకారుణికో భగవాన్ శ్రీపరాశరభట్టార్యస్స కలచేతనోజ్జీవనాయ సర్వవేదసారతయా స్వరూపోపాయ పురుషార్థ ప్రతిపాదకతయాచ సదాముముక్షుభిరనుసంధే యస్య రహస్యత్రయస్య సంప్రదాయ పరంపరాప్రాప్త మర్థం దర్శయితు కామః స్వరూపజ్ఞాన పూర్వకత్వాదక్షే పోపాయప్రవృత్తేః స్వరూపప్రతిపాదనపరం సకలశాస్త్ర రుచిపరిగృహీతం శ్రీమదష్టాక్షరం మంత్రమాదౌవివృణో తి చతుర్భిశ్శ్లోకైః, అథద్వాభ్యాంద్వయంమూలమంత్రవి వరణరూపం స్వరూపానురూపోపాయపురుషార్థప్రతిపాద నపరంయు న్వ్రత్నం,తతోద్వాభ్యాంద్వయవివరణరూపం చరమశ్లోకం॥ తత్రసకలవేదసారసంగ్రహాత్మకః ప్రణవః ప్రసం

(౫) తా. —(పరాంకుశ భగవద్రామానుజాది) సమస్తాచార్యులను నమస్కరించి అష్టశ్లో॥, బాలులంనుకూడ సులభముగ గ్రహింపునట్లు వైష్ణవదాసునిచేత వర్ణింపబడుచున్నది. అనగా! బాలులకుకూడ సులభముగ వర్ణింపబడునట్లు, అష్టశ్లో॥ వ్యాఖ్యానము చేయబడుచున్నదని యర్థము. శ్రీవైష్ణవదాసులు అని ప్రతివాదిభయంకరాచార్యుల వారికి పేరు.

వాద్యా స్తథా వేదాః ప్రణవే పర్యవస్థితాః। వాఙ్మయం ప్రణవస్సర్వం తస్మాత్ప్రణవమభ్యసేత్॥ ఓంకారప్రభవా వేదా ఓంకారప్రభవాస్స్వరాః। ఓంకారప్రభవం సర్వం జగత్స్థావరజంగమమ్। ఆద్యం తు త్ర్యక్షరం బ్రహ్మ త్రయీ యత్ర ప్రతిష్ఠితా। సగుహ్యోఽన్యస్త్రివృద్వేదో యస్తం వేద స వేదవిత్) ఇత్యాదివచనాత్ ప్రణవవివరణం మంత్రశేషః, అకారస్య నారాయణపదేన, ఉకారస్య నమసా, మకారస్య నారపదేన చ, వివృతీకరణాత్, మూలమంత్రవివరణం ద్వయం - తత్రసంగ్రహేణోక్తస్య ఉపాయోపేయ స్వరూపస్య ద్వయే వివిచ్య ప్రతిపాదనాత్ ద్వయవివరణం చరమశ్లోకః ఉపాయఉపేయ స్వరూపాపేక్షిత ప్రాప్యకాంతరపరిత్యాగ సర్వపాపనివృత్త్యోః స్పష్టతాభిధానాత్ - అతస్సర్వసంగ్రహం ప్రణవమాదౌ వివృణోతి॥

శ్రీహయగ్రీవపరమాత్మనే నమః.

ఈ యవతారికార్థము.—పరమకృపాళువులును పూజ్యులునగు శ్రీపరాశరభట్టరువారు, సమస్త (సాంసారికులగు) చేతనుల యుజ్జీవనము కొరకు సమస్తవేదసారంబగుటచేతను (స్వరూప ఉపాయ పురుషార్థములను) చెప్పుచున్నదగుటచేతను యెల్లప్పుడును, ఆచార్యునందిచ్చగల వారిచేత అనుసంధింపతగినట్టి రహస్యత్రయముయొక్క, సంప్రదాయపరంపరగ ప్రాప్తంబగు అర్థమును చూపింప (లోకమునకు తెలుపుటకు చేయు) నిశ్చయించినవారగుచు, స్వరూపజ్ఞానము (శేషభూతుండగు జీవుని శేషత్వాదులు) ఇట్టిదియను జ్ఞానము గలిగినచో, గంపవరిదియగు ఉపాయ పురుషార్థములందు అభినివేశము గలుగుటచేతను, (జీవ)

స్వరూపమును బాగ ప్రతిపాదించునట్టిదియు సకలశాస్త్రములచేత
నత్యాదరంబుగ పరిగ్రహింపబడినదియు నగు శ్రీమత్ అష్టాక్షరమన్త్ర)
[illegible] ముంగగ [illegible] శ్లోకములచే వివరింపుచున్నారు. పిమ్మట
శ్లోకద్వయంబుచే, [illegible] (అష్టాక్షర)మునకు వివరణరూపం
బును, [illegible] మంత్రరత్నంబని శ్లా-
ఘింపబడిన [illegible] వివరింపుచున్నారు. పిమ్మట
[illegible] చరమశ్లోకార్థమును వివ
రింపుచున్నారు. [illegible] అష్టాక్షరమంత్రమందలి
(ఓమ్, [illegible]" [illegible] అది గాగలవి అట్లు ప్రణ
వమందుంచబడి[illegible] సమస్తంబగు శబ్దజాలము ప్రణవస్వరూపము
గనుక ప్రణవము [illegible]. " వేదములు ఓంకారము
వలన బుట్టినవి అచ్చులు ఓంకారమువలన బుట్టినవి స్థావరజంగమా
త్మకంబగు సర్వజగత్తును ఓంకారమువలన బుట్టినది వేద మెచ్చట
నుంపబడినదో (అట్టి) మూడు అక్షరములచేరికయే (ఓమ్‌కార మేయును
ట) సమస్తమునకు కారణమగు బ్రహ్మ (అనగా బ్రహ్మను ప్రతిపాదించునది
యునట్టి) రహస్యంబైన [illegible]కారము, త్రివృత్ అను వేదసారము
దానిని (ఓమ్‌కారమును) యెవడు తెలిసికొనుచున్నాడో వాడు వేద
ములను తెలిసికొనినవాడు (అనుచున్నాడు)" ఇది మొదలగు వచ
నములంబట్టి సర్వవేదసంగ్రహము. మంత్రశేషము (నారాయ
ణాయనమః అనుపదములు) ముందు చెప్పిన ప్రణవ (అర్థ)మునకే వివ
రణములు అకార (అర్థ)ము నారాయణపద (అర్థ)ము చేతను ఉకార
(అర్థ)ము నమః అనుపద (అర్థ)ము చేతను మకార (అర్థ)ము
(నారాయణపదమందలి) నారపద (అర్థ)ముచేతను విశదీకరించు
టవలన. (ఈ) మూలమంత్ర(అర్థ)వివరణము ద్వయమంత్రము, అచ్చట
(మూలమన్త్రమందు) సంగ్రహముగ చెప్పబడిన ఉపాయ ఉపేయ

స్వరూపములను, ద్వయమందు విశదముగ ప్రతిపాదించుటంబట్టి.(ఈ) ద్వయమున కీవివరణము ఏడవశ్లోకము, (ఈద్వయమంత్రమందు స్పష్టముగ ప్రతిపాదింపబడిన) ఉపాయ ఉపేయ స్వరూప(ములను)అపేక్షించువారు (ముఖ్యాధికారులు) ప్రాపకాప్త పరిజ్ఞానము స్వరూప స్వప్రాప్తియు అవల (ఏడవశ్లోకమున) బాగుగ ప్రతిపాదించుటవలన.

అవ.—(ఇక) అష్టశ్లోకిని సంగ్రహించు ప్రణవమును ఆదిమందు (అకారార్థోవిష్ణుః) అనుశ్లోకముచే వివరించుచున్నారు.

మూ॥ అకారార్థోవిష్ణుర్జగదుదయరక్షాప్రళయకృన్మకా
రార్థోజీవస్తదుపకరణంవైష్ణవమిదమ్। ఉకారోన
న్యార్హంనియమయతి సంబంధమనయోస్త్రయీ
సారస్త్ర్యాత్మాప్రణవఇమమర్థంసముదిశత్॥ ౧॥

ప్రతి.—జగదుదయ...కృత్ - జగత్ - లోకములయొక్క, ఉదయ - ఉత్పత్తి, రక్షా - రక్షణము, ప్రళయ - సంహారము లను, కృత్ - చేయునట్టి, విష్ణుః - వ్యాపకుడైనవిష్ణువు, అకారార్థః - అకారమునకర్థము, జీవః - (నిత్యముక్త బద్ధ భేదములచే మూడు ప్రకారములుగనుండు) చేతనుండు, మకారార్థః - మకారమునకు అర్థము, వైష్ణవం - విష్ణువునకుచెందిన, ఇదం - ఈ (అచిద్వస్తువు), తదుపకరణం - దానికి (యీజీవునకు) శేషభూతము, ఉకారః - ఉకారము, అనయోః - వీరిద్దరికిని (అకారవాచ్యుడగు విష్ణువునకును మకారవాచ్యుడగు జీవునకును) గల, సంబంధం - శేషశేషిభావరూపంబగుసంబంధమును, అనన్యార్హం-(ఈశ్వరుడు పిరాట్టి భాగవతులు ఆచార్యులు వీరికంటె) అన్యులకు శేషముకాని దనునటుల, నియమయతి-నియమించిచెప్పుచున్నది, త్రయీసారః-

త్రయీ - ఋగ్యజుస్సామరూపంబగు వేదత్రయముయొక్క, సారః - సారంబగునదియు, త్ర్యక్షరః - మూడు (అకార ఉకార మకారములు) స్వరూపముగాగలదియునగు, ప్రణవః - ఓమ్ అను అక్షరము, ఇమం - ఈపూర్వోక్తంబగు, అర్థం - అర్థమును, (అనగా చేతనుడు భగవద్భాగవతాచార్యులకే శేషభూతుండను యంశమునను) సమదిశత్ - బాగుగ జెప్పెను.

మఱియు, (తదుపకరణం వైష్ణవమిదం) అనుచోట, తత్ - ఉపకరణం-అని పదద్వయముగ జేసికొనఁజనగలదు. అప్పుడు, తత్ - అనుశబ్దవాచ్యంబగు చేతనజాతము, వైష్ణవం ఉపకరణం - విష్ణు సంబంధమైన శేషవస్తువు అనియర్థము. (లేక) మకారార్థోజీవః మకారవాచ్యంబగు చేతనుడును, తదుపకరణం - అతనికి శేషంబగు, ఇదం - ఈ, జ్ఞాతృత్వము కర్తృత్వము భోక్తృత్వము అను ధర్మత్రయాశ్రయంబగు చేతనమును, వైష్ణవం-విష్ణువునకే శేషభూతము, అనగా, చేతనాచేతనములు రెండును భగవంతునికే శేషభూతములని తాత్పర్యము. ఈప్రకారముగను మకారార్థ...మిదం అనువాక్యమునకు యర్థద్వయము గలదు. ఈవాక్యమునకు మూడువిధములుగ అన్వయభేదములవల్ల పైఁజెప్పిన మూఁడర్థములుగలవు.

తా. — నారాయణాష్టాక్షరంబను తిరుమంత్రమందలి మొదటి పదమునకు ప్రణవంబనిపేరు. ఇది అకార ఉకార మకారముల చేరికగలది. అందు అకారము, సకలజగత్తులయొక్క సృష్టిస్థితి సంహారకర్తయని, శ్రుతిస్మృతి ప్రతిపాద్యుండును అటులనే సర్వవ్యాపకుండునగు శ్రీవిష్ణువునే చెప్పుచున్నది. మకారము, నిత్య ముక్త బద్ధ భేదముచే మూఁడుప్రకారములుగనుండు జీవుని జెప్పుచున్నది. ఇట్టి జీవుడు అకారప్రతిపాద్యుండగు విష్ణువునకే శేషభూతుండు ఇతరులకు శేషభూతుండుగాడు అని, అవధారణార్థకంబగు

ఉకారము ఇట్టి సంబంధమును (అనగా అకారవాచ్యుండు సర్వశేషి. వానికే జీవుడు శేషభూతుండు అను, జీవపరమాత్మలకుగల నిరుపాధికంబగు శేషశేషిభావసంబంధమును) స్ఫురింపఁజేయుచున్నది. అవధారింపఁబడెను! వానికి మధ్యవర్తి గనుక మైనాస్పదీ డగు ఉకారమునకే శేషభూతుండును స్థితుఁడైనను. నైనకొప్ప యుండు ప్రణవము ఇట్టి ఉద్దేశము అనగా! మకారవాచ్యుండగు జీవుడు అకారవాచ్యుండగు విష్ణువునకే శేషభూతుండగును యుండును నుపదేశించుచున్నది యని యీశ్లోకతాత్పర్యము.

వ్యాఖ్యానమ్॥ జగతాం లోకానాం-ఉదయః ఉత్పత్తిః-రక్షా-సంరక్షణం-ప్రలయస్సంహారః - తాసాంకారణేతి జగదుదయరక్షాప్రళయకృత్ - జగదుత్పత్తిస్థితిసంహారకర్తేత్యర్థః॥ ౧(యతోవా ఇమానిభూతానిజాయంతే।యేన జాతానిజీవంతి।యత్ప్రయంత్యభిసంవిశంతి।)౨(విష్ణోస్సకాశాదుద్భూతంజగత్తత్రైవచస్థితమ్। స్థితిసంయమకర్తాసౌ జగతోస్యజగచ్చసః) ఇత్యాదికమత్ర ప్రమాణతయానుస

(౧) ఎవనివలన (ఈ) భూతములు పుట్టుచున్నవో యెవని చేత, పుట్టిన (ఈ) భూతములు జీవించుచున్నవో (పోషింపఁబడుచు) ఏ వస్తువును ఉద్దేశించి పోవుచున్నవో (ప్రళయకాలములో ఏ వస్తువును అంతట శోధించి ప్రవేశించుచున్నవో).

(౨) (నేను అనేకవిధములుగ కాగలను అను సంకల్పమాత్ర) జ్ఞానవిశిష్టుండగు విష్ణువువలన పుట్టినది, "జగత్తు" అక్కడనే యున్నది, స్థితిసంహారకారకుండతఁడే, ఈజగత్తునకు. ఈజగత్తున్నవాఁడే (వాఁడు అంతర్యామిగానుండుట).

ధేయం - విష్ణుః-విష్ఌ వ్యాప్తావితి ధాతోర్వ్యుత్పన్నో విష్ణుశబ్దో వ్యాపకవస్తువాచీ॥ 3(అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణస్థితః॥ ౪ సర్వత్రాసౌ సమస్తంచ వసత్యత్రేతి వై యతః । తతస్సవాసుదేవేతి విద్వద్భిః పరిపఠ్యతే) ఇత్యాదికమత్రఅనుసంధేయం" ఏతాదృశోవిష్ణుః- అకారార్థః-అకారవాచ్యఇత్యర్థః - అవరక్షణగతిహింసాదిష్వితిధాతోర్వ్యుత్పన్నస్య అకారస్యజగత్సృష్ట్యాదికర్తా విష్ణుర్వాచ్యఇతిభావః-అఇతి బ్రహ్మ-అఇతిభగవతోనారాయణస్యప్రథమోఽభిధానం- అకారోవిష్ణువాచకః-౫(సమస్తశబ్దమూలత్వాదకారస్యస్వభావతః॥సమస్తవాచ్యమూలత్వాద్బ్రహ్మణోవిస్వభావతః॥వాచ్యవాచకసంబంధ స్త

---

(౩). లోపలను వెలపలను, అ(చేతనాచేతనాత్మకంబైన) జగత్తునందు వ్యాపించి (అంతర్యామిగ) నారాయణుండే యుంటియున్నాడు.

(౪) అంతటనున్న వీడు వసించుచున్నాడు, సమస్తమున్ను వీనియందు వసించియున్నది. యందువల్లనో! ఆహేతువునుబట్టి వాడు వాసుదేవుడని విద్వాంసులచే చెప్పఁబడుచున్నాడు.

(౫) సమస్తశబ్దములకును కారణముగుటచే అకారము, స్వభావముచేతన సమస్తపదార్థములకును కారణంబగుటచే బ్రహ్మయున్ను స్వభావముచేతన వాచ్యవాచకసంబంధము (అనగా అకారము బ్రహ్మను జెప్పుటకుగల సంబంధము)అయకార బ్రహ్మలకు అర్థమువలననుండి తోఁచబడుచున్నది.

యోరర్థాత్ప్రతీయతే)౬ ఇత్యాదికమత్రానుసంధేయం॥ జీవః-నిత్య, ముక్త, బద్ధ, భేదేన త్రివిధ చేతనః-మకారార్థః-మకారవాచ్య ఇత్యర్థః-పంచవింశోయం పురుషః-పంచవింశః ఆత్మా భవతి ౭(భూతానిచ కవర్గేణ చవర్గేణేంద్రియాణిచ। టవర్గేణ తవర్గేణ జ్ఞానగంధాదయస్తథా) (మనః పకారేణైవోక్తం ఫకారేణాహ్యహంకృతిః। బకారేణ భకారేణ మహాన్ ప్రకృతిరుచ్యతే। ఆత్మాతు స మకారేణ పంచవింశః ప్రకీర్తితః॥ మకారో జీవవాచీ ఇత్యాదికమత్రానుసంధేయం) వైష్ణవం విష్ణోర్జాతం-ఇదం ఆత్మనస్తు- తదుపకరణాన్తరస్య విష్ణోర్జాతత్వాత్ తచ్ఛేషభూతమిత్యర్థః॥ ౮సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాంత ఉపాసీత॥ ౯మత్తస్సర్వమహం సర్వ

---

(౬) ఇవి మొదలగునవి యిచ్చోట యనుసంధింపవలయు.

(౭) (పంచ) భూతములు కవర్గముచేతను, చవర్గముచేత ఇంద్రియములు టవర్గముచేతను తవర్గముచేతను, జ్ఞానగంధాదులును ఆట్లే మనస్సుపకారముచేతను చెప్పంబడినది. ఫకారముచేత అహంకారము బకారముచేతను భకారముచేతను మహత్తత్వము ప్రకృతియు చెప్పబడుచున్నది. జీవుడు మకారముచేత ౨౫ వవాడుగ చెప్పబడుచున్నాడు. మకారము జీవవాచకము. ఇత్యాదులిచ్చట యనుసంధేయములు.

(౮) చూడబడెడు ప్రపంచమంతయు బ్రహ్మ (బ్రహ్మకార్యమనుట) దానివలననే పుట్టినది. దానియందు లయించును. దానివలన రక్షింపబడుచున్నదియని శాంతుండై ఉపాసించును,

(౯) నావలన సమస్తము (అయినది) నేను సమస్తము, (నే

మిత్యాదికం ప్రమాణం ॥ యద్వా, తత్ ఉపకరణమితిపద
చ్ఛేదః-తత్ మకారవాచ్యం-ఇదం చేతనజాతం-వైష్ణవం-
విష్ణోస్సంబంధి-ఉపకరణం - శేషభూతం-విష్ణోశ్శేషభూత
మిత్యర్థః।అథవా మకారార్థో జీవః-తదుపకరణం-తస్యజీవ
స్యోపకరణం-శేషభూతం-ఇదం శుద్ధసత్త్వ, మిశ్రసత్త్వ,
సత్త్వశూన్య, భేదేనత్రివిధమచేతనంచ- వైష్ణవం-విష్ణుసం
బంధి-విష్ణోశ్శేషభూతమిత్యర్థః ఇత్యాకారోపరిస్థితలు త్తరా
దర్ధచతుశ్లోక్యాం ప్రాహేతి శేషః౧౦ (పతింవిశ్వస్యాత్మేశ్వరగ్ం
శాశ్వతగ్ంశివమచ్యుతం) ౧౧ (స్వత్వమాత్మనిసంజాతం
స్వామిత్వంబ్రహ్మణిస్థితం)।ఉభయోరేషసంబన్ధో నేతరోభి
మతో మమ।స్వోజ్జీవనేచ్ఛా యదితే స్వసత్తాయాంస్పృహా
యది।ఆత్మదాస్యంహరేస్స్వామ్యంస్వభావంచసదాస్మర।

ము ఖ్యమునకు కారణము సమస్తము శేషభూతముగాగలది) అని
తాత్పర్యము.

(౧౦) అచేతనమునకు నాయకుడు సమస్తజీవాత్మలకునునియా
మకుడు సర్వకాలములందు నుండువాడు ఆశ్రితులకు మంగళమునిచ్చు
వాడు నాశములేని పరమపదముతోగూడినవాడు (నారాయణుండు).

(౧౧) స్వత్వము (అనగా సొత్తు అగుట) జీవాత్మయందు
న్నది. స్వామిత్వము (అనగా సొత్తుగలవాడగుట) బ్రహ్మయందున్నది.
ఉభయులకును (జీవబ్రహ్మలకును) ఈ స్వ, స్వామి, భావమే సంబంధము
అని నాకు అభిమతంబు ఇతరసంబంధములేవు నీవు ఉజ్జీవించవలయు
నను ఇచ్ఛనీకుగలదేని నీవు ఆత్మజ్ఞానముందు ఇచ్ఛగలదేని, నీవునీ

దాసభూతాస్స్వతస్సర్వే హ్యాత్మానః పరమాత్మనః। నాన్య థాలక్షణం తేషాం బంధే మోక్షే చవిద్యతే) ఇత్యాదికమ త్రానుసంధేయం॥ ఉకారః-౧౨(త దేవాగ్ని స్తద్వాయు స్తత్సూర్య స్తదుచంద్రమాః)ఇత్యాదిష్వ న్యపమాననేన అవ ధారణార్థకః ఉకారః-అనయోః అకారమకార వాచ్యయోః పరమాత్మ జీవాత్మనోః- సంబంధం శేషి శేష భావరూపసం బంధం॥ అనన్యార్హం - అన్యేషాం భగవత్ లక్ష్మీ భాగవతా చార్యవ్యతిరిక్తానాం అర్హః యోగ్యోయ దాసభవతి తథా- నియమయతి-అవధారయతి॥ ౧౩ (బ్రహ్మణః పితరంచ యాశ్చాన్యాదేవతాస్తథాః। ప్రతిబుద్ధా న సేవంతే యస్మా త్పరిమితం ఫలం ఇత్యాదికమత్రానుసంధేయం॥ ఏవం పదా ర్థముక్త్వా ప్రణవస్వరూపం కథనపూర్వకం వాక్యార్థమాహ। త్రయీతి త్రయీసారః - త్రయాణాం ఋగ్యజుస్సామరూప

గల వాక్యమున్నది అట్టి వాక్యమును స్వరూపముగా యుల్లేఖనము స్మరించుము! దాసభూతులు స్వభావముగా జీవా! జీవాత్మలు పరమాత్మకు. అట్టివారికి అన్యులకు లేదు బద్ధ దశయందుగాని ముక్తావస్థయందుగాని. ఇత్యాదులనిచ్చట యనుసం ధించుకొనవలయును.

(౧౨) అదియే అగ్ని అది వాయువు అది సూర్యుడు అదియే చంద్రుడు.

(౧౩) బ్రహ్మను రుద్రుని యే ఇతర దేవతలు గలరో! (వారిని) జ్ఞానవంతులు సేవించరు. యందువలన వారలిచ్చు ఫలము స్వల్పమైనది!

వేదత్రయస్య- సారః-స్థిరాంశః - త్రీణిఅక్షరాణిఆత్మాస్వ
రూపంయస్యసత్ర్యాత్మా అకారఉకారమకారరూప ఇత్య
ర్థః॥ప్రణవః ఓమ్‌కారః॥౧౪(భూరితిఋగ్వేదాదజాయత ॥
భువ ఇతియజుర్వేదాత్॥సువరితిసామవేదాత్ ॥ తానిశు
క్రాణ్యభ్యతపత్ ॥ తేభ్యోభితప్తేభ్యస్త్రయోవర్ణాఅజా
యంత॥అకార,ఉకార, మకారఇతి,తానేకధాసమభరత్
తదేతదోమ్)ఇతి॥ ౧౫(అకారంచాప్యుకారంచమకారం
చప్రజాపతిః। వేదత్రయాన్నిరబృహద్భూర్భువస్స్వరితీతి
చ)ఇత్యాదికమత్రఅనుసంధేయం॥ ఏతాదృశః ప్రణవః-ఇ
మం-పూర్వోక్తంఅర్థం-చేతనస్యభగవదనన్యార్హ శేష
త్వరూపమర్థం।సమదిశత్ -సమ్యక్ప్రత్యపాదయత్ ఇత్య
ర్థః॥ ౧౬(అకారోవిష్ణురిత్యుక్తోమకారోజీవవాచకః।

---

(౧౪) భూః అని, ఋగ్వేదము లయమును బొంది బుట్టెను. భువః అని యజుర్వేదము లయమును బొంది బుట్టెను. సువః అని సామవేదము లయమును బొంది బుట్టెను. అట్టి భూరాదివ్యాహృతులనెడి సువర్ణములను (బ్రహ్మ) కాచెను. కాచబడిన అభూరాదులు లయము బొంది మూడువర్ణములు బుట్టినవి, అకారము ఉకారము మకారము అని. వాటిని ఒకటిగా (బ్రహ్మ)కూర్చెను అది ఈ ఓమ్ (అను ప్రణవము) ఆయెను.

(౧౫) అకారమునున్ను ఉకారమునున్ను మకారమునున్ను బ్రహ్మ వేదత్రయమునుండి సంగ్రహించెను. భూః - భువః - సువః - యని.

(౧౬) అకారము విష్ణువని చెప్పబడినది, మకారము జీవుని

తయోస్తు నిత్యసంబన్ధ ఉకారేణ ప్రకీర్తితః) ఇత్యాదిక మత్రానుసంధేయమ్॥ ౧॥

అవ॥ ఏవం ప్రణవం వ్యాఖ్యాయాథ నమశ్శబ్దం వ్యాచష్టే॥ మన్త్ర బ్రహ్మణీతి॥

ఇట్లు ప్రణవమునకర్థమొసరించి తరువాత నమః యనుపదమునకర్థము వానతిచ్చుచున్నారు. మన్త్ర బ్రహ్మణియను శ్లోకముచేత.

మూ॥ మన్త్రే బ్రహ్మణి మధ్యమేన నమసా పుంసస్స్వరూపం
గతిః గమ్యం శిక్షితమీక్షితేన పురతః పశ్చాదపి స్థా
నతః స్వాతన్త్ర్యం నిజరక్షణం సముచితా వృత్తిశ్చ
నాన్యోచితా తస్యైవేతి హరేః వివిచ్య కథితం స్వ
స్యాపి నార్హం తతః॥ ౨.

ప్రతిపదము. - మన్త్రే బ్రహ్మణి - మన్త్రశ్రేష్ఠంబగు శ్రీమదష్టాక్షరి మన్త్రమునందు, మధ్యమేన - మధ్యమందున్నట్టియు, పురతః - ముందుండెడు (ఓంకారము)తోటియు, పశ్చాత్ - వెనుక (నారాయణాయ) పదముతోటియు, స్థానతః - తనతోటియు, ఈక్షితేన - అన్వయింపంబడినదియునైన, నమసా - నమః యను శబ్దముచేత, పుంసః - చేతనునియొక్క, స్వరూపం - (శేషత్వ) స్వరూపమున్ను, గతిః - ఉపాయస్వరూపమున్ను, గమ్యం - ప్రాప్యస్వరూపమున్ను, శిక్షితం - బోధింపంబడినవి. స్వాతన్త్ర్యం - స్వాధీనుడగుటయు, నిజరక్షణం - తనను రక్షించుటయు, సముచితా - బాగుగా తగియుండు, వృత్తిః చ - కైంకర్యమునకు తగిన) వ్యాపారమున్ను (అనగా కైంకర్యమనుట),

---

... నారిద్దరికి నిత్యంబగు సంబంధము (అనగా శేషశేషిత్వ ... సంబంధము) ఉకారముచే చెప్పబడినది.

తస్య - అ (సర్వస్వతంత్రుండనియు సర్వరక్షకుండనియు సర్వశేషి యనియు వేదాంతములయందు) ప్రసిద్ధిచెందిన, హరేః - (సర్వమును హరించునట్టి) విష్ణువునకే, ఉచితా - అర్హంబైనది, అన్యోచితా - ఇతరులకు తగినది, న - కాదు, ఇతి - ఇట్లని, వివక్ష - తేట పరచి (విశదముగ), కథితం - చెప్పబడినది, తతః - అందువలన, స్వస్యాపి - తనకును, నార్హం - తగినదిగాదు.

తా.— తన ననుసంధింపువాని రక్షింపునట్టి సకల మంత్రములయందును శ్రేష్ఠంబగు నీ యష్టాక్షరమున రెండవపదంబగు నమః యను పదము, తనకు ముందుండు ఓమ్ అను పదముతోడియు, వెనుకనుండు నారాయణ అను పదముతోడియును, కాకాక్షి న్యాయముగా నన్వయించును. మఱియు తనతో నొకసారి, ఆవృత్తిచే అన్వయించును. మొదట ఓమ్ అనుపదముతో అన్వయించునప్పుడు, న-మః యని రెండుపదములగుటచే దీనికి సఖండ నమస్సని వ్యవహారముగలదు - అప్పుడు దీనియర్థము. మ - అయైన-మకారవాచ్యుండగు జీవుడు ఆకారవాచ్యుండగు విష్ణువునకే (శేషభూతుడు), నః - తనకు (తాను శేషభూతుడు) కాడు, అని. ఇట్లు నన్వయించుటవలననే, జీవుడు సర్వేశ్వరునికేగాని తనకు శేషభూతుడుగాడను శేషత్వస్వరూపము తెలుపఁబడెను. తనతో నావన్వయించుట యనగా! నమః అనుపదము నావృత్తిచేసి (ఆవృత్తి యనగా రెండుపర్యాయములు నుచ్చరించుట) నహో, యనియే నమః నమః అని పదద్వయంబగును. అందు మొదటి నమః పదము అఖండ నమస్సు (ఏకపదముగుట) రెండవది సఖండము మొదటి అఖండ నమస్సునకు* శాస్త్రప్రమాణములవలన, ఉపాయమర్థము. అప్పుడీయుపా

---

* శాస్త్రప్రమాణములనగా! (నమఃశ్రుత్యర్థార్థనం అనుచోట ఉపాయాన్వర్థకమును తెలుపువాక్యములో, శరణం అనుపదమునకు బదులుగ, నమః యనుపదము నుపయోగించుటవలన నమః యను శబ్దమునకు ఉపాయార్థకత్వము గలదనుట).

మూర్ధకంబగు నమః అను అఖండపదముస్సతో, న-మః యని సఖండ పదముగ్గా అన్వితంబైనచో, (తన రక్షణ) ఉపాయము-తనకు గాదని యర్థంబగును. రక్షోపాయ ప్రవృత్తి సర్వరక్షకుండగు ఈశ్వరునికే గాని తన కింతమాత్రము లేదని తాత్పర్యము. గాన పైయన్వయ రీతిగా, రక్షోపాయరూపంబగు గతి కథితంబయ్యె. పిమ్మట నందు నారాయణపదముతో నన్వయించినప్పుడు ప్రాప్యస్వరూపంబు కీర్తింపబడుట యెట్లనగా! అష్టాక్షరి మంత్రమున ౩వ పదంబగు నారాయణాయ, అను పదముతో న-మః అను సఖండ పదముస్ను అన్వయించినచో, నారాయణాయనమః అని అన్వయంబగుచున్నది. అర్థము॥ నారాయణాయ-సర్వశేషియగు (శ్రీమత్) నారాయణుని కొరకే సర్వవిధ కైంకర్యములను (చేయుచున్నాను) మః-న-నాకొరకు గాదు అని.యీ యన్వయముచే, కైంకర్యమందు స్వాతంత్ర్యనివృత్తిలక్షం బగుటచే ప్రాప్యస్వరూపరూపంబగు పురుషార్థము కథింపబడెను. ఇట్లు స్వరూపోపాయ పురుషార్థములు బోధింపబడియెనని ముఖ్య తాత్పర్యము. ఇట్లు కథించుటకు ఫలమును, స్వాతంత్ర్య.. తతః అను ఉత్తరార్థమునందు తెలుపుచున్నారు. తనకుతాను స్వతంత్రుడు గాదు మహాపన్నమును పాపము గాహరించునట్టి విష్ణువునకే పరతంత్రుడు. పౌరసంబంధమునను, ఇతక్షేత్రజ్ఞుయొక్కయు సర్వరక్షకుండని వేదాంతములయందు ప్రతిపాదింపబడినట్టియు తనవాశ్రయించిన వానిపాపములను హరించునట్టివాడును అగు విష్ణువేయున్నాఁడు. తన కేమర్థ్యముదకముగాంబగు (ప్రవృత్తియు) అనగా! నారాయణాయ అనుచోట చతుర్థిచే నొప్పారెడు కైంకర్యమున్ను, సర్వము తన కొరకుంచుచేయునట్టి విష్ణువునకే యుచితముగాని తనకుచితము గాదు. అని ఫలితంబయ్యె. ఇట్లు ఉపాయోపేయపురుషార్థములు వాడేయనుటవలన, తనకేమియు గాటియుండద్వ తలేదని ముఖ్యముగ శ్లో॥ తాత్పర్యము.

వ్యా॥ మంతారం అనుసంధాతారం త్రాయంతే రక్షంతీతి మంత్రాః-తేషు బ్రహ్మ-మంత్రబ్రహ్మ-తస్మిన్మంత్రబ్రహ్మణి-మంత్రశ్రేష్ఠే-శ్రీమదష్టాక్షరే-౧ (యథా సర్వేషు దేవేషు నాస్తినారాయణాత్పరః।తథాసర్వేషు మంత్రేషు నాస్తిచాష్టాక్షరాత్పరః।భూత్వోర్ధ్వబాహురద్యాత్రసత్యపూర్వం బ్రవీమివః। హేపుత్రశిష్యాశ్శృణుతనమంత్రోష్టాక్షరాత్పరః।సర్వవేదాంతసారార్థః సంసారార్ణవతారకః। గతిరష్టాక్షరోనౄణాం అపునర్భవకాంక్షిణాం॥ఐహలౌకికమైశ్వర్యంస్వర్గాద్యంపారలౌకికం। కైవల్యంభగవంతం చమంత్రోయంసాధయిష్యతి।కింతత్రబహుభిర్మంత్రైః కింతత్రబహుభిర్వ్రతైః।నమోనారాయణాయేతిమంత్రస్సర్వా

---

(౧) యెట్లు సమస్తదేవతలయందును లేదో! నారాయణుని కంటె పరుడైనవాడు అటులనే సమస్తమంత్రములందును అష్టాక్షరముకంటె పరమైనమంత్రము లేదు ॥ (ఇట్లు) ఎత్తబడిన భుజములుగలవాడనై ఇప్పుడిచట ప్రమాణముచేసి చెప్పుచున్నాను మీకు. ఓ! శిష్యులారా! ఓ పుత్రులారా! వినుడీ, వేరుమంత్రము అష్టాక్షరముకంటెపరమైనది లేదు. సమస్తమైన వేదాంతసారార్థప్రతిపాదకమున్ను, సంసారమను సముద్రమును దాటించునదియు (అను) అష్టాక్షరమంత్రము, జన్మమునుగోరనివారికి పొందదగినది. ఇహలోకైశ్వర్యమున్ను పరలోకైశ్వర్యంబగు స్వర్గాదులమున్ను ఆత్మప్రాప్తిన్ని భగవత్ప్రాప్తిన్ని ఈమంత్రము సాధించియిచ్చును. అచ్చట (సమస్తమున్ను యిచ్చెడి విషయములో అనుట) అనేకమంత్రములచేతను ఏమిప్రయోజనము అచట అనేకవ్రతానుష్ఠానములచేతనున్ను, ఏమిప్రయోజనము, నమో

ర్థసాధకః। ఋచో యజూంషి సామాని తథైవాథర్వణాని చ। సర్వమష్టాక్షరాంతస్థం యచ్చాన్యదపి వాఙ్మయం। అష్టాక్షరస్తు ప్రణవే అకారే ప్రణవః స్థితః) ఇత్యాదివచనశతమత్రానుసన్ధేయం॥ ముఖ్య ప్రణవనారాయణపదయోరన్తరాళే భవః మధ్యమః। తేన పురతః అగ్రే — ఉక్తేన అన్వితేన ప్రణవాన్వితేన — నమసా — సఖండనమసా — పుంసః చేతనస్య స్వరూపం శేషత్వరూపస్వరూపం శిక్షితం — శోధితం భవతి॥ కథమితి చేత్ ఉచ్యతే ఓం నమ ఇతి సఖండనమసః ప్రణవాన్వయే — మ్, అ — ఆయ — మః న ఇతి యోజనాయాం జీవః విష్ణోరేవ శేషభూతః న స్వాత్మన ఇత్యర్థబోధనేన స్వశేషత్వనివృత్త్యా స్వరూపం శోధితం భవతి॥ అయోగ్యధాసంతమాత్మానమన్యథా ప్రతి

నారాయణాయ అను పదమంత్రము, సమస్తసత్కర్మాజపమ్ములనున్న సాధనమనది. ఋగ్వేదము యజుర్వేదము సామవేదము అట్లే అథర్వణ వేదమున్ను ఇంకా ఇతరమైన శబ్దజాలమున్ను అష్టాక్షరములో నున్నది. (అనగా! అష్టాక్షరములోనుండు అర్థము కే చెప్పుచున్నదని తాత్పర్యము) అష్టాక్షరము ప్రణవమందును ప్రణవము అకారమందు నున్నది. (అనగా! ఇట్టి అష్టాక్షరములోని అర్థము ప్రణవమున్ను ఈ ప్రణవములోని అర్థము అకారమున్ను సంగ్రహముగ ప్రతిపాదించుచున్నదని తాత్పర్యము). ఇది మొదలగు వచనశతములు ఈ మంత్రము సర్వోత్కృష్టమైనదనుటలో అనుసంధించుకొనదగియును.

(౨) యందు శేషవిధముగనుండు జీవాత్మను శేషవిధముగ యుంచుచున్నాడో! (ఈశ్వరశేషంబగు ఈ ఆత్మవస్తువును తనదియ

పద్యతే। కింతేననకృతంపాపంచోరేణాత్మాపహారిణా॥ అనా
త్మన్యాత్మబుద్ధిర్యాఅస్వేస్వమితియామతిః। అవిద్యాతరుసం
భూతంబీజమేతద్ద్విధాస్థితం॥ ఇత్యాదికమత్రానుసన్ధేయం)
స్థానతః-అస్మిన్మంత్రే నమఇతిపదద్వయంతన్త్రోపాత్తం ॥
తత్రైకం అఖండముపాయవాచి ॥ (నమశ్చక్రుర్జనార్దనం
ఇత్యుపాయానుష్ఠానప్రకాశకవాక్యే ఉపాయవాచకశరణ
పదస్థానేనమశ్శబ్దప్రయోగాత్) ॥అన్యత్తునస్సఖండం -
స్వాతన్త్ర్యనిషేధవాచి-అస్త్యేవస్థానత్రయాన్వయః॥ ఏవం
చసతి-స్థానతః స్పష్టానుక్తితేన-అన్వితేన అఖండనమో
న్వితేన-నమసా-సఖండనమసా। గతిః ఉపాయః॥ శిక్షితా-కథ
మితిచేత్ ఉచ్యతే। నమోనమఇతిసఖండనమసః అఖండ
నమోన్వయో నమఃరక్షణోపాయః స్వరక్షణేప్రవృత్తిః-
మః-స్వాతన్త్ర్యం-న-కింతుభగవతఏవేత్యర్థబోధనేన స్వరక్ష

లను తనభోగమైనదానిగా ఎవడు తలచుచున్నాడో యని అర్థము)
(అట్టి) ఆత్మాపహారియైన దొంగవానిచే ఏపాపము చేయబడలేదు (వా
డన్ని పాపములను చేసినవాడే అనుట). ఆత్మకానిదానియందు (శరీరా
దులందు) ఆత్మయనిబుద్ధియేదిగలదో! తనదుసొత్తుగానిదానియందు
(తనదు తనము కానిదానియందు) సొమ్ము అనుబుద్ధియేదిగలదో! ఈ
రెండువిధంబులను బుద్ధియు, అజ్ఞానమను వృక్షమువలనబుట్టిన రెండు
విధములుగనైయున్న బీజంబు. ఇత్యాదు ఆత్మస్వరూపంబును
విచారించుటలోనిది మొదలగు ప్రమాణములను అనుసంధించుకొనవల
యును

నేనాన్యాయనివృత్త్యాగతిశ్శోధితాభవతి 3 (అమృతస్యైష సేతుః॥భోక్తాభోగ్యం ప్రేరితారంచమత్వా।జుష్టస్తతస్తేనామృతత్వమేతి ॥ నాన్యఃపంథా అయనాయవిద్యతే)॥ ౪ (సంసారార్ణవమగ్నానాం విషయాక్రాంతచేతసాం। విష్ణుపోతంవినానాన్యత్కించిదస్తిపరాయణమ్)౫(దైవీహ్యేషాగుణమయీమమమాయాదురత్యయా।మామేవయేప్రపద్యంతేమాయామేతాంతరంతితే) ౬(సంసారసాగరంఘోరమనన్తక్లేశభాజనం । త్వామేవశరణంప్రాప్య నిస్తరన్తిమనీషిణః)ఇత్యాదికమత్రానుసన్ధేయం॥పశ్చాత్

(3) వీరు మోక్షమునకు యర్హులు.— అనుభవించువాడినిన్ని అనుభవింపదగినదానిన్ని అనుభవింపచేయువాడినిన్ని తెలుసుకొని అజ్ఞానముతోగూడినవారై మోక్షమును బొందుచున్నారు. వేరుమార్గము మోక్షమునకులేదు.

(౪) సంసారమను సముద్రమునందు శబ్దాదివిషయములచే ఆక్రమింపబడిన మనస్సుగలవారికి, విష్ణువను తెప్పనువినాగా, పొందదగిన వస్తువు ఒకటియులేదు.

(౫) శ్రీదాగ్గమైనదియు (సత్వరజస్తమో)గుణమయమైనదియు (నను)నాయొక్క యీమాయ అతిక్రమించుటకుశక్యంబుగానిది. నన్నే రక్షకునిగ ఎవరు పొందుచున్నారో వారీమాయను దాటుచున్నారు.

(౬) ఘోరంబైనదియు అలవిలేని కష్టములకు కారణంబైనదియునైన సంసారమనుసముద్రమును, నిన్నే రక్షకునిగాబొంది విద్వాంసులు దాటుచున్నారు. ఇవిమొదలగువచనములు భగవంతుని ఉపాయమును విషయములో ప్రమాణములుగ ననుసంధించుకొనవలయును.

అంతే॥ ఈక్షితేన అన్వితేన-శాకాక్షిన్యాయేననారాయణ పదాన్వితేన నమసాసఖండనమసా - గమ్యం ప్రాప్యం - శిక్షితం-కథమితిచేత్ ఉచ్యతే ॥ నారాయణాయనమఇతి సఖండనమసో నారాయణపదాన్వయే ॥ నారాయణాయ సర్వశేషిణే శ్రీమతేవిష్ణవఏవ సకలవిధకైంకర్యాణికరవాణి॥మకిన।మదర్థంనకరవాణి - ఇతిఅర్థబోధనేనకైంకర్య స్వార్థత్వనివృత్త్యాగమ్యంశోధితంభవతి॥ ౭ (బ్రహ్మవిదాప్నోతిపరం।సోశ్నుతేసర్వాన్కామాన్సహ।బ్రహ్మణావిపశ్చితేతి॥ఎతత్సామగాయన్నాస్తే) ౮ (యేనయేనధాతాగచ్ఛతితేనతేనసహాగచ్ఛతి॥ ఛాయావాసత్వమనుగచ్ఛేత్) ౯ (భవాంస్తుసహవైదేహ్యాగిరిసానుషురంస్యతే। అహం

---

(౭) బ్రహ్మనుపాసించువాడు పరమాత్మను బొందుచున్నాడు. అట్టిపరమాత్మనుపాసించువాడు, సర్వమునున్నచూచెడి జ్ఞానముగల బ్రహ్మతోగూడ సమస్తకామములనన్ను (కల్యాణగుణములను) అనుభవించుచున్నాడు. సామగుని అత్యంతాశ్చర్యమును తెలుపుచేయు వాక్యములను గానముచేయుచు (బ్రహ్మానందముతో) గూడియుండు చున్నాడు.

(౮) ఏయేమార్గముచేత బ్రహ్మపోవుచున్నాడో ఆయామార్గముచేత (బ్రహ్మతో)గూడ (ముక్తుడు) వెళ్లుచున్నాడు. జంతువును నీడవలె ఆబ్రహ్మను అనుసరించిపోవుచున్నాడు.

(౯) దేవరవారు సీతతోగూడ (చిత్రకూట) పర్వతముయొక్క చరియలయందు రమింపగలరు. మేలుకొనియున్నను నిద్రించియున్నను దేవరవారికి నేను సర్వకైంకర్యములను చేయగలను.

సర్వంకరిష్యామిజాగ్రతస్స్వపతశ్చతే।౧౦ బద్ధాంజలిపుటా
హృష్టానమఇత్యేవవాదినః) ఇత్యాదికమత్రానుసన్ధేయం॥
అనేనవ్యూహాపోహాదుపురుషార్థశ్శోధితా ఇతిభావః।కిఞ్చ
ఫలమాహ॥స్వాతంత్ర్యమిత్యాది ॥ స్వతంత్రస్యభావఃస్వా
తంత్ర్యం॥స్వాధీనత్వం-తస్యస్వతంత్రత్వైనవేదాంతప్రసిద్ధ
స్య-హారేః-హృఞ్ హరణఇతిధాతుః॥ సర్వంస్వాధీనత
యాహారత్వాద్విష్ణోరేవ ఉచితం।అన్యోచితంన॥ అన్యేషాం
భగవద్వ్యతిరిక్తానాం-ఉచితమహారంన॥అత్ర ౧౧(సర్వ
స్యవశీసర్వస్యేశానః ॥ సాక్షరఃపరమస్వరాట్ ॥ పతిస్వై
శికృపతిస్యనామమహద్యశః)౧౨(తమీశ్వరాణాంపర
మంమహేశ్వరంతందేవతానాంపరమంచదైవతం) ౧౩
(రుద్రంసమాశ్రితాదేవారుద్రోబ్రహ్మాణమాశ్రితః । బ్రహ్మా

(౧౦) అంజలులను జోడించుకొని బహుసంతోషముతోగూ
డి నమఃయనుచు చెప్పువారై (అచటగలరు). ఇట్టివి భగవంతునే
పురుషార్థమనుటకు ప్రమాణములు.

(౧౧) సర్వము తనవశముగగలవాడు సమస్తమునకును నియా
మకుడు వాడు వికారములేనివాడు తనపరాకే స్వతంత్రుడు వానికి
బాధ ఉండనులేదు వానికి సైతే గొప్పయుశస్సుగలదు.

(౧౨) ఈశ్వరులలో మొదటివాడును అగొప్ప ఈశ్వరునిని
దేవతలలోకి గొప్పవాడైన అగొప్పదైవమును (ఆశ్రయించవల
యును).

(౧౩) దేవతలు రుద్రుని యాశ్రయించినవారలు రుద్రుడు
బ్రహ్మనాశ్రయించినాడు బ్రహ్మ నాశ్రితుండు ఓరాజా! తెలెవ

మమాశ్రితోరాజా నాహంకించిదుపాశ్రితః) ఇత్యాదిక
మన్త్రానుసంధేయం॥ నిజంచతత్ రక్షణంచ నిజరక్షణంస్వర
క్షణం - చేతనసంరక్షణమిత్యర్థః। తస్యసర్వరక్షకత్వేన
వేదాంతప్రసిద్ధస్య- హరిః హరిర్హరతి పాపానీత్యుక్తరీ
త్యాస్వాశ్రితపాపనివర్తకస్య-విష్ణోరేవకేచితంఅన్యోచితం
న॥ *(తేనసజాతానిజీవంతి)౧౪(ఏషసర్వేశ్వర ఏషభూతా
ధిపతిరేషభూతపాలః) ౧౫ (లక్ష్మ్యాసహహృషీకేశో దే
వ్యాకారుణ్యరూపయా। రక్షకస్సర్వసిద్ధాంతేవేదాంతేషు
చగీయతే) ఇత్యాదికమన్త్రానుసంధేయం। సముచితా- స
ర్వగుచితా-శేషత్వరూపానుగుణా॥ వృత్తిః-వ్యాపారః-
వృత్తిచతుష్టయోక్తకైంకర్యంచ॥ తస్యసర్వశేషిత్వేనవేదాం
తప్రసిద్ధస్యహరేః సర్వంస్వవశేకుర్వతో విష్ణోరవఃఉచితా।

ధని యాశ్రయించినవాడనుగాను. ఇత్యాదులు స్వతంత్రుడనుట భగ
వంతునికేగాని ఇతరులకులేదనుటకు ప్రమాణములు.

* 2 పు. ౨౩-పఙ్క్తి. చూచేది.

(౧౪) వీడు సర్వేశ్వరుడు వీడు భూతములకు అధిపతి వీడు
భూతములను పాలించువాడు.

(౧౫). హృషీకేశుండును శ్రియఃపతి, దయాదిస్వరూపము గా
గల లక్ష్మీదేవితోగూడి సమస్తమును రక్షించుచున్నాడు. (ఇట్లు)
సర్వసిద్ధాంతంబనుపాంచరాత్రగ్రంథమందును ఉపనిషత్తాది వేదా
న్తములందును చెప్పబడుచున్నది. ఇత్యాదులు రక్షకుడుసర్వేశ్వరుడే
గాని తానుగాదనుటకు ప్రమాణములు అనుసంధించుకొనదగును.

అనౌచితాన॥ ౧౬(సకారణం॥కరణాధిపాధిపోనచాస్యక శ్చిజ్జనితానచాధిపః) ౧౭(సర్వేషు దేశకాలేషు సర్వావస్థా సుచాచ్యుత। కింకరోస్మి హృషీకేశ భూయోభూయోస్మి కింకరః)ఇత్యాదికమన్త్రానుసంధేయం ॥ ఇతిఇత్థం-వివిచ్య విభజ్య॥కథితం-ప్రోక్తం ॥ స్థానత్రయమాన్వితసఖండనమసా ప్రతిపాదితమిత్యర్థః॥ ప్రధానార్థః మాంహస్వస్యేతి-తతః తస్మాత్కారణాత్ -స్వాతంత్ర్యాదిత్రయస్యభగవత ఏవ చితత్వాత్ ఇత్యర్థః ॥ స్వస్యాపి-పరమాత్మనఃస్వస్యచ- నార్హం ॥ నోచితంస్వాతంత్ర్యాదిత్రయముభయ సాధార ణంనభవతీత్యర్థః ॥ ౧౮ (అత్రఅహమపిమమన॥ భగవత ఏవాహమస్మి।యాఃకాశ్చనకృతయోమమభవంతి తాసు

---

(౧౬) ఇంద్రియములకు నాయకుడగు జీవునికి నాధుడు. వీనికి కారణభూతుడొక్కడును లేడు. ప్రభువునులేడు.

(౧౭) సర్వదేశకాలములందును సర్వావస్థలయందును ఓ అచ్యుతుడా! కింకరుడనగుచున్నాడను ఓహృషీకేశుడా! తిరిగి, తిరిగి, కింకరుండనగుచున్నాను. ఇత్యాదులు కైంకర్యము వానికి తగినదిగాని తనకుగాదు చేయగూడదనుటకు ప్రమాణములు.

(౧౮) నేనును నాకుగాను భగవంతునికే శేషభూతుడనగుచున్నాను. ఏయే (నాచేతచేయబడిన) క్రియలు నాకుగలలో వానియందు నాదియను జ్ఞానములేక భగవంతునికే అగుచున్నాయి.

మమతానాస్తీభగవతఏవతాః) ౧౯ (నాహంమమస్వత న్త్రోహంనాస్మీత్యస్యార్థఉచ్యతే । నమేదేహాదికంవస్తు శేషభూతపరమాత్మనః। ద్వ్యక్షరస్తుభవేన్మృత్యుః త్ర్యక్షరం బ్రహ్మణఃపదం । మమేతిద్వ్యక్షరోమృత్యుః నమమేతిచ శాశ్వతం) ఇత్యాదికమత్రానుసంధేయం॥తథాచఅనన్యా ర్హశేషత్వ అనన్యశరణత్వ అనన్యభోగ్యత్వరూపం ఆకార త్రయంఫలితమితిభావః॥ ౨॥

అవ॥ ఇత్థంశ్లోకద్వయేన ప్రణవనమస్సీర్వ్యాఖ్యాయఅథ స్వానుసంధానేన తదర్థానువాదపూర్వకం నారాయణప దార్థమాహ॥అకారార్థాయైవేతి॥

అవ.— ఇట్లు రెండుశ్లోకములచేతను క్రమముగ ప్రణవ మును నమస్సును వివరించి తనకుగల అనుసంధానపూర్వకం గను, ఆ ప్రణవ నమస్సుల అర్థానువాదపూర్వకముగను (అనుష్ఠా నపూర్వకముగను) నారాయణపదముయొక్క అర్థమును అకారార్థాయైవ అనుశ్లోకముచే చెప్పుచున్నారు.

(౧౯) నాకు నేనుగాను నేను స్వతంత్రుడనున్నగాను అని ఈ(నమః) అనుపదమునకు అర్థముచెప్పబడుచున్నది. నాకు దేహము మొదలగు వస్తువు (శేషము)గాదు అది అంతయు పరమాత్మకు శేషము. రెండక్షరములు మృత్యువు (సంసారహేతువు) అనుచున్నది—మూడక్ష రములు బ్రహ్మప్రాప్తికి కారణము, మమ అను రెండక్షరములు మృత్యువు నమమ అను మూడక్షరములు శాశ్వతము. బ్రహ్మము పొందు ఉపకారణమనుట. ఇత్యాదులు తెలుపును, స్వాతంత్ర్యమును, రక్షణము, కైంకర్యము, ఇవి గలుగుటకు ప్రమాణములుగ అనుసంధింపదగినది.

మూ॥ అకారార్థాయైవ స్వమహమథ మహ్యం స నివహాః
నరాణాం నిత్యానామయనమితి నారాయణపదమ్।
యమాహాస్మై కాలం సకలమపి సర్వత్ర సకలాస్వవ
స్థాస్వావిస్స్యుర్మమ సహజకైంకర్యవిధయః॥3॥

అర్థము.—అహం - నేను, అకారార్థాయైవ - అకారవాచ్యుం డైన విష్ణువుకొరకే, స్వం - శేషభూతుడను, అథ - తరువాతను, మహ్యం - నాకొరకు, స - (నేను శేషభూతుడను) కాను, నరాణాం - నశింపనట్టి, నిత్యానాం - ప్రవాహముతో నిత్యములనియు స్వరూపముతో నిత్యములనియు రెండు విధములై జీవవ్యతిరిక్తములై నిత్యములైన సర్వపదార్థములయొక్క, నివహాః - సమూహములు, యస్య - ఏవిష్ణువునకు, అయనం - ఆధారములు అనియును, (అనగా సమస్తపదార్థములందును వర్తించువాడనియును), మఱియు నిత్యానాం - (పైన చెప్పినటుల) ప్రవాహముతో నిత్యములును స్వరూపతో నిత్యములునగునట్టి, నరాణాం - నశింపనట్టి సర్వపదార్థములయొక్క, నివహా(నాం) - సమూహములకు, అయనం - ప్రాప్యంబు, (అనగా పొందదగినవాడు,) (మోక్షమును) పొందింపువాడు, ఆధారభూతుండును, ఇతి-ఇట్లని, (అనగా రెండుపట్ల చెప్పిన బహువిధములగు సమూహములకెల్ల సర్వపదార్థముల ఆధారముగ గలవాడనియును, రెండవదానిచే చెప్పియుండు లిప్పు సమూహములకు సమస్తమునకు ఆధారభూతుండనియును సమస్తముచే పొందదగినవాడనియును అట్లుగాంచుటకు సాధనముగూడ వాడేయనియును) నారాయణపదం - (పైన చెప్పిన రెండు విధంబులగు సమాసములతోగూడి, సమస్తచేతనాచేతనములకును ఆధారభూతుండును ప్రాప్యంబును ప్రాపకంబును ఈశ్వరుండునై యుండెడివాడును అను అర్థముతో నిండియుండు) నారాయణపదమును, యం-ఏవిష్ణువును, ఆహ - చెప్పె

నతే (మరచిపోవుచుండినవాయనుట), అస్తి - ఈనారాయణుని కొరకు, సకలంకాలం - సర్వకాలములందును, సర్వత్ర - సర్వదేశము లందును, సర్వావస్థాసు - (ఉండుట, నడచుట, నిద్రించుట, ఈ మొదలగు) సకలావస్థలయందును, మమ - (స్వరూపజ్ఞానముగల) నా కు, సహజకైంకర్యవిధయః - స్వాభావికకైంకర్యానుష్ఠానములు, భవన్తు - జరుగుచుండుగాక.

తా. - నేను ఆకారత్రయసంపన్నుడనై శేషభూతుం డనగుటకలవ [illegible] శ్లోకముచే చెప్పంబడిన ప్రణవముయొక్క అర్థము ఉపపాదించితిమి. నారాయణ నేను శేషభూతుడనుగా నమఃకలన [illegible] శ్లోకప్రతిపాద్యంబగు నమఃపదార్థము వివరించు చుచు. [illegible] నారాయణపదమునకు అర్థము ఈశ్లోకములో తెలియజేయుచున్నారు - యెటులనగా! ఈనారాయణునకు, [illegible] నారాయణ [illegible] కైంకర్యప్రాప్తిగలదు. [illegible] [illegible] (శ్రీ [illegible]) [illegible] నారాయణపదము [illegible] చెప్పబడుచున్నది. అనగా నశింపనివి, నిత్యములు అనుట - వానిసమూహములు నారములు అనగా నశింపనట్టి సమూహములని నారశబ్దమునకర్థము. అదియె ట్లనగా! నిత్యగుణములు జ్ఞానము ఆనందము నిర్మలత్వము జ్ఞాన [illegible] నిత్యము [illegible] మొదలగు [illegible] ములు, నిత్యభూషణములును, నిత్యాయుధంబులును, నిత్యమహిషులును, నిత్యసూరులును, శ్రీవైకుంఠము మొదలగు [illegible] లును, [illegible] పాలకులును, [illegible] లును, ముక్తులును, [illegible] మూలప్రకృతియు, బద్ధచేతనులును, కాలమును, మహదాది ప్రకృతి

వికారములును(త్రికతత్త్వములనుట),అంశములును, అంశములోనంత ర్భవించియుండు దేవతిర్యఙ్మనుష్యాదులను,ఇట్టిసర్వపదార్థములును. అయితే ఇందు స్వరూపతో నిత్యములైనవియును ప్రవాహతో నిత్యములైనవియునుగలవు. జ్ఞానము మొదలు కాలమువరకు చెప్ప బడినపదార్థములు స్వరూపతో నిత్యములు, మిగతవి ప్రవాహతో నిత్య ములు- స్వరూపతో నిత్యములనగా! ఉత్పత్తివినాశములు లే యుల్లస్వరూపము ఏకరీతిగనుండునవి. ప్రవాహతో నిత్యములనగా! ఉత్పత్తివినాశములున్నను పూర్వమువలె రూపనామములను పొందునవి. (ఒక ప్రవాహమునకు చివర ఆరంభప్రవాహము చివర గల [illegible] రీతులనచ్చుచుండునో అట్లు లేయుండు పదార్థములనుట) ఆనందమయము, (ఆనందమయోభ్యాసాత్) అను బ్రహ్మసూత్రమే ప్రాప్య మును చెప్పుచున్నది. ([illegible]) అను [illegible] సూత్ర మే ప్రాపకమును చెప్పుచున్నది. ([illegible]) అను [illegible] సూత్రమే ఆధారమును చెప్పుచున్నది. ఇట్టి సూత్రముల తోగూడిన ఆనందపదము తెల్పుచున్నాడు, ఇందు [illegible] కును ప్రాప్యము (ఫలము) ప్రాపకమును (పొందుటకుసాధనమును) కలచేతనాచేతనములకు ఆధారమున్న నారాయణశబ్దము ఇచ్చు చున్నది. [illegible] (అనగా! [illegible]) సకలచేతనములకు పొందదగినవాడును అట్లు పొందుటకు సాధనము నారాయణుడును తెల్పుచుండుటవలన తెలిసినతాత్పర్యము-ఇందువల్ల సా ర్థము లభించును. పరాత్పరుడగు, సర్వము ఆధారముగాగల వాడనుటవల్ల, సర్వకర్తృత్వము [illegible] లభించుచున్నది. ఇదిగాక నారాయణనామముతో [illegible] ర్థము గను ఇట్టి అర్థములనిచ్చు నారాయణపదముచే [illegible] ఆకారవాచ్యుండగు [illegible] సర్వదేశ సర్వకాల సర్వావస్థల యందును [illegible] అట్టి [illegible] స్వరూప

జ్ఞానముగలవాఁడై యుండఁగలఁడు అని తాత్పర్యము. స్వాపసంధాన మూలములు, సకలచేతనులకును ఈయర్థవిశేషమును బోధించిరి. ఇంక నిట్టి స్వాభావికుఁడగు నారాయణునికి కైంకర్యవిధానము లావిర్భవించుగాక యనుటవల్ల కైంకర్యమే పురుషార్థమని చెప్పఁబడియె. మఱియు కైంకర్యవిధానములు ఉత్పన్నమగుగాక యనిగాని అనుగాక యనిగాని యనక నిత్యాయావిర్భవించుగాక యనుటవల్ల భగవత్కైంకర్యమునకు శేషపదార్థముగా, సహజసిద్ధమనుయంశము తెల్లంబయ్యె. ఆవిర్భావకముగా నుండు మణిగియుండు వస్తువు తెలుపబడుట, మణికి కాంతి స్వాభావికమైనను మట్టిమొదలైనవాటిచే ఆచ్ఛాదింపఁబడి నటుల ఆకాంతి వ్యక్తంబుగా లేదు అయినను అదిపోనపుట్టుట మొదలగు వానిచే వ్యక్తంబగుచున్నదిగదా! అట్లే అవిద్యాకర్మాదిరూప ప్రతిబంధకములవల్ల మూతపడియుండు ఈపురుషార్థస్వరూపము, అర్థపంచకజ్ఞానముచే అట్టి అజ్ఞానమునశించి వ్యక్తంబగునని అభిప్రాయము. కనుక ఇంతవఱకు చెప్పిన గ్రంథములవల్ల, ప్రణవమును శేషత్వస్వరూపము నమశ్శబ్దమును పారతంత్ర్యము నారాయణపదమును కైంకర్యమును చెప్పఁబడినవని ముఖ్యతాత్పర్యము.

వ్యా॥ అహం - అకారార్థాయైవ - అకారవాచ్యాయవిష్ణవఏవ । స్వం-శేషభూతః॥ ఇతి ప్రణవార్థానువాదః॥అథ-అనంతరం।అహం-మహ్యంన-నమ శేషభూతోనభవామి॥ ఇతినమశ్శబ్దార్థానువాదః॥నారాయణపదం-రిఙ్క్షయఇతిధాతోర్వ్యుత్పన్న రిరశబ్దః క్షయిష్ణువాచీ॥ రాః క్షయిష్ణవోనభవంతీతి నరాః నిత్యాః॥నరాణాంసమూహాః నారాః॥ తేచజ్ఞానానందామలత్వాదయః జ్ఞానశక్త్యాదయః వాత్సల్యసౌశీల్యాదయశ్చ దివ్యాత్మగుణాః, దివ్య

మంగళవిగ్రహః కాంతిసౌకుమార్యాదయో దివ్యమంగళ
విగ్రహగుణాః, దివ్యభూషణాని, దివ్యాయుధాని, దివ్య
మహిష్యః, నిత్యసూరయః, ఛత్రచామరాదిపరిచరణసా
ధనాని, ద్వారపాలకాః, గణాధిపాః, ముక్తాః, పరమా
కాశః, మూలప్రకృతిః, బద్ధాత్మానః, కాలః, మహదాది
వికారాః, అండాని, అండాంతర్గతదేవాది పదార్థాశ్చ॥
అత్రజ్ఞానాదికాలాంతాః స్వరూపతోనిత్యాః మహదాద
యః ప్రవాహతోనిత్యాః॥ స్వరూపతోనిత్యత్వంనామ-
సత్త్వేసత్యుత్పత్తివినాశాత్యంతాభావవత్త్వం ప్రవా
హతోనిత్యత్వంనామ- ఉత్పత్తివినాశయోగిత్వే సత్యేన
పూర్వనామరూపానన్యథా భావవత్త్వం। అయనం,ఇణ్ గ
తావిత్యస్మాద్ధాతోర్వ్యుత్పన్నం అయనశబ్దః, ఈయతి ఇత్య
యనమితికర్మణి వ్యుత్పత్త్యా ప్రాప్యవాచీ- ఈయతే అనే
నేతికరణేవ్యుత్పత్త్యా ప్రాపకవాచీ- ఇయంత్యస్మిన్నిత్యయ
నమిత్యధికరణేవ్యుత్పత్త్యాఆధారవాచీ - నారాణామయ
నం ప్రాప్యం ప్రాపకమాధారశ్చ నారాయణఇతితత్పురు
షః॥అనేనపరత్వంఫలితం । నారాఃఅయనంఆధారోయస్య
సః నారాయణ ఇతిబహువ్రీహిః,అనేనాంతర్యామిత్వసౌ
లభ్యేఫలితే। ఉద్భృతంనారాయణపదం ॥ నరాణాంనిత్యా
నాం-నివహాః-సమూహాః అయనం ఆధారోయస్య-నరా
ణాం నిత్యానాం-నివహానాం- సమూహానాం అయనం-

ప్రాప్యం ప్రాపకమాధారశ్చ ఇతి॥ యం విష్ణుమాహ-అత్రబ
హు వ్రీహిసమాసే యస్యేతి శేషపూరణం॥ తత్పురుష సమా
సే నివహః ఇత్యత్ర నివహో నామేతి విభక్తి పరిణామః కార్యః॥
౧ (అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాగ్ం సర్వాత్మా)॥ *(అన్తర్బ
హిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః) ౨ (యస్మిన్ ద్యౌః
పృథివీ చాంతరిక్షమోతం ప్రోతం మనస్సహ ప్రాణైశ్చస
ర్వైః) ౩ (ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి ।
భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా)
౪ సర్వస్యచాహం హృది సన్నివిష్టో మత్తస్స్మృతిర్జ్ఞానమపో
హనంచ ౫ (మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ।

(౧) జనులయొక్క లోపల ప్రవేశించి శాసించువాడు, (సమ
స్తమైన) సమస్తమునకును ఆత్మ (ప్రాణభూతుండనుట).

* ౯ - పుట. ౧౨ - పఙ్క్తిలో చూచేది.

(౨) ఏ బ్రహ్మయందు, స్వర్గము, భూమి, అంతరిక్షము సమ
స్త ప్రాణములతోగూడి మనస్సుతోను కూర్చబడియున్నదో!

(౩) ఓ అర్జునుడా! ఈశ్వరుడు సమస్తభూతములయొక్క
హృదయమందును ఉన్నాడు, యంత్రమునెక్కిన దేహములను ధరించి
యున్న సమస్తభూతములను (తన) మాయచే భ్రమింప
చేయుచు.

(౪) సమస్తమైన వారలయొక్క హృదయమందు ఉన్నాను.
నావలననే, స్మరణమున్ను జ్ఞానమున్ను - అజ్ఞానమున్ను.

(౫) దారమందు ఈ సమస్త జగత్తున్ను కూర్చబడినది, దార
మున మణుల సంపుటంవలె. నాయందు సమస్తమైన ప్రపంచము కెల్ల

నార స్త్వితిసర్వపుంసాంసమూహఃపరికీర్తితః। గతిరాలంబనంతస్య తేననారాయణస్స్మృతః॥ నారోనరాణాంసంఘాత స్తస్యాయమయనంగతిః। తేనాస్మి మునిభిర్నిత్యంనారాయణఇతీరితః॥ నరాజ్జాతానితత్త్వానినారాణీతివిదుర్బుధాః। తాన్యేవచాయనంతస్య తేననారాయణస్స్మృతః॥ ఆపోనారాఇతిప్రోక్తా ఆపోవై నరసూనవః। తాఏవచాయనంతస్య తేన నారాయణస్స్మృతః॥ ౬ (జ్ఞానదయోగుణా హ్యపంలక్ష్మీర్నిత్యాన పాయినీ । భూమినీళాదయో దేవ్యశ్శేషాద్యానిత్యసూరయః । తద్ధామపరమంకాలఃపురుషః ప్రకృతిస్తథా । మహదాదిధరాంతాని సత్త్వావరణాన్యపి । బ్రాహ్మమం

బడినది, వానికి ఆశ్రయస్థానము గనుక నారాయణుం డని చెప్పంబడుచున్నాఁడు. నారః అనఁగా, నరుల సమూహము, వానికి తాను, అయనం అనఁగా గతి యనుట అందుచేత మునుల చేత ఎల్లప్పుడును నారాయణుండని చెప్పఁబడుచున్నాఁడను. నరుని వలన (అనఁగా పరమాత్మవలన) బుట్టినవి గనుక తత్త్వములు నారము లని బుధులు తెలుసుకొనుచున్నారు. అవియే వానికి ఆశ్రయములు, ఈ హేతువువల్లనుండియు నారాయణుండని చెప్పంబడుచున్నాఁడు. ఉదకములు నరునివలన బుట్టినవి గనుక నారములనఁగా! ఉదకము లని చెప్పంబడినవి వానికి అదియే స్థానము, అందునుండియు నారాయణుఁ డని స్మరింప బడుచున్నాఁడు.

(౬) జ్ఞానము మొదలగు గుణములు, దివ్యమంగళవిగ్రహము, యెల్లప్పుడు (వానిని) వదలియుండనట్టి లక్ష్మియు భూదేవి నీళా దేవి మొదలగు మహిషీవర్గము, శేషుడు మొదలగు నిత్యసూరులును,

దంతదన్తస్థ లోకాశ్చ సచరాచరాః । ఏవమండాన్యనంతానితత్సర్వం నారముచ్యతే । నారాణామయనం వాస్త్రైచతస్యాయనంసదా । పరమాచగతిస్తేషాం నారాణామాత్మనాంసదా । అతో నారాయణో నామ హేతుభిర్దర్శితః పరః) ఇత్యాదిశాస్త్రానుసంధేయం । అస్మైనారాయణాయ । సకలం కాలం సర్వేషు కాలేషు । అత్యన్తసంయోగద్వితీయా । సర్వత్రసర్వేషు దేశేషు- సకలాస్వవస్థాసు- స్థితిగమనశయనాదిసకలదశాస్వపి - మమస్వరూపజ్ఞానవతో మే-సహజకైంకర్యవిధయః । సహజాయంత ఇతిస

(వానికి) వాసస్థానంబగు పాదపదము, కాలము జీవుడు ప్రకృతియు, మహత్తు మొదలు భూమివరకున్న తత్త్వములు, సప్తాకారములున్నూ, బ్రహ్మాండము, దానిలోనుండు స్థావరజంగమములతో గూడిన లోకములు ఇట్టి అసంఖ్యములైన అండములున్నూ అను అవి యున్నియు నారమని చెప్పబడు చున్నది, అట్టి నారములకు, అయనముగా నీతని వాసస్థానమనియు, వీనికి అవి యెల్లప్పుడును నివాసస్థానములనియును ఆహారి స్వనాశ్యంబులను జీవాత్మలకు గొప్ప ఉపాయ భూతుడనియు (అనగా! వీనిఁబొందుటకు వేరుపాయము లేదు వాడే ఉపాయమనుట) గనుక ఈ యనేక హేతువులను బట్టి పరాత్పరుండు నారాయణుండని ప్రసిద్ధమై తెలియబడుచున్నాడు. ఇత్యాదివచనములు, సమస్తమునకును శ్రియఃపతియే ఆశ్రయభూతుండును, అది తనకు ఆశ్రయముగలవాడును ప్రాప్యమును ప్రాపకమున్నూ అగుటచే నారాయణుండని వీనికి చేరవాటకు సాధకములుగా సమసంధించుకొనవలయును.

పూజాదిస్వాభావికాః- కింకరస్య కర్మాణి కైంకర్యాణి। తేషాం విధయోఽనుష్ఠానాని। ఆవిస్స్యుః అవిద్యాకర్మాదిరూప ప్రతిబన్ధకనివృత్తౌ సత్యాం ఆవిర్భవన్తీత్యర్థః॥ ౮(సర్వావస్థోచితాశేషశేషతైకరతిస్తవ। భవేయం పుణ్డరీకాక్ష త్వమేవైవంకురుష్వమాం) ఇత్యాదికమత్రానుసంధేయం తథాచ। ప్రణవే శేషత్వం నమసి పారతన్త్ర్యం నారాయణపదే కైంకర్యంచ ఉక్తమితి భావః॥ 3॥

అవ॥ ఏవంశ్లోకత్రయేణ మన్త్రార్థం ప్రదర్శ్య అథప్రపన్నస్య ప్రామాదిక దేహాత్మభ్రమాదిదోషప్రసంగే తదనుసంధానమావశ్యకమిత్యాశయేనాహ॥(దేహాసక్తాత్మబుద్ధిర్యది)

అవ.— ఇట్లు 3 శ్లోకంబులచే (మూల) మంత్రార్థములను జెప్పి, పిమ్మట ప్రపన్నునికి ప్రమాదముగ దేహమే ఆత్మ యను భ్రమ మొదలగు దోషములు గలుగకుండుటకై యీ మంత్రార్థానుసంధానము అవశ్యకంబని, (దేహాసక్తాత్మబుద్ధిః) యను శ్లోకమునే సెలవిచ్చుచున్నారు.

---

(౮) సర్వావస్థలయందును స్వామికైంకర్యము చేయుటయే ఒక్క కోరిక గలవానిగా నన్ను, ఓ పుండరీకాక్షా! నీవే నన్ను ఇట్లు చేయుము. ఇత్యాదులు, సర్వకాల సర్వావస్థల యందును నీ కైంకర్యమునే కోరుచున్నానని చెప్పు శ్లోకములును ప్రమాణములుగా తెలుసుకొనవలయును,

మూ॥ దేహాసక్తాత్మబుద్ధి ర్యదిభవతిపదం సాధువిద్యా
త్తృతీయం స్వాతన్త్ర్యాన్ధో యదిస్యాత్ప్రథమం
ఇతరశేషత్వ ధీశ్చేద్ద్వితీయమ్ । ఆత్మత్రాణోన్ము
ఖశ్చేన్నమ ఇతిచ పదం బాంధవాభాసలోల
శ్శబ్దం నారాయణాఖ్యం విషయచపలధీశ్చేచ్చతు
ర్థీం ప్రపన్నః॥ ౪॥

అర్థము.— దేహాసక్తాత్మబుద్ధిః - దేహ - శరీరమందు, ఆసక్త - తగిలియుండు, ఆత్మబుద్ధిః - ఆత్మయను బుద్ధిగలవాడు, (దేహమే ఆత్మయని తలంచుగలవాడు), భవతి యది - అయితేని, (అప్పుడు) తృతీయం - (ప్రణవమునందు) మూడవదగు, పదం - (మ) యనుపదార్థమును, సాధు - బాగుగ, విద్యాత్ - తెలుసుకొనగలడు, (యల్లప్పుడు ననుసంధింపగలడనుట) స్వాతన్త్ర్యాన్ధః స్వాతంత్ర్య - (తనకుతాను) స్వతంత్రుడను బుద్ధిచే, అంధః - గ్రుడ్డివాడు, అనగా! మాయబడిన, భగవత్తునకు శేషభూతుండనను స్వరూపజ్ఞానముగలవాడు, స్యాత్ యది - అయ్యెనేని, (అప్పుడు) ప్రథమం - (ప్రణవమందలి) మొదటి పదమును (లోపించిన చతుర్థీవిభక్తిగల అకారమునమట), సాధు - తెల్లగ, విద్యాత్ - యెఱుంగగలడు, ఇతరశేషత్వధీశ్చేత్ - ఇతరునకు శేషభూతుండనను జ్ఞానముగలవాడైయ్యెనేని, (అప్పుడు) ద్వితీయం - ప్రణవమందలి రెండవపదంబగు ఉకారా(ర్థము)ను, సాధువిద్యాత్ - బాగుగ తెలియగలయును. ఆత్మత్రాణోన్ముఖశ్చేత్ - ఆత్మ - తనయొక్క, త్రాణ - రక్షణమందు, ఉన్ముఖశ్చేత్ - ఉద్యుక్తుడయ్యెనేని, (అప్పుడు) నమఇతిచపదం - నమః యను పదవ(ర్థము)ను (తెలిసికొనగలయును), బాంధవాభాసలోలః - బాంధవాభాస - (అపకార్యములయందు రక్షింపశక్తియు సంబంధములేకుండు

(ద్రవ్యము నపహరించువాడును నైన) దేహసంబంధుల యందు, లోలః - ఆసక్తుఁడయ్యె నేని, (అప్పుడు) నారాయణాఖ్యం - నారాయణుఁడని ప్రసిద్ధిగల, శబ్దం - శబ్దా(గ్రము)ను (బాగుగ తెలిసికొనఁ గలఁడును,) విషయచపలమతిశ్చేత్ - విషయ - శబ్దాదివిషయములందు, చపలమతిశ్చేత్ - అభిలాషగలవాఁడయ్యె నేని, (అప్పుడు) జగత్త్రీం - (నారాయణపదము మీఁదనుండు) జగత్త్రీ విధత్వమును బాగుగ తెలిసికొనఁగలఁడును.

తా.—ప్రపన్నుండైనవాఁడు, తనకు తనదేహమే ఆత్మయని భ్రమగలిగెనేని యప్పుడు ప్రణవమున మొదటిపదంబగు మకారము నకు గలయర్థమును బాగుగ తెలిసికొనునట్టి భ్రమనివర్తించును. అదియెట్లనగా! (మ్)అనుపదము, మనజ్ఞానే - మదీహాయాం - మను అవబోధనే - మనీదితోహానే - అనుధాతువులవలన బుట్టినదగుటచేత, జ్ఞానానందస్వరూపుఁడనియును జ్ఞానానందగుణుఁడనియును ఆ... గ్రహీతుఁడనియును సూక్ష్మమైనవాఁడనుట) నిత్యానములోగూడినదై యుండుటవలన, ఇట్టిగుణములుగలవాఁడు జీవుండను జ్ఞానము కలిగెనేని, యట్టిగుణములేనియదియును, జడమును, జ్ఞానశూన్యంబును, మాంసమయమైనదియును దుఃఖరూపమైనదియునగునట్టి దేహమునందు నాకైనవాఁడు జీవుండను జ్ఞానము గలుగును. గనుక, దేహమే ఆత్మయను భ్రమను నివర్తించుననితాత్పర్యము. మఱియు, నాకు దేహసంబంధులగువారు, నన్ను పోషించువారుగాని, రక్షించువారుగాని లేరనెడి భ్రమయుదయించెనేని, ప్రణవమునందలి మొదటిపదంబగు అకారార్థమును బాగుగ తెలిసి నివర్తించును. అనగా అట్టి భ్రమను గలిగె, విష్ణువునకే దేహము దేహధారుండను ఇతరులకుగాని నాకుగాని దేహ దేహధారుడను గానని యుండు. నిర్మాణమందును, రక్షణమందును, నాశనమందుగాని ఇతరులు గారు దేవుడు గాని సర్వము కలుగదు. అని యన్నట్టి, లోకింపని జగత్త్రివిధత్రిగూడిన అకారము, అవ-రక్షణ, గతి, హింసాదిషు అనుధాతువువలన బుట్టినది గనుక. సర్వ

రక్షకుండును సర్వసంహారకుండును లక్ష్మీపతియును సర్వశేషియు సర్వకల్యాణ గుణాకరుండును నగు విష్ణువును ప్రతిపాదించుచున్నది. ఈ అకారముమీద నుండు లుప్తచతుర్థి, ఆ విష్ణువునకే జీవుడు శేషభూతుండను యర్థమును చెప్పుచున్నది గనుక, సర్వరక్షకుండగుట వలన, సర్వులచే సంతర్పణీయుండు తనను రక్షించువాడు యీవిష్ణువేగాని తాను గాదనియును, వానికి శేషభూతుండని చతుర్థి చెప్పుట వలన తనకు తాను శేషభూతుండు గాదనియును, ఈ మొదలైన అర్థములు బాగుగ దెలిసి తనస్వాతంత్ర్యబుద్ధి దొలంగునని తాత్పర్యము. తాను, భగవంతుడు - పిరాట్టి - భాగవతులు - వీరికంటె యితరులకు యాధీనుడు వినియోగార్హుండనని భ్రమించెనేని అప్పుడు ప్రణవమందు రెండవదగు ఉకారముయొక్క అర్థమును బాగుగ దెలిసింగినచో నయుక్తి నశించును. యట్లనగా! ఉకారమునకర్థ మవధారణంబుగదా! యది (మ-అ-ఉ) జీవుడు అకారవాచ్యుండగు విష్ణువునకే శేషభూతుండని చెప్పుచున్నందున ఇతరులకు శేషభూతుండు గాడను నిశ్చయము గలిగి తద్వారా అట్టిభ్రమ నివర్తించునని భావము. మరియు తనరక్షణమందు తానుద్యోగించెనేని, అప్పుడు అయష్టాక్షరమున రెండవదియగు నమః పదార్థమును బాగుగ దెలిసి యాభ్రమను తొలగించుకొనగలము, యటులనగా! (మః న, మః, న,) యని నమః పదమావృత్తి చేసినచో మొదటి యఖండ నమస్సుకు ఉపాయమర్థంబనియును రెండవ ఖండనమస్సు దానికి విశేషణంబనియును, రెండవశ్లోకములో చెప్పియున్నారుగదా! ఆయర్థమును (అనగా! రక్షణోపాయ ప్రవృత్తి అకార వాచ్యుండగు విష్ణువునకుదప్ప నాకు లేదనుటను) బాగుగ చదివెనేని. స్వరక్షణమందు తానుప్రవర్తింపడని తాత్పర్యము. ఇటులనే, అపరాధములందు ఉపేక్షించువారును, సంపత్తులు వచ్చినప్పుడుచే యాధవాదుల నపహరించు వారును పుత్రాద్యాత్మీయ బంధువులయం దాసక్తిగలవాడయ్యెనేని, ఈయు

జ్ఞానసంబంధములయందలి ప్రీతిని నారాయణపదార్థజ్ఞానముచే పోఁగొట్టుకొనవలయును. అనారాయణపదము, తత్పురుష సమాసమును గ్రహించునప్పుడు వ్యుత్పత్తిగల అయన శబ్దముతోఁగూడి, సమస్త వేదములకును ప్రాప్యుండు నారాయణుండేయని చెప్పుటవలన తల్లి, తండ్రి, అన్నదమ్ములు, నివాసము, రక్షకము, సుహృత్తు, గతియు వాఁడే యనియును నిరుపాధికసంబంధమనియును, గమ్యుఁడు వాఁడే, ప్రాప్యుండును సర్వవిధముచే నిర్ణయించుచున్నాడు. తదితరులైన, తాంపత్రాగలు సోపాధికులును సంపత్తున్నప్పుడు సేవచేయువారును విపత్తులలోఁ గనుచువారునుగాన రక్షకులుగారు అను యర్థమును మనస్సునందు నిలిపి, ఆయా సంబంధములు రక్షకులను భ్రమను నివర్తింపజేయును. ఇంగాక విషయాస్త్రంబులైన, శబ్దము స్పర్శము రూపము రసము గంధము ఇవియుండగ ప్రీతిగానని, ఈ సద్విషయాసక్తిని, నారాయణా, య, యను పదములందలి (ఆయ) యను చతుర్థి విభక్తియొక్క ప్రయుక్తార్థమును తెలిసికొని యీసద్విషయాసక్తిని పోఁగొట్టుకొనవలయును, ఎట్లనగా! ఆ చతుర్థి, సర్వవిధ కైంకర్యమును శ్రీమన్నారాయణుని కొరకే చేయవలయును గాని తనభోగ్యముగ చేసియును చేయఁగూడదు, అవి చేసినను తేయు, సర్వవిధ శాస్త్రీయ యజ్ఞాది సత్కార్యములనుకూడ శ్రీమన్నారాయణుని కైంకర్యముగ చేయవలయును గాని, తనకొరకు ఏమియు చేయరాదని చెప్పుచున్నది. ఇట్లు సర్వసాధికిని తనకును భోగములకును అతీతమగునట్టి కైంకర్యములందే స్వార్థము (తనకొరకుగా చేసికొనుట) నశించియుండగా కేవలం తనకొరకుగానే వినియోగ పడుచుట్టియు గన పారతంత్ర్యస్వరూపమునకు విరోధంబులనట్టియునగు శబ్దాదివిషయాస్తులు నిషిద్ధంబులని యేమి చెప్పవలయును, ఇట్టి కైంకర్యముగ చేసినది విషయాసక్తి తొలంగుటచే ఈ చతుర్థి ర్థానుసంధానముచే తొలంగునని తాత్పర్యము.

శ్లో॥ ఇదిగాక (ప్రాప్యస్యబ్రహ్మణోరూపం ప్రాప్తుశ్చ ప్రత్య
గాత్మనః) ఇత్యాది రీతిగా సకలశ్రుతిస్మృతీతిహాసములును ప్రతిపా
దించునది, యర్థపంచకము కేగదా, సకలవేదమూలంబైన ఈయష్టా
క్షరమందును ఆ యర్థపంచకము, సంగ్రహముగ ప్రతిపాదింపబడియే
యున్నది, యెట్లనగా! అర్థపంచకమనగా! స్వస్వరూప పరస్వరూప
ఉపాయస్వరూప పురుషార్థస్వరూప విరోధిస్వరూపములు. స్వస్వ
రూపంబనగా! మకారవాచ్యుండగు చేతన (జీవ) స్వరూపము. పరస్వ
రూపమనగా! అకారవాచ్యుండగు బ్రహ్మయొక్క స్వరూపము. ఉపా
య స్వరూపమనగా! యాబ్రహ్మప్రాప్తికి సాధనమైనవస్తుస్వరూపము.
పురుషార్థమనగా! బ్రహ్మప్రాప్తివలన గలిగెడి ఫలము. విరోధిస్వరూ
పంబనగా! అట్టి బ్రహ్మప్రాప్తికిముందలగు వాటియొక్క విరోధుల స్వ
రూపము. ఈయర్థపంచక మీ యష్టాక్షరమునం దెట్లు ప్రతిపాదింప
బడినదనగా! ప్రణవమందు జీవస్వరూపము, అఖండనమస్సుచే
నుపాయస్వరూపము, సఖండనమస్సునందలి (మః) యనుషష్ఠిచే
విరోధిస్వరూపము, (మః యను శబ్దములో మమతగలదు, అదియే
పురుషార్థ విరోధియగుట) నారాయణపదముచే, పరస్వరూపము,
ఈపదమునకు కొనమందు (ఆయ) యను వ్యక్తచతుర్థిచే ఫలస్వరూ
పమును, చెప్పంబడినదయ్యె. (మరియు) నీయష్టాక్షరియందు పరమా
త్మకును జీవునకును గల, (పితాచరక్షకః) యను శ్లోకోక్తంబగు,
తొమ్మిదివిధంబులైన సంబంధములును చెప్పంబడినవి, అదియెట్లనగా!
ప్రణవమందలి యకారమునకు, అర్థాత్సిద్ధంబగు కారణత్వము ధాత్వ
ర్థంబగు రక్షకత్వమును రెండర్థములు గలవు. ఈ కారణత్వము వలన
పితృపుత్రంబను ౧-వ సంబంధము, రెండవయర్థముచే ౨-వది యగు
రక్షకత్వము, ఈ యకారమునందున్న లోపించిన చతుర్థివిభక్తిచే
వానికే శేషుడనుటవల్ల వానికే శేషభూతుండను అర్థము సిద్ధంబు
గనుక జీవునియందుండు శేషత్వమునకు ప్రతిసంబంధముగ పరమాత్మ

యందు, శేషిత్వంబను ౩-వ సంబంధము, అన్యునకు శేషత్వము [illegible] గావున చెప్పు ఉకారముచే లభ్యంబగు భార్యాత్వమునకు ప్రతిసంబంధముగ (వానియందు) పరమాత్మయందు భర్తృత్వంబను ౮-వ సంబంధము, జ్ఞాతృత్వము చెప్పు మకారముచేతను, ఈ జ్ఞాతృత్వప్రతిసంబంధముగ [illegible], ఈశ్వరునియందలి జ్ఞేయత్వము (అనగా తెలియదగినవాఁడు), నారాయణపదముచే శరీరశరీరిసంబంధమునందు ౬-వ సంబంధము స్వామిత్వము ౭-వ సంబంధము ఆధారత్వమును, [illegible] [illegible] [illegible] సంబంధము [illegible], ఈ నారాయణపదమునందలి [illegible] [illegible] చెప్పు, [illegible] [illegible] [illegible] భోక్తృత్వము (అనుభవించువాఁడు), [illegible], భోక్తృత్వము [illegible], భోక్తృత్వ [illegible] ౯-వ సంబంధము చెప్పంబడెను ఇట్లు మూల మంత్రమందు నవవిధ సంబంధములను ప్రతిపాదించెను. ఈ విషయములను మంత్రార్థాది గ్రంథములలో విస్తరించియున్నారు [illegible] [illegible].

వ్యా॥ ప్రపన్నశేఖరగాగతః - దేహీ శరీరీ అస్మాల గ్నా - ఆత్మేతిబుద్ధిర్యస్యసః దేహాసక్తాత్మబుద్ధిః - దేహాత్మభ్రమవాన్। భవతీయది - స్యాచ్చేత్। తదా తృతీయంపదం। అత్రపదశబ్దస్తదర్థపరః। వేదవిదిత్యాదౌ వేదశబ్దవత్। తృతీయం - ప్రణవైతృతీయాంపదం। మనజ్ఞానే, మదీహాష్టై, మను అవబోధనే, మనీపరిమాణే, ఇతిధాతుభ్యః వ్యుత్పన్నం। జడత్వాచేతనత్వస్థూలత్వదుఃఖరూపత్వాదివిశిష్టదేహావిలక్షణజ్ఞానానంద స్వరూపత్వజ్ఞానానందగుణకత్వాణుత్వ

విశిష్టవస్తుప్రతిపాదకం మకారం। సాధు-సమ్యక్। విద్యాత్
జానీయాత్ -సదా అనుసంధధీతేత్యర్థః॥ తథాచ॥ మకారా
ర్థానుసంధానేన ఆత్మస్వరూపస్య దేహాది విలక్షణత్వప్రతీత్యా
దేహాత్మభ్రమో నివర్తత ఇతి భావః ॥ స్వాతంత్ర్యాంధః-
స్వాతంత్ర్యేణ-స్వాధీనతాబుద్ధ్యా। అంధః తిరోహితభగవ
చ్ఛేషత్వస్వరూపః సోఽప్యద్యది, తదా ప్రథమం ప్రణవే ఆద్యం
పదం-అవరక్షణే గతి హింసనాదిష్వితి ధాతోః నిష్పన్నం
సర్వకారణత్వ సర్వరక్షకత్వ సర్వసంహారకత్వ లక్ష్మీపతి
త్వ సర్వశేషిత్వ సర్వకల్యాణగుణాత్మకత్వ విశిష్టవిష్ణుప్రతి
పాదకం లుప్తచతుర్థ్యేకం అకారం సాధువిద్యా
త్॥ తథాచ॥ అకారార్థానుసంధానేన సర్వప్రకారేణాపి
భగవతః శేషిత్వం స్వస్య తచ్ఛేషత్వమితి ప్రతీత్యా స్వ
స్మిన్ శేషత్వరూపస్వాతంత్ర్యభ్రమో నివర్తత ఇతి భావః.
ఇతరశేషత్వధీశ్చేత్। ఇతరేషాం భగవల్లక్ష్మీభాగవతా
చార్యవ్యతిరిక్తానాం శేషః ఇతరశేషః తస్యభావస్తత్త్వం తస్మి
న్ ధీః బుద్ధిర్యస్యసతథోక్తశ్చేత్। తదా ద్వితీయం ప్రణవే
ద్వితీయం పదం అవధారణార్థకం అకారాన్వితం ఉకా
రం సాధువిద్యాత్ ॥ తథాచ ॥ ఉకారార్థానుసంధానేన
పరమాత్మజీవాత్మనోః శేషి. శేషభావరూపసంబంధస్యా
నన్యార్హత్వప్రతీత్యా ఇతరశేషత్వభ్రమో నివర్తత ఇతి
భావః ॥ కించ ॥ ఆత్మత్రాణోన్ముఖః-ఆత్మనః స్వస్య। త్రా

స్సేతిహాసపురాణకాః । మునయశ్చ మహాత్మానో వేదవేదాన్తపారగాః) ఇత్యుక్తప్రకారేణ సకలవేదశాస్త్రాణామర్థపంచకప్రతిపాదకత్వాత్ తత్సంగ్రహేమూలమన్త్రేపి, ప్రణవేనజీవస్వరూపం, అఖండనమసా ఉపాయస్వరూపం, సఖండనమసి షష్ఠ్యంతమకారేణ విరోధిస్వరూపం, నారాయణపదేనపరస్వరూపం, వ్యక్తచతుర్థ్యాఫలస్వరూపం, ఇత్యేవ మర్థపంచకప్రతిపాదనంవేదితవ్యం ॥ ౧(పితాచ రక్షకశ్శేషీభర్తా జ్ఞేయోరమాపతిః । స్వామ్యాధారో మమాత్మాచభోక్తాచేతి మనూదితః) ఇత్యుక్తప్రకారేణ కారణత్వవాచినా అకారేణపితృత్వం రక్షకత్వవాచినా అకారేణరక్షకత్వంలుప్తచతుర్థ్యా అర్థాచ్ఛేషత్వ ప్రతిసంబంధితయా శేషిత్వం అనన్యార్హత్వవాచినా ఉకారేణభార్యాత్వప్రతిసంబంధితయా భర్తృత్వం జ్ఞాతృత్వవాచినా మకారేణతత్ప్రతిసంబంధితయా ఉకారస్యజ్ఞేయత్వం। నారాయణపదే తత్పురుషసమాసేన స్వామిత్వం ఆధారత్వంచ । బహువ్రీహిసమాసేన అన్తర్యామిత్వ

సమస్త వేదవేదాంగములున్ను ప్ర[illegible]ములున్ను [illegible]లున్ను [illegible] [illegible]

(౧) తండ్రియును, రక్షకుండును, శేషియును, భర్తయును, జ్ఞే[illegible] దేవదేవుడున్ను, స్వామియును, ఆధారమున్ను, అంతర్యామియు. భోక్తయును, శ్రియఃపతియే యని మనువుచే చెప్పంబడెను.

రూపమాత్మత్వం। వ్యక్తిచతుర్థ్యా కైంకర్యరూపభోగే సమసా స్వాత్మనో భోక్తృత్వనిరాసేన అర్థాద్భోక్తృత్వం భగవత ఏవోక్తం॥ ఇత్యేవం, మూలమంత్రే నవవిధ సంబంధాః ప్రతిపాదితా ఇతి వేదితవ్యాః॥ విస్తరస్తు ప్రాచీన నిబంధనేషు ద్రష్టవ్యః॥ ౪॥

అవ॥ ఏవం చతుశ్శ్లోక్యా మూలమంత్రం వ్యాఖ్యాయ అథ తద్వివరణభూతం ఆచార్యరుచిపరిగృహీతం అనుష్ఠానప్రకాశకం మంత్రరత్నం శ్లోకద్వయేన వ్యాచష్టే। తత్ర ప్రథమశ్లోకేన తస్య పదార్థానాహ॥ (నిత్యత్వమితి)

అవ.—ఇట్లు నాలుగుశ్లోకములచే మూలమంత్రమును వివరించి, తరువాతను ఆమూలమంత్రవివరణరూపంబును పూర్వాచార్యులచే నతిప్రీతితో బరిగ్రహింపబడి ప్రవృత్తిరూపంబగు ననుష్ఠానప్రకాశకంబగు మంత్రరత్నమును (ద్వయమంత్రమును) రెండుశ్లోకములచే ప్రతిపాదింపదలంచి అందు ప్రథమశ్లోకముచే వాక్యమునందలి పదముల యర్థములను క్రమముగ వివరించుచున్నారు.

మూ॥ నిత్యత్వం నిత్యయోగం సముచితగుణజాతం తను
ఖ్యాపనంచోపాయం కర్తవ్యభాగం త్వథమిథున
పరం ప్రాప్యమేవం ప్రసిద్ధమ్। స్వామిత్వం ప్రార్థ
నాంచ ప్రబలతరవిరోధిప్రహాణం దశైతాన్మన్తా
రం త్రాయతే చేత్యధిగతనిగమష్షట్పదోయద్వి
ఖణ్డః॥ ౫॥

అర్థము.—(ఈశ్లోకమందలిపదములచే వివరముగ ప్రతిపాదింపబడెను), త్రిత్వం - త్రివిధాకారము, నిత్యయోగం - నిత్యసంబంధము, సముదిత...జాతం-సముదిత-(ఆశ్రయించుటకు)తగియున్న, గుణజాతం - (వాత్సల్యము, జ్ఞానము, మొదలగు) గుణసమూహము, తనుభాగ్యపదంచ - దివ్యమంగళవిగ్రహ ప్రకాశనము, ఉపాయత్వ్ - ప్రాపకము, కర్తవ్యభాగం - (చేతనునిచే) చేయదగినదియగు అంశము, అథ - (ఈద్వయమంత్రమునందు త్రిఖండవాక్యార్థాని అనంతరము), మిథునపరం - మిథున - లక్ష్మీనారాయణరూపద్వంద్వము, పరం - ప్రధానముగాగలదియు, ఏవం-ఇట్లు, (అనగా! ఈలక్ష్మీనారాయణద్వంద్వమే ప్రధానముగాగలపదములు) ప్రవిష్టం-ప్రవేశించియున్నదైన, ప్రాప్యం- ఉద్దేశ్యము, స్వామిత్వం-శేషిత్వముగుటయు, ప్రార్థనాం-ప్రార్థించుటయు ప్రార్థనము, ప్రబల...హానిం - ప్రబలతరమై ప్రతిబంధకములైన, విరోధి-అహంకారము మమకారము అనువిరోధులు ... ప్రహాణం - సవాసనముగ నివృత్తియు, "అమ" ఏతాః - ఈ (పూర్వోక్తములైన), దశ - పదియర్థములను, మంత్రం - ఆ మంత్రరాజమును వానిని, ప్రాహ... - రమింపుమనుచున్నదద్వయమే, ఇతి - ఇట్లని, షట్పదీ - ఆరుపదములుగలదియు, ద్విఖండా - రెండుఖండములు గలదియునైన, అయం - ఈద్వయమంత్రము, అర్థ తత్త్వ... వదతి వేదములకు (అనుచున్నది). అనగా! ఆరుపదములును రెండుఖండములుగనుండు ఈద్వయమంత్రము, పూర్వోక్తములైన పదియర్థములుగలదిగా వేదములో శాకభాగంబగు కఠవల్ల్యాదులయందు ప్రతిపాదింపబడెనని అభిప్రాయము.

తా. వైకుంఠనాథుని గొప్పదగు ద్వయమంత్రము, శ్రీమ...న్నా, యణపదమందలి శ్రీమన్నారాయణుచే, చేతనుడు సర్వేశ్వరుని యాశ్రయించుటకు గుణకారధూతురాలు పిరాట్టిగను యాబ

రయుక్తః పురుషకారపూర్వకముగనే ఈశ్వరుని పొందవలయునని యును, మత్ అను ప్రత్యయముచే, ఇట్టి పురుషకారభూతులగు పిరాట్టి, యెల్లప్పుడును సర్వేశ్వరుని యెడబాయదనియును తెలుపు, బహువ్రీహి, ఈశ్వరవిషయముగ వ్యుత్పన్నంబగు నారాయణశబ్దముచే, చేతనుండాశ్రయించుటకు తగియున్న గుణములుకలవాడని యును చెప్పుచున్నది. ఆగుణములెవియనగా. ఆశ్రయణసౌకర్యాపాదకగుణములనియు ఆశ్రితకార్యాపాదకంబులనియును ఆశ్రయణసౌకర్యాపాదకములనగా! చేతనుండు ఆశ్రయించుటకు సుఖకరంబులగు గుణములు, అవియేవియనగా! వాత్సల్యము, స్వామిత్వము, సౌశీల్యము, సౌలభ్యము, అనునీనాలుగుగుణములు. ఇందు వాత్సల్యమనగా! దోషభోగ్యత్వము (దోషమునుగూడ భోగ్యముగ స్వీకరించుట) స్వామిత్వమనగా! తనకంటె ఇతరములైన యావత్పదార్థములందును స్వామ్యములెడి యభిమానము. సౌశీల్యమనగా! గొప్పవాడు, తనకంటెను తక్కువవారితో కలసిమెలసియుండుట. సౌలభ్యమనగా! సమస్తమనుజులకును గోచరుండగుట. ఆశ్రితకార్యాపాదకంబులనగా! ఆశ్రయించిన పిమ్మట వారికార్యములు చేయుటకు తగియున్న గుణంబులు అవియేవనగా! జ్ఞానము, శక్తి, పూర్తి, ప్రాప్తి యనునీనాలుగుణములు. అందు - జ్ఞానము, చేతనునికి పోఁగొట్టతగిన అనిష్టములను ఇవ్వఁదగిన ఇష్టములను తెలిసికొనుటకు తగినట్టిదియు, యెల్లప్పుడును సర్వమును సాక్షాత్కరించునదియునైన ఈశ్వరుని నిత్యజ్ఞానమనుట. శక్తియనగా! విశ్వసంహారియును చేతనుని నిత్యసూరులలో చేర్చుటకుసామర్థ్యంబైన యఘటితఘటనా సామర్థ్యము, పూర్తియనగా! పొందబడిన సమస్త ఇచ్ఛలుకలిగియుండుట, ప్రాప్తియనగా! నిరుపాధిక శేషిత్వరూపంబైన సంబంధము. ఇట్టి గుణములుగలవాడగుటను, చరణౌశబ్దముచే, ఆశ్రయించ దగినవాఁడు దివ్యమంగళవిగ్రహ

ముక్తోపగూఢిననాదినియు (ఇదటి [illegible] యను [illegible] పం.క్తు [illegible]) యూహ [illegible] ప్రాప్తి [illegible] వాత్సల్యమును [illegible] నియు, ప్రపత్త్యుపాయ [illegible] ప్రపన్నుల [illegible] కొరకు చేయుచు [illegible] మాత్ర ప్రాప్తికై [illegible] ప్రవృత్తి [illegible] యు (ఇం [illegible] మంచి [illegible] ము. [illegible] స్వామిని, శ్రీమతే [illegible], లక్ష్మీవిశిష్టుండైన ప్రాప్యుండు నియు. నారాయణాయ [illegible] మంచి [illegible] పదముచే, చేతనా చేతనములకు [illegible] యును [illegible] చతుర్థ్యర్థముచే, [illegible] కైంకర్య [illegible], [illegible] కాలముకు [illegible] ఆదేశముకు [illegible], [illegible] ములను [illegible] ప్రాప్య [illegible] యు. "నమః" యను పదముచేత, [illegible] ముఖ్యవిరోధులను, [illegible] యను [illegible] మమకారములు "న" [illegible].

ఏక [illegible] తియు, [illegible] మమకారములు [illegible] నిద్ర [illegible] చున్నవి. ఇవి [illegible] మమకారములు [illegible]. [illegible] శ్రీమన్నారాయణపదముల [illegible] విశదీకరించి [illegible] ఖండములు గలిగినదియును, శ్రీమన్నారాయణ [illegible] ౧. [illegible] ౨. ప్రపద్యే ౩. శ్రీమతే ౪. నారాయణాయ ౫. నమః ౬. యను ౬ పదములు గలిగినదియును [illegible] ఖండము [illegible] ము చెప్పినదని తాత్పర్యము.

వ్యా॥ ణీఞ్ ప్రాపణ ఇతి ధాతుః। నయతీతి నీః। తస్యాః ధాతోర్నేతృత్వం। పురుషకారత్వం। అయం శ్రీశబ్దార్థః॥

౧ (అకించినైక్యశరణాః కేచిద్భాగ్యాధికాః పునః । మత్ప
దాంభోరుహద్వంద్వం ప్రపద్య ప్రీతమానసాః । లక్ష్మీం
పురుషకారత్వేవృతవన్తో వరాననే) ఇత్యాది శమ్రాను
సంధేయం॥ నిత్యయోగం । నిత్యశ్చాసౌ యోగశ్చనిత్య
యోగః తంనిత్యయోగం నిత్యసంశ్లేషం అయంమతు
ప్రత్యయార్థః । ఈ (నిత్యైవైషా జగన్మాతా విష్ణోశ్శ్రీ
రనపాయినీ । మమసర్వాత్మభూతస్య నిత్యైవైషానపా
యినీ) ఇత్యాదిశమ్రానుసంధేయం॥సముచితగుణజాతం।
సమ్యగుచితాస్సముచితాః । ఆశ్రయణోచితా ఇత్యర్థః।
తేచతేగుణాశ్చ తేషాం జాతంసమూహం । ఆశ్రయణసౌ
కర్యాపాదకఆశ్రితకార్యాపాదక వాత్సల్య, స్వామిత్వ,

---

(౧) (ఉత్కృష్టమైన కార్యస్వరూపమైన రూపంబయిన సాధ
నముల) లేమియును క్రొత్తిదియు రక్షకముగలవారు కొందరును, (క్రిందచె
ప్పిన సాధన) పరతన్త్రమే సాధకులైనవారును, నాపాదపద్మద్వంద్వ
మును పొంది సంతోషముతోగూడి ఓ! శ్లాఘ్యమైన ముఖ్యంగం
దానా! పురుషకారభూతురాలుగ లక్ష్మిని వరించిరి. ఇవి మొదలగు
నవి లక్ష్మీ పురుషకార భూతురాలనుటకు సాధకములు.

(౨) జగన్మాతయగు నిత్యయోగ్యమైన ఈ శ్రీదేవి, విష్ణువు యెల్ల
ప్పటును కలిసియుండునది. సమస్త చేతనా చేతనములకును ఆత్మభూ
తుండైన నాకు ఈ (లక్ష్మీదేవి) నిత్యురాలును అనపాయినియు,
అనగా సర్వగతుండైన యీశ్వరునితో నిత్యసంబంధము గలదని
తాత్పర్యము. ఇత్యాదులు, నిత్యసంబంధముగలదనుటకు సాధనము
లుగ తెలుసుకొనవలయును.

సౌశీల్య, సౌలభ్య, జ్ఞాన, శక్తి, పూర్తి, ప్రాప్తి, గుణ సమూహమిత్యర్థః । అయం నారాయణ శబ్దార్థః । తత్ర వాత్సల్యం దోషభోగ్యత్వం । స్వామిత్వం స్వవ్యతిరిక్త వస్తుషుస్వకీయత్వాభిమానః । సౌశీల్యం మహతోమందైస్సహనీరన్ధ్ర సంశ్లేషస్వభావత్వం । సౌలభ్యం సకల మనుజనయనవిషయత్వం। ఏతేచత్వారోగుణాః ఆశ్రయణ సౌకర్యాపాదకాః॥ జ్ఞానం చేతనస్యనివర్తనీయానిష్ట, ప్రాపణీయఇష్ట పరిజ్ఞానోపయోగి సర్వదాసర్వవిషయాపరోక్షావభాసః । శక్తిఃనిత్యసంసారిణో నిత్యసూరిపరిషత్సంఘటనోపయోగ్యఘటిత ఘటనాసామర్థ్యం । పూర్తిఃఅవాప్తసమస్తకామత్వం। ప్రాప్తిఃనిరుపాధిక శేషిత్వరూప సంబంధః । శేషిత్వంనామస్వశేషభూతసమస్తవస్తువిహితాతిశయాధారత్వమితి తస్యస్వామిత్వాద్భేదః । ఏతేచత్వారోగుణాః ఆశ్రితకార్యాపాదకాః । తనుఖ్యాపనం తనోర్దివ్యమంగళవిగ్రహస్య ఖ్యాపనం ప్రకాశనంచ । చరణశబ్దస్తనూపలక్షకఇత్యర్థః ॥ అయంచరణశబ్దార్థః ఉపాయం ప్రాపకం । అయం శరణశబ్దార్థః ॥ 3 (ఉపాయో గృహరక్షిత్రోః శబ్దశ్శరణ మిత్యయం । వర్తతే

(3) శరణమను నీ శబ్దము, ఉపాయమునకును గృహమునకును రక్షకునికిని వర్తించు చున్నది" ప్రస్తుతము [illegible]

సాంప్రతంచైష ఉపాయార్థకవాచకః) ఇత్యాదికమత్రా నుసంధేయం । కర్తవ్యభాగస్తు । కర్తుంయోగ్యః కర్తవ్యః సవాసౌభాగశ్చేతం అధ్యవసాయాత్మక మధికారిచేతన కర్తవ్యాంశంచ । అయం ప్రపద్య ఇత్యస్యార్థః ॥ అథో త్తరఖండవ్యాఖ్యానారంభః । మిథునపరం మిథునంప రం ప్రధానంయస్యతస్మిన్మిథునపరం । లక్ష్మీనారాయణా ఖ్యద్వంద్వరూపమిత్యర్థః।అథవా-మిథునంచతత్పరంచే తికర్మధారయః । మిథునంలక్ష్మీనారాయణరూపం; పరం ప్రాప్యాంతరా దుత్కృష్టమిత్యర్థః । ఏవంమిథునపర త్వేనప్రసిద్ధం ॥ * (భవాంస్తుసహవైదేహ్యా గిరిసానుషు రంస్యతే । అహంసర్వంకరిష్యామి జాగ్రతస్స్వపతశ్చతే) ఇత్యాదిప్రమాణసిద్ధం।ప్రాప్యం ప్రాప్తుం యోగ్యం;గమ్యం అయముత్తరఖండస్థశ్రీమచ్ఛబ్దార్థః। స్వామిత్వం శేషిత్వం అయంనారాయణశబ్దార్థః। ప్రార్థనాం సర్వదేశసర్వకాల సర్వావస్థోచిత సకలవిధకైంకర్యాణికరవాణీత్యేవం రూ పాం కైంకర్యప్రార్థనాం అయంచతుర్థ్యర్థః॥ ప్రబలతర విరోధిప్రహాణం-అతిశయేనప్రబలా ప్రబలతరా। తౌచతౌవి రోధినౌచ ప్రబలతరవిరోధినౌ।అహంభోక్తామమాయం

యంబను అర్థమును చెప్పుచున్నది. ఇత్యాదిచోట శరణశబ్దముపా యార్థకంబనుటకు ప్రమాణములు.

* దీనికి అర్థము ౨౧. ఫు-౨౧. పంక్తిలో చూచేది.

భోగః ఇత్యేవంరూప అహంకారమమకారాత్మక మోక్షప్ర
తిబంధకవాసనానివృత్తించ । అయానమశ్శబ్దార్థః ॥ అత్ర
అవిద్యాకర్మవాసనారుచి ప్రకృతిసంబంధనివృత్తి రప్యర్థ
సిద్ధా । తయావినా ఉక్తాహంకారమమకార నివృత్తేర
సంభవాత్ । ఏతాః పూర్వోక్తాః షట్-దశసంఖ్యాకాః
అర్థాః । మంత్రమనుసంధాతారం- త్రాయతేచరక్ష
త్యేవఇతి-షట్పదః షట్పదానియస్యసతథోక్తః । అనేన
పూర్వఖండే శ్రీమన్నారాయణేత్యేతత్సంబుద్ధ్యంతం పృ
థక్పదమితిపక్షోనిరస్తః । తదానీంతనవ్యాఖ్యాప్రసం
గాత్ । ద్విఖండః ద్వౌఖండౌ అంశౌయస్యసః ద్విఖండః
ద్వివాక్యః । అనేనప్రణవంవినాపి మంత్రరత్నస్య వాక్య
ద్వయాత్మకత్వేన ద్వయత్వంసూచితం । అయంద్వయా
ఖ్యోమంత్రః । అధిగతనిగమః అధిగతః ప్రాప్తః నిగమో
వేదః యేనసః అధిగతనిగమః ॥ కఠవల్ల్యాద్యుపనిషత్ప్రతిపా
ద్య ఇత్యర్థః ॥ తథాచ ॥ కఠవల్ల్యాం శ్రూయతే ॥ ౮ (సత్యం
తద్ద్వయం ॥ సకృదుచ్చారోభవతీతి) ఏతద్ద్వయార్థస్వరూ
పం శ్వేతాశ్వతరే శ్రూయతే ॥ ౯ (యోబ్రహ్మాణం విదధాతి

(౮) ద్వయమంత్రము [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]

(మరియు) ఈ ద్వయార్థము శ్వేతాశ్వతరోపనిషత్తు నందును
చెప్పబడుచున్నది.

(౯) [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

పూర్వం యోవై వేదాంశ్చ ప్రహిణోతితస్మై । తంహి దేవమాత్మబుద్ధిప్రసాదం ముముక్షుర్వై శరణమహంప్ర పద్యే) ఇతి॥ (అత్రపాద్మే) బ్రహ్మాణం ప్రతిహరివచనం । ౬(మామేకంచ శ్రియాయుక్తం భక్తియుక్తో నరోత్తమః॥ ద్వయేన మంత్రరత్నేన మత్ప్రియేణ భజేత్సదా॥ అచిరా న్మత్ప్రసాదేన మల్లోకంచసగచ్ఛతి । దుర్వృత్తో వాసు వృత్తో వామూర్ఖః పండితఏవవా॥ లక్ష్మీశం మాం సురేశేశం ద్వయేనశరణంగతః । మల్లోకమచిరాల్లబ్ధ్వా మత్సాయు జ్యంసగచ్ఛతి॥ ఏవం మంత్రద్వయం బ్రహ్మన్ విష్ణులోకే మహాపురే । తస్మిన్నన్తఃపురేలక్ష్మ్యై మయాదత్తంసనా

వేదములు నుపదేశించెనో! అట్టి, దేవునకు ఆత్మయు బుద్ధియు ప్రసన్నతయునైన వానిని మోక్షమందిచ్ఛగలనేను శరణముగ బొందుచున్నాను అనియు.

(౬.) పద్మపురాణములో బ్రహ్మను గూర్చి విష్ణువు చెప్పుమాట, లక్ష్మితో గూడిన నన్నునొకనినే, భక్తితో గూడినవాడై మనుజుడు, నాకు ప్రియమైన ద్వయమను మంత్రరత్నముతో, భజనచేయువలయును. ఆలస్యములేక నాయనుగ్రహముచేత నాలోకమును వాడు బొందుచున్నాడు దుర్వర్తనగలవాడైనను మంచివర్తనగలవాడైనను మూర్ఖుడైనను పండితుడైనను, లక్ష్మికి భర్తయు దేవతలకు నాథుండునైన నన్ను ద్వయమంత్రముచే శరణాగతుడైయున్నవాడు నాలోకమును బహుత్వరకాలములో బొంది నాసాయుజ్యమును బొందుచున్నాడు.

ఓ బ్రహ్మా! పూర్వమందు, నిత్యంబైన ద్వయమంత్రము విష్ణులోకములోని మహాపట్టణమందు, అంతఃపురములో లక్ష్మి కొరకు

తనం॥ లక్ష్మ్యాలబ్ధం త్వయాచైవ మంత్రరత్నం ద్వయాం
విభో) ఇత్యాదివచన శతమంత్రాను సంధేయః॥ ౫॥

అవ॥ ఏవం మంత్రరత్నస్య పదార్థానుక్త్వా అధికవా ర్థానువాదపూర్వకం వాక్యార్థమాహ॥(ఈశానామితి)

అవ.— ఇట్లు మంత్రరత్నంబగు ద్వయమంత్రముయొక్క పదముల యర్థము తెలిపి పిదప పదార్థముల ననువదించుచు వాక్యార్థమును (ఈశానాం) అను శ్లోకము చేత చెప్పుచు న్నారు.

మూ॥ ఈశానాం జగతామధీశదయితాం నిత్యానపా
యాం శ్రియం సంశ్రిత్యాశ్రయణోచితాఖిలగుణ
స్యాంఘ్రీ హరేరాశ్రయే। ఇష్టోపాయతయా శ్రి
యా చ సహితాయాత్మేశ్వరాయార్థయే కర్తుం
దాస్యమశేష మప్రతిహతం నిత్యం త్వహం నిర్మ
మః॥ ౬॥

అర్థము.— జగతాం - లోకములకు, ఈశానాం - నియామకురాలును, అధీ...యితాం-అధీశ-సర్వేశ్వరునికి, దయితాం - ప్రియురాలును, నిత్యానపాయాం నిత్య-ఎల్లప్పుడు,అనపాయాం - (పతియగు శ్రీమన్నారాయణుని విశ్లేషరూపంబైన) అపాయమూ ధా

నాచేత నివ్వబడినది (అదెట్లన) లక్ష్మీచే లబ్ధమైనది (ఇద్వయము) నీచేత ను, మంత్రశ్రేష్ఠంబైన ద్వయమంత్రము పొందబడినది. ఇత్యా దుల ప్రతిపాద్యశాస్త్రప్రతిపాదిత మీమంత్రమునకు సాధనములు అనుసంధింపు కొనవలయును.

తము గలదియునైన (అనగా! యెల్లప్పుడును సర్వేశ్వరుని విడబాయనది యనుట), శ్రియా - (భగవంతునికి పట్టపు మహిషియైన) శ్రీదేవిని, సంశ్లిష్ట - దృఢముగ నాశ్రయించి, ఆశ్ర.....గుణస్య-ఆశ్రయణ-ముగ నటించుటకు, ఉచిత-తగియున్న, అఖిల-సమస్తములైన, గుణస్య - (క్రింద జెప్పిన ఆశ్రితవాత్సల్యాదికములును ఆశ్రయణసౌకర్యాపాదకములైన సౌలభ్యాది) గుణములుగల, హరేః - భక్తుల పాపములను పోగొట్టెడి భగవంతునియొక్క, అంఘ్రి-పాదములను, ఇష్టోపాయతయా-కోరబడిన (మోక్షరూపమైన) ఫలమునకు సాధనముగనట్టుల, ఆశ్రయె - పొందుచున్నాను, అధ్యవసించు చున్నానని యర్థము, ఇంతవరకును పూర్వఖండ ప్రతిపాదితమైన యర్థము. ప్రియాః - (శరణాగతికేయూకాలమందు పురుషకారభూతురాలగు) లక్ష్మితో, సహ-తాను-యెల్లప్పుడును చేరియుండు, ఆత్మేశ్వరాయ - సర్వశేషియగు నారాయణుని కొరకు, అహంతా-(సిద్ధోపాయనిష్ఠుండను సంసారి చేతనులకంటె విలక్షణుండనగు) నేను, నిర్మమః - అహంకార మమకారములు లేనివాడనగుచు, అప్రతిహతః-విఘ్నములేకుండునట్టుల, సర్వం - యెల్లప్పుడును, అశేషం - సమస్తమైన దాస్యం-కైంకర్యమును, కర్తుం-చేయుటకొరకు, అర్థయే-ప్రార్థించుచున్నాను. ఇది ద్వయము నందలి యుత్తరఖండమున కర్థము.

తా.— సర్వజగత్తులకు నియామకురాలును సర్వనాయకుండగు శ్రీమన్నారాయణునికి ప్రియురాలును ఒకప్పుడును వానివిడనాడకుండు నదియును, వానికి ప్రధాన మహిషియునగు లక్ష్మిని ముందుగ నాశ్రయించి ఆమెయొక్క పురుషకార పురస్సరముగ, సకల కల్యాణ గుణాకరుండును, ఆశ్రిత పాపహారుండునగు భగవంతునియొక్క శ్రీపాదములను (తిరువడిగళను) శరణముగ (మోక్షసాధనంబని) యెంచి నమ్ముచున్నాను. అట్టి శరణాగతి కాలమందు

మానేభగవతివాత్సల్యంచసూచితం॥ ౧ (అస్యేశానాజగ
తోవిష్ణుపత్నీ॥హ్రీశ్చతెలక్ష్మీశ్చపత్న్యౌ॥ఈశ్వరీగ్ంసర్వ
భూతానాం) ౨ (త్వంమాతాసర్వలోకానాం దేవదేవో
హరిఃపితా । త్వయై తద్విష్ణునా చాంబ జగద్వ్యాప్తం
చరాచరం) ఇత్యాదిక మంత్రానుసంధేయం । నిత్యాన
పాయాం।అపాయఃవిశ్లేషః నవిద్యతే అపాయోయస్యాస్సా
అనపాయా । నిత్యమనపాయా నిత్యానపాయాతాం
అథవా అపాయ స్యాభావో అనపాయః నిత్యం అనపా
యో యస్యాస్తాం నిత్యానపాయాం । నిత్యంసంశ్లిష్టామి
త్యర్థః । శ్రియం । శ్రిఞ్ సేవాయాం శృ శ్రవణే। శృహిం
సాయాం । శ్రిఞ్విస్తారే। ఇతిధాతుభ్యః పాఠాద్వ్యుత్పన్నః
శ్రీశబ్దః॥ తత్ర॥ శ్రిఞ్ సేవాయామితిధాతోః శ్రీయతేశ్రి
యతే ఇతి శ్రీ ఇతికర్మణి వ్యుత్పత్త్యాసాధురాశ్రితచేతనాశ్రయ
ణీయత్వోప యోగివాత్సల్యాదికముక్తం॥శ్రయతెభగవంతమితి
శ్రీఃఇతికర్తరివ్యుత్పత్త్యా స్వాతంత్ర్యభగవదావర్జన హేతు
భూతవాత్సల్యాదికముక్తం॥ శృశ్రవణేఇతిధాతోః శృణో

(౧) విష్ణుపత్నియు బట్టమహిషియైన (లక్ష్మీదేవి) ఈ జగత్తుకు నియామకురాలు. హ్రీః యనియు లక్ష్మియనియును నీకుపత్నులు. సమస్త భూతములకును ఈశ్వరియైన (లక్ష్మిని).

(౨) నీవుమాతవు, సర్వలోకములకును, దేవదేవుండైనవిష్ణువు తండ్రి,నీచేతను విష్ణువుచేతను ఈచరాచరరూపమైనజగత్తు వ్యాపింపబడినది. ఇతిలోకములకు నియామకురాలనుటకు ప్రమాణములు,

త్యాశ్రిత విజ్ఞాపనమితి శ్రీఃఇతి కర్తరివ్యుత్పత్త్యా స్వాశ్రిత విజ్ఞాప్యమానకార్యశ్రవణముక్తం॥ శ్రావయతివిముఖా హితమితి శ్రీఃఇతిణిచ్ ప్రత్యయాన్త గర్భశ్రుధాతోరేవ కర్తరివ్యుత్పత్త్యా విముఖచేతనానామపి హితోపదేష్టృత్వముక్తం ॥ శృణాతిహింసాయామితిధాతోః శృణాతిహినస్తి ఆశ్రితదోషానితి శ్రీఃఇతికర్తరివ్యుత్పత్త్యా ఆశ్రితదోషనివర్తకత్వముక్తం ॥ శ్రీఞ్ విస్తారఇతిధాతోః శ్రీణాతి విస్తారయతి గుణైః ఆశ్రితానితి శ్రీఃఇతి కర్తరివ్యుత్పత్త్యా ఆశ్రితగుణవర్ధకత్వముక్తమ్ । ఏవంషడ్వ్యుత్పన్నః శ్రీశబ్దఃలక్ష్మ్యాః ప్రథమాభిధానం ॥ అత్ర- *(శృణాతినిఖిలాన్దోషాన్ శ్రీణాతిచగుణైర్జగత్ । శ్రీయతేచాఖిలైర్నిత్యం శ్రయతేచపరంపదం ॥ శ్రయన్తీం శ్రీయమాణాంచ శృణ్వతీం శృణ్వతీమపి) ఇత్యాదికమత్రానుసంధేయమ్। ఏతాంస్పృహంశ్రియా భగవత్సన్నిధానమహిషీం । సంశ్రిత్య సమ్యగాశ్రిత్య మాతృత్వప్రయుక్త వాత్సల్యాతిశయాదవ్యవధానేన పురుషకారతయా శరణం ప్రపద్యేత్యర్థః । ఆశ్రయణే విశేషగుణస్య। ఆశ్రయణస్య-శరణవరణస్య, ఉచితాః అనుగుణాః అఖిలాఃసమస్తాః। గుణాఃవాత్సల్యాదయోయస్యతస్యాస్తస్యా । ఆశ్రయణ సౌకర్యాపాదకా

* ఈ శ్లోకార్థము ఈ శ్లోకవ్యాఖ్యానమునందలి శ్రీశబ్దార్థమునందలి [illegible] నగు శ్లోకము ప్రామాణికము.

శ్రిత కార్యాపాదక వాత్సల్య స్వామిత్వ సౌశీల్య సౌలభ్య జ్ఞానశక్తి పూర్తి ప్రాప్తిగుణశాలినః హరేః ఆశ్రితదురిత నివర్తకస్య భగవతః । అంఘ్రిచరణౌ । ఇష్టోపాయతయా ఇష్టస్య అభీష్టఫలస్య । ఉపాయతయా సాధనత్వేన। యద్వా ఇష్టశ్చాసౌ ఉపాయశ్చ తస్య భావస్తత్తా। తయా సుఖరూప సాధనత్వేన । ఆశ్రయే ప్రపద్యే । అధ్యవస్యామీత్యర్థః । అయం పూర్వఖండార్థః శ్రియాచలక్ష్మ్యాచ । శరణవరణ కాలే పురుషకారభూతయా లక్ష్మ్యా చేత్యర్థః । సహితాయ నిత్యసంశ్లిష్టాయ । ఆత్మనామీశ్వరః ఆత్మేశ్వరః । తస్మై ఆత్మేశ్వరాయ । సర్వశేషిణే నారాయణాయ । అహంతు స్వీకృతసిద్ధోపాయ స్సంసారివిలక్షణోహమ్ ॥ నిర్మమః- అహంభోక్తా మమాయంభోగః ఇత్యేవం రూపాహంకార మమకార రహితస్సన్। 3 (ఆత్మాత్మీయపదార్థేష్వ యా స్వాతంత్ర్యస్వత్వమతిః । సేనత్వేవసమీచీన బుద్ధ్యాసా ప్రతినివార్యతే) ఇత్యాదికమత్రానుసంధేయమ్ । నవిద్యతే శేషంయస్మిన్ తదశేషం సకలవిఘ్నం । ప్రతిహతం నభవ తీత్యప్రతిహతం నిర్విఘ్నం । సర్వదేశసర్వకాలోచితము

(3) ఆత్మయందును, ఆత్మీయపదార్థములందును, నాదుస్వాతంత్ర్యమైనది, నాది, యనుబుద్ధిగలదో! అజ్ఞానము, నాదుగాదు అను నయుక్తబుద్ధిచేతనే నివారింపబడుచున్నది. ఇది నిర్మమః యనుటకు సాధకవచనము.

తియావత్ । నిత్యం-సర్వావస్థోచితం । దాస్యం-దాసస్య కర్మకైంకర్యం । కర్తుమ్-ఆచరితుం। అర్థయే-ప్రార్థయే। అయముత్తరఖండార్థః॥ ౬॥

అవ॥ ఏవంమధ్యమరహస్యం మంత్రరత్నం వ్యాఖ్యాయ అథ-తద్వివరణభూతం శరణ్యరుచిపరిగృహీతం చరమశ్లోకంవ్యాచష్టే॥ (మత్ప్రాప్త్యర్థతయేతి)

అవ.-- ఇట్లు మంత్రరత్నమునకు వ్యాఖ్యాన మొసరించి పిమ్మట దాని వివరణరూపంబును శరణ్యుండగు సర్వేశ్వరునిచే బహుప్రీతితో బరిగ్రహింపబడినదియునైన చరమశ్లోకమున కర్థమును (మత్ప్రాప్త్యర్థతయా) యను శ్లోకముచేత నానతిచ్చుచున్నారు.

మూ॥మత్ప్రాప్త్యర్థతయా మయోక్తమఖిలంసన్త్యజ్య
ధర్మంపునః మామేకంమదవాప్తయేశరణమిత్యా
ర్తోఽవసాయంకురు। త్వామేవం వ్యవసాయయుక్త
మఖిలజ్ఞానాదిపూర్ణోహ్యహం మత్ప్రాప్తిప్రతి
బంధకైర్విరహితంకుర్యాంశుచం మాకృథాః॥౭॥

అర్థము.— మత్ప్రాప్త్యర్థతయా-నన్ను బొందుటకు సాధనముగ, మయా - (హితోపదేశము చేయుటకై ప్రవర్తించిన) నాచేత, ఉక్తం - ([illegible] అధ్యాయములందు విస్తారముగ) చెప్పంబడిన, అఖిలం - సమస్తమైన, ధర్మం - మోక్షరూపంబైన ఫలమునకు కారణంబగు) ధర్మమును (కర్మయోగము జ్ఞానయోగము అంగములుగగల భక్తియోగమనుట), సంత్యజ్య-బాగుగ (రుచి వాసనలతోగూడ) విడచి, (అనగా! యీ కర్మజ్ఞానాదు లందలి

యుపాయత్వ బుద్ధిని విడచియని యర్థము) వ్రజ - పొమ్ము, మాం ఏకం - (నేనుందాశ్రయించుటకు సౌకర్యమునుజేయు'' వాత్సల్య స్వామిత్వ, సౌశీల్యాది గుణములుగల) నన్నునే యుద్దేశించి, ఆర్తః - (సాధనాంతరము లన్నియు స్వరూప విరుద్ధములును చేయనలవి గానివియునని మిక్కిలి) ఖిన్నుండవైననీవు, మదవాప్తయే - నన్నును పొందుటకై, శరణం ఇతి - ఉపాయమని - అవసాయం - దృఢజ్ఞానమును, కురు - చేయుము.

ఇటుల నీశ్లోకమునందలి పూర్వార్థముచే, ప్రపన్నుండగువాని చేయుంటగిన దానిని ప్రతిపాదించెడి, చరమశ్లోకపూర్వార్ధమునకర్థము తెలిపెంది, ఇప్పుడు ఈశ్లోకమునందలి యుత్తరార్థముచే, సిద్ధోపాయ భూతుండును శరణ్యుండును నగు వానిచే చేయుందగిన దానిఁ ప్రతిపాదించునట్టి చరమశ్లోకమందలి యుత్తరార్థమును వివరింపుచున్నారు.

ఏవం - ఈ ప్రకారముగ, వ్యవసాయయుక్తం - అధ్యవసాయముగల, (త్వాం - అజ్ఞుండును అశక్తుండును అప్రాప్తుయునగు) నిన్నును, అఖిల...పూర్ణః - అఖిల-సమస్తమైన, జ్ఞానాది - జ్ఞాన శక్త్యాదులచే, పూర్ణోహి - పరిపూర్ణుండనని వేదాంతములందు ప్రసిద్ధుండనైన, అహం - నేను, మత్ప్రాప్తిప్రతిబంధకైః - మత్ప్రాప్తి-నన్ను పొందుటకు, ప్రతిబంధకైః - ప్రతిబంధకములైన యానాదికాలపుణ్యపాపముల చేతను, విరహితం - విముక్తునిగ, కుర్యాం - చేయఁగలను, శుచం - దుఃఖమును, మాకృథాః - చేయకుము, (దుఃఖింపకుము యనుట,) ఇట్లు శ్లోకార్థము.

అయితే: చరమశ్లోకమందలి పదముల శ్లోకముచే నెటుల నర్థముచెప్పంబడినదనగా! వ్రాయుచున్నాము ఇచ్చట అఖిలం యను పదము అచ్చటి సర్వం అను శబ్దార్థము-మత్ప్రాప్తి ప్రత్యర్థితయా, మహార్హం, ధర్మం, అను నీ మూడుపదములును'' అచ్చటి, ధర్మాన్ -

అనుపదమున కర్థము- సంత్యజ్య - అనునది, పరిత్యజ్య యను పదార్థము- మాం, ఏకం, అను శబ్దములు రెండును, అప్పటి మామేకం అను పదార్థము- ఇందు శరణం అనునది, యందలి శరణశబ్దార్థము- అవసాయం, కురు, అనుపదములు, అందలి వ్రజ అనుపదమునకర్థము- త్వామేవం వ్యవసాయయుక్తం అనుపదములచే, అందలి త్వా అను శబ్దార్థము చెప్పఁబడినది - అఖిలజ్ఞానాది పూర్ణోహ్యహం, అనునది యప్పటి అహం అనుపదమునకర్థము - మత్ప్రాప్తి ప్రతిబంధకైర్విరహితం కుర్యాం, యనునది యప్పటి సర్వపాపేభ్యో మోక్షయిష్యామి అను వాక్యార్థము - శుచంమాకృధాః అను వాక్యము, అచటి, మాశుచః యనువాక్యార్థము. ఇటులచరమశ్లోకార్థ మీశ్లోకముచే ప్రతిపాదింపబడినది. ఇంకయు కొన్ని పదములీ శ్లోకములో నున్నను యవి యన్నియును ఇచ్చుచు వ్రాయబడిన అర్థమునకే సాధనములని యెఱుంగవలయును.

తా.—ఈ శ్లోకములో, నింతకుక్రింద మోక్షసాధనముగ కొన్ని యుపాయములను అనగా కర్మజ్ఞానాదులను చెప్పగా నవిచాయవలవిగానివి స్వరూపవిరుద్ధములు అనితలచి దుఃఖితుండైన అర్జునుని గురించి యింతవఱకు చెప్పిన యుపాయములేనట్టుగ కృష్ణునిచే భగవద్గీతలలో చెప్పంబడినదిగనుక దీనికిచరమశ్లోకంబనిపేరు. దీనివెనుకటి గ్రంథములో కర్మజ్ఞాన భక్తియోగముల నుపదేశించగ వాటియందు దుష్కరత్వాదులను చింతించి మిక్కిలి ఖిన్నుండై దుఃఖించుచున్న యర్జునుని నిర్దుఃఖింపక, యాకర్మజ్ఞానాదులనువిడచి నన్నొకనే సర్వవిధోపాయముగ నిశ్చయించియుండుము, నేను, నన్నుబొందుటకు విరోధుల నన్నింటిని పోగొట్టి మోక్షము నొందించెదనని యీశ్లోకములో కృష్ణుండు చెప్పుచున్నాడు. అనగా! నన్నును పొందుటకు కారణముగ (మోక్షప్రాప్తికైయనుట) వెనుకటియధ్యాయములందు,

నీకు హితోపదేశము చేయఁదలంచిన నాచేత, నీమనః పరిశుద్ధిచేయు టకై విస్తారముగ కర్మజ్ఞానయోగము లంగములుగాఁగల భక్తియోగము ప్రతిపాదింపబడినది. ప్రస్తుతము నీవు యీభక్తియోగమందలి యుపాయాంతర్యబుద్ధిని యభిమానములతోడ విడిచి నన్నే యుద్దేశించి సర్వవిధములైనయుపాయము నేనేయని దృఢముగ నెంచుము. నేను కోపిని, ఇట్టినన్ను రక్షించుటకు సంబంధమేమి పరాశ్రయుండవను నీవు హీనులమైన మా కెట్లు లభ్యుండవు, బ్రాహ్మణులకు సగోచరుండవు గనుక నిన్నను మేమెటుల చేరెదము అని, నాయందలియతిశంక నొందకుము. నీవు నన్నే యాశ్రయించితివేని, నీయొక్క దోషములను నేనుభోగ్యముగ బరిగ్రహింతును, నీవు నాయొక్కసొత్తు, నీకును నాకును స్వస్వామిభావసంబంధము గలదు, తక్కినవారితోడ నెడతెగకకూడి యుండునట్టి సౌశీల్యమును గలవాడను గలను భక్తులకు వారికంటికిని గోచరుండగునట్టి సౌలభ్యగుణమును నాకు గలదు'' గాన నీయతిశంకలనువదలి ఇట్టిసులభుండను నన్నే యాశ్రయించవలయును. ఇట్టుల నన్నేశరణుండనగు నిన్ను నేనువిడిపింపగలను. నిన్నున్న రక్షించుకొనుటకు నీకు సామర్థ్యములేదు. యేమియునగా! నీవజ్ఞుండవు (నీవిహితపోషాయము నీకు తెలియదనుట) ''మకేయూ'' అశక్తుండవు, నీవప్రాప్తవు (అనగా! పొందుటకు యోగ్యుండవునీవు గాదనుట) గనుక నీరక్షణమునందు నీవు ప్రవర్తింపవలదు నేను నిన్ను విడిపించెదను'' నాకు, భక్తులయొక్క యనిష్టములను బోగొట్టుటకును నిష్టములనిచ్చుటకునుతగిన గుణములుగలవు. నేను సర్వజ్ఞుడను గనుక నీయిష్టానిష్టములను తెలిసికొను సామర్థ్యము గలదు. అట్టి అనిష్టములను బోగొట్టుటకుతగిన శక్తియును (అనగా! అఘటితఘటనా సామర్థ్యమును) గలదు. ఇష్టములనిచ్చుటకుతగిన, అవాప్త సమస్తకామత్వమును పూర్తిగలదు (అనగా! సకల వస్తుసం

పూర్ణుండవు నాచేతబొందబడనది యొకటియులేదు గాన నీయిష్టముల నిచ్చుటకు సమర్థుడవనుట) ఇటుల నీ యనిష్టముల బోగొట్టుటకును ఇష్టముల నొసగుటకును ప్రాప్తియును గుణము నాకుగలదు (అనగా! నీవు వాల్లభ్యమును నావాడైయుండుట) గాన నీయిష్టములను బూర్తిచేయుమనుట) ఇట్టి నేను నిన్నును వీటివలన విముక్తునిగ జేయుదుననగా! నన్నును బొందుటకు (అనగా! మోక్షము నొందుటకు) ప్రతిబంధకములైన సమస్త పాపములనుండియు. అప్రతిబంధక పాపములేవి యనగా! అవిద్య, కర్మ, వాసనా, రుచి, ప్రకృతిసంబంధములు'' వీటివలన వాస్తవ భేదములను, దేహాత్మాభిమానము, ఈ దేహాత్మాభిమాన ప్రయుక్తంబైన మమకారము, స్వాతంత్ర్యాభిమానము, ఈస్వాతంత్ర్యాభిమానసంబంధంబైన మమకారము, అను నివియు'' సంచితము, అనభ్యుపగత ప్రారబ్ధము, పుణ్య పాపములు, ఇవియ సంబడు పూర్వాఘములు'' పుణ్యపాపరూపంబగు ప్రామాదికోత్తరాఘములు అనగా! అనాది వాసనచే జేయంబడు తృణచ్ఛేదము, కండూయనము, ఇవి మొదలగునవియు'' మఱియు లోకాపవాద భయముచేగాని కరుణచేగాని కాలుష్యముచేగాని (ఉపాయ బుద్ధ్యా చేయు ప్రవృత్తియనుట) చేయంబడు పుణ్యపాపములు అను నివి యన్నియును మోక్ష ప్రతిబంధకములు ఇవియే సర్వపాపేభ్యః అనుచోట సర్వపాపశబ్దార్థము. ఇందు మొదట చెప్పంబడిన,

అవిద్య యనగా! { జ్ఞానముదయించకుండుట (అనగా తత్త్వ జ్ఞానము గలుగకుండుట), అన్యథా జ్ఞానము, విపరీత జ్ఞాన మనంబడు మూడువిధములుగ నుండు అజ్ఞానము.

కర్మయనగా! { పుణ్యపాపరూపంబుగ ద్వివిధమైనది. ఈకర్మ యొక్క వివర్యము ముందుచేయబడును.

వాసనయనగా! — చేయువలయువను జ్ఞానముతో చేయుటకు గారణంబగు సంస్కారవిశేషము. ఇది

అజ్ఞానవాసనయనియు, కర్మవాసనయనియు, ప్రకృతిసంబంధ వాసనయనియును మూడుప్రకారములుగ నుండును.

రుచియనగా! — స్వబుద్ధిపూర్వకముగ ప్రవర్తించుటకు కారణంబైన పూర్వకర్మతోటి సమానంబైన కర్మారంభమందలి యిచ్ఛ. ఇది విరుద్ధభేదముచే యనేక ప్రకారములుగ నుండును. విషయమనగా! ఇచ్ఛయించెడి ఆ యా వస్తువు. ఈ వస్తువులు అనేకములు గనుక వీరస్వరూపంబైన రుచియును అనేకవిధంబులనుట.

ప్రకృతి సంబంధమనగా! — మూల సూక్ష్మరూపంబైన అచిత్తత్త్వముతో సంబంధము. ఇదియు దేవ, మనుష్య, తిర్యక్ స్థావర భేదములచే నాల్గువిధములైయున్నది.

అయితే ఇంకొక శంకగలదు! సర్వపాప శబ్దమందు పుణ్యమునుగూడ నంతర్భావము చేయుందుకువాయని.

ఇందుకు సమాధానము, మోక్షమందిచ్ఛగలవానికి పాపమెట్లు ప్రతిబంధకమో అట్లుల పుణ్యంబును ప్రతిబంధకమే! ఏలనగా! పాపము నరకప్రాప్తికి కారణంబు పుణ్యము స్వర్గాదిప్రాప్తికి గారణంబుగాన యివిరెండును మోక్షమునకు ప్రతిబంధకములే గనుక పుణ్యముగూడపాపశబ్దముచే వేదాంతములందు వ్యవహరింపంబడుచున్నది ఇట్లు పుణ్యపాపరూపంబుచే "కర్మ" రెండువిధంబులైనను మఱియు పూర్వాఘము ఉత్తరాఘమను భేదంబుచే రెండువిధంబులు గనున్నది. అందు పూర్వాఘమనగా! అర్థపంచకజ్ఞాన ముదయించుటకుముందు చేయంబడిన పాపములు. ఉత్తరాఘమనగా! జ్ఞానముద

యించిన పిదప జేసిన పుణ్యపాపములు. అందు బూర్వాఘంబు, సంచితము ప్రారబ్ధము అని యిరుతెరంగులు అందు సంచితము నగా! ప్రబలమైన కర్మాన్తర ప్రతిబంధముచే అనుభవరూపంబైన ఫలమునకు రానికర్మ. ప్రారబ్ధమనగా! అనుభవమునకు ఉన్ముఖంబైన కర్మ, ఈ ప్రారబ్ధమును, అభ్యుపగత ప్రారబ్ధంబనియు అనభ్యుపగత ప్రారబ్ధంబనియు నిరుతెఱంగులు. అందు, అభ్యుపగతము నగా! యిప్పుడున్న దేహముచేతనే అనుభవింపదగిన కర్మ. అనభ్యుపగతమనగా! రాబోవు దేహములచే ననుభవింపదగినదియై ఫలము నిచ్చుటకున్ముఖంబైన కర్మ. (యింకను) ఉత్తరాఘంబును, ప్రామాదికోత్తరాఘంబనియు బుద్ధిపూర్వకోత్తరాఘంబనియునిరుతెఱంగులు. అందుప్రామాదికోత్తరాఘము, జ్ఞానికిసంబంధించదు బుద్ధిపూర్వకోత్తరాఘము ప్రాయశ్చిత్తముచే నశించును. ఈప్రాయశ్చిత్తముజేయు కొననిచో అప్పుడది యనుభవము చేతను నశించును.

మఱియునిందు "భక్తియోగ (సాధనాంతర) నిష్ఠుడైన ముముక్షువునకు, అభ్యుపగతము అనభ్యుపగతమునంబడు, సమస్త ప్రారబ్ధమును, ప్రాయశ్చిత్తముచే పోగొట్టబడని, బుద్ధిపూర్వకంబైన ఉత్తరాఘమున్ను అనుభవించే తీరవలయును. మిగిలిన సంచితము భక్తిరూపంబగు జ్ఞానముచే నశించును. ప్రామాదికంబైన యుత్తరాఘము అంటదు. ఈచెప్పినదంతయు, భక్తియోగ నిష్ఠుని విషయము. ఇక ప్రపన్నవిషయము-దృప్తులనియు ఆర్తులనియును, ప్రపన్నాధికారు లిద్దరు, అందు దృప్తుడు, వర్తమాన శరీర నాశానంతరమున మోక్షమునిచ్ఛయించువాడు. ఆర్తుడు తక్షణమే దేహవియోగమును గోరి మోక్షమునపేక్షించువాడు. అందుదృప్తునకు,అభ్యుపగతప్రారబ్ధము, ప్రాయశ్చిత్తముచేతునంబడని బుద్ధిపూర్వకంబైన యుత్తరాఘమున్ను, అనుభవించియే తీరవలయును. ఆర్తప్రపన్నునికి అనగా!

(ఉపాయోపేయములు అసత్యోపాయంబులని యధ్యవసించి మోక్షా ర్థమై స్మరించువాడనుట) సర్వము అనగా! సంచితము, ఉభయవిధ ప్రారబ్ధము మొదలగునవి యన్నియును నశించును. ఈయధికారి, ప్రాపనమువయించిన పిదప దేహమును ధరించడుగాన వీనికి ఉత్తరా ఘము లేదు. గనుక ఇట్టి యాగామ్యాగ్యపాపములవల్లనుండియు విము క్తునిగజేసి నిను మోక్షమునిచ్చెదను గనుక దుఃఖింపకుము యని అర్జునునిగూర్చి శ్రీకృష్ణునిచే చెప్పబడినదిగను నిదిశ్లోకాయమని తాత్పర్యము.

ఈశ్లోకమునందు భగవదేక పారతంత్ర్య స్వరూపమునకు విరు ద్ధములైన సాధ్యసాధనాంతరంబులను కర్మజ్ఞానభక్తులను విడువుమని చెప్పుటవలనను స్వరూపానురూపంబును నిరపాయంబునగు సిద్ధసా ధనరూపంబైన యీ ప్రపత్తిని స్వీకరించుటవలనను, దుఃఖమునకు కారణములేనందున శోకింపవలదని ముఖ్యతాత్పర్యము.

ఇందొక శంకగలదు అదియేదనగా! నాచేతను వెనుకటి అధ్యాయములలో చెప్పంబడిన భక్తియోగము విడిచిపెట్టవల యునదియున్నది - భక్తియోగమనగా! స్వాశ్రమోచితకర్మాను ష్ఠానముగదా! ఈభక్తియోగము విడువుమన్నచో స్వాశ్రమోచిత కర్మానుష్ఠానరూపంబైన సంధ్యావందనాదులను విడువవలసినదని చెప్పినట్లు గనుక, సంధ్యావందనాదికర్మలను త్యజించవలసినదే నాయని. ఇచ్చోట కొందఱు ప్రపన్నునికి సంధ్యావందనా దులనుష్ఠింపనక్కరలేదని చెప్పుదురు, అదిగాదు ప్రపన్నుడైనను తాను భగవదాజ్ఞారూపంబగు కర్మలను, మనమాచరించకున్నచో లోకులను ఆచరించక చెడిపోదురనిగాని ఆజ్ఞాకైంకర్యమనిగాని అనుష్ఠింపవలెననిదే సిద్ధాంతము. అయితేయిప్పుడీ యుపరిత్యజ్య అనుత్యాగవిధి, (సవిశేషపరిత్యాగనిషేధ వివేచనముపసంగ్రాహకః

పరివిశేష్యార్థః) అనువ్యాయముచొప్పున, స్వర్గముగలవాడు నశిం చినాడన్నచో, స్వర్గవిశిష్టుండగుచేతనుని వినాశమసంభవముగనుక, ఆత్మను, అచేతనునిస్వర్గానుభవమంటాట్లు అన్వయించునో అటు లనే సన్నుచేయుటకై యుపాయముగ నాచేత చెప్పంబడిన ధర్మమును విడిచిపెట్టవలయుననుచోటను చెప్పంబడిన త్యాగవిధానమున్నూ భక్తియోగమందలియుపాయత్వజ్ఞానమందన్వయించునుగాన కర్మలకు స్వరూపతః త్యాగమిచ్చట అభిమతంబుగాదు. మఱియు వాటియం దుపాయత్వబుద్ధిని వదలవలయునని తాత్పర్యము. లేకున్నచో సర్వ ధర్మసాంకర్యము ప్రసంగించును. గనుక కైంకర్యరూపంబగు స్వాశ్ర మోచిత కర్మానుష్ఠానములను యథాశక్తిచేతనుండనుష్ఠించవలసినదే యనితాత్పర్యము. (పరిశేషనః అనువ్యాయమునకర్థము) విశేషణము తోగూడినవస్తువునకు చెప్పంబడినవిధిగాని నిషేధముగాని విశేష్య మందన్వయింపుటకు బాధగలిగినచో విశేషణమందుమాత్రము పర్య వసించును.

వ్యా॥ మమప్రాప్తిర్మత్ప్రాప్తిః అర్థః ప్రయోజనం యస్యసతథోక్తః తస్యభావస్తత్తా తయామత్ప్రాప్త్యర్థ తయా। మత్ప్రాప్తిసాధనత్వేన। మయాహితోపదేశే ప్రవృత్తేనమయా। ఉక్తంభవన్మానసపరీక్షార్థం పూర్వా ధ్యాయేషుబహుశః ప్రతిపాదితం।అఖిలంసమస్తంధర్మం మోక్షఫలసాధనం। కర్మయోగజ్ఞానయోగాంగకంభక్తి యోగమిత్యర్థః। అత్రఅఖిలమితిసర్వశబ్దార్థః। మత్ప్రా ప్త్యర్థతయామయోక్తమితి ధర్మశబ్దార్థః। సంత్యజ్యాస మ్యక్త్యక్త్వా రుచివాసనాభిస్సహఅపునః ప్రసంగంవిహా యేత్యర్థః। అయంపరిత్యజ్యేత్యస్యార్థః। అత్రమత్ప్రా

త్త్యర్థతయా మయోక్తమఖిలం ధర్మం సంత్యజ్యేతి విశిష్ట విషయతయా ప్రతీయమానోపి త్యాగవిధిః, సవిశేషణేహీతి న్యాయేన స్వర్గేధ్వస్త్త ఇత్యాదివద్విశేషణభూత భగవత్ప్రాప్త్యుపాయత్వాకారత్యాగపర్యవస్యతి । కైంకర్యరూపతయా స్వయంప్రయోజనత్వేన క్రియమాణానాం తేషాం త్యాగాయోగాత్ ।అన్యథా సర్వసంకరప్రసంగాత్ । అతః కైంకర్యత్వేన కర్మాదికం యథా శక్త్యనుష్ఠేయం న తు సాధనత్వేనేతి తత్త్వవిదాముద్ఘోషః । పునర్మామేకం ॥ అయమేకశబ్దో * (మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాంతరంతి తే) ఇత్యాది స్థానప్రమాణేన అవధారణార్థకః। ప్రతీతిశేషః । మామేకం ప్రతి। ఆశ్రయణసౌకర్యాపాదక వాత్సల్యస్వామిత్వ సౌశీల్యసౌలభ్యగుణశాలినం మామేవోద్దిశ్య। అయం మామేకమితి పదద్వయార్థః। అత్రః సాధనాంతరాణాం స్వరూపవిరుద్ధత్వ దుష్కరత్వాదినా అత్యంతమనన్యత్వం । మదవాప్తయే మత్ప్రాప్తయే శరణమితి అహమేవోపాయ ఇతి। అవసాయమధ్యవసాయం కురు । అత్ర శరణమితి శరణశబ్దార్థః। అవసాయమితి వ్రజేత్యత్ర ప్రకృత్యర్థః । కుర్వితి ప్రత్యయార్థః। ఏవమధికారికృత్య ప్రతిపాదకం పూర్వార్ధం వ్యాఖ్యాయ సిద్ధోపాయ భూత శరణ్యకృత్య ప్రతిపాదకముత్తరార్ధం వ్యాచష్టే। త్వామి

* ౨౦ పు - ౧౫ పఙ్క్తిలో చూడుడి.

త్యాది। ఏవంఅనేనప్రకారేణ । వ్యవసాయయుక్తం అధ్యవసాయవిశిష్టం। త్వాంఅజ్ఞం అశక్తం అప్రాప్తం భవంతం।అయంత్వాఇత్యస్యార్థః। జ్ఞానమాదిర్యేషాంతే జ్ఞానాదయఃఅఖిలైః జ్ఞానాదిభిఃపూర్ణః।సమగ్రోహ్యాహం।ఆశ్రితకార్యాపాదకజ్ఞానశక్తిపూర్తిప్రాప్తిగుణశాలిత్వేనవేదాన్తప్రసిద్ధోహమిత్యర్థః । అయంఅహంశబ్దార్థః। మత్ప్రాప్తిప్రతిబంధకైః । మమప్రాప్తిః మత్ప్రాప్తిః । తస్యాః ప్రతిబంధకైః మదవాప్తివిరోధిభిః । అవిద్యాకర్మవాసనారుచిప్రకృతిసంబద్ధైః తదవాన్తరభేదైః దేహాత్మాభిమానతదనుబంధిరూపమమకారస్వాతన్త్ర్యాభిమానతదనుబంధిమమకారైః సంచితానభ్యుపగతప్రారబ్ధ పుణ్యపాపరూపపూర్వాఘైః పుణ్యపాపరూప ప్రమాదికోత్తరాఘైః అనాదివాసనాకృత తృణచ్ఛేదకంతూ యనాదిభిః లోకాపవాదభీత్యాకరుణయా కాలుష్యేణచ క్రియమాణైః పుణ్యపాపైశ్చ । అయంసర్వపాపేభ్య ఇత్యస్యార్థః । అత్రఅవిద్యానామ,జ్ఞానానుదయాన్యథాజ్ఞాన విపరీతజ్ఞానరూపేణ త్రివిధమజ్ఞానం । పుణ్యపాపరూపేణద్వివిధంకర్మ। అస్యప్రపంచోనుపదమేవవక్ష్యతే అబుద్ధిపూర్వకప్రవృత్తిహేతుసంస్కారవిశేషోవాసనా। సాచఅజ్ఞాన వాసనా కర్మవాసనా ప్రకృతి సంబంధవాసనాచేతి త్రిప్రకారా । బుద్ధిపూర్వకప్రవృత్తిహేతు సజాతీయకర్మారంభేచ్ఛారుచిః ।

సాచవిషయభేదాద్బహుప్రకారా। ప్రకృతిసంబన్ధః స్థూలసూక్ష్మరూపాచిత్సంబన్ధః। సచదేవమనుష్య దేహాదిభేదేనబహువిధః। అత్రేదంతత్వం। ముముక్షోఃపాపవత్పుణ్యస్యాపి మోక్షవిరోధిత్వా విశేషాత్తదపిపాపశబ్దవాచ్యం।౧(తదావిద్వాన్ పుణ్యపాపేవిధూయ నిరంజనః పరమంసామ్యముపైతి। సఆగచ్ఛతివిరజాంనదీం తత్సుకృతదుష్కృతేవిధూనతే। యథేషీకాతూలమగ్నౌప్రోతం ప్రదూయేత। ఏవంహాస్యసర్వేపాప్మానః ప్రదూయన్తే। యథాపుష్కరపలాశఆపోనశ్లిష్యంతే। ఏవమేవం విదిపాపం కర్మనశ్లిష్యతే)। ఇత్యాదిశ్రుతేః। ఏవంపుణ్యపాపరూపం ద్వివిధమపికర్మ పూర్వాఘోత్తరాఘభేదేన ద్వివిధం। జ్ఞానోత్పత్తేఃపూర్వంకృతంపూర్వాఘం। జ్ఞానో

---

(౧) అప్పుడు బ్రహ్మజ్ఞాని, పుణ్యమునున్ను పాపమునున్ను దులిపివేసి కర్మబంధము లేనివాడగుచు పరమసామ్యమును (అనగా! సర్వేశ్వరునితో సమానుడగుటను) పొందుచున్నాడు. ఆముక్తపురుషుడు, విరజానదినిగూర్చి వచ్చుచున్నాడు. ఆ సుకృతము దుష్కృతము అనబడు ఈ రెంటినిన్ని దులిపివేయుచున్నాడు యెట్లుల జమ్మిదూది అగ్నియందు అంతయు దహించునో, యిట్లు ఈ ముక్తుని సర్వపాపములున్ను తగలపెట్టబడుచున్నవి.

యెట్లు తామరాకుయందు ఉదకము అంటదో యిట్లు బ్రహ్మవేత్తయందు, పాపకర్మ అంటదు. (ఇత్యాదిశ్రుతులు) ముక్తునికి పుణ్యపాపములు రెండును ప్రతిబంధకములనుటకు ప్రమాణములు.

త్పత్త్యనంతరంకృతంఉత్తరాఘం । పూర్వాఘంచద్వివిధం । సంచితప్రారబ్ధభేదాత్ । సంచితం, ప్రబలకర్మాంతరప్రతిబంధకవశేనఫలాऽనున్ముఖంకర్మ।ప్రారబ్ధం,ఫలప్రదానోన్ముఖంకర్మ । తచ్చద్వివిధం।అభ్యుపగతాऽనభ్యుపగతభేదాత్ । అభ్యుపగతంఏతద్దేహానుభావ్యం।అనభ్యుపగతందేహాంతరానుభావ్యం। ఫలప్రదానోన్ముఖం। ఉత్తరాఘంచద్వివిధం । ప్రామాదికబుద్ధిపూర్వకభేదాత్ । ప్రామాదికోత్తరాఘస్యఅశ్లేషః। బుద్ధిపూర్వకోత్తరాఘస్య ప్రాయశ్చిత్తేన వినాశః। తదకరణేఅనుభవేనవినాశః। ఏవంచ సతిముముక్షోస్సాధనాంతరనిష్ఠస్యకృత్స్నమపిప్రారబ్ధంఅకృతప్రాయశ్చిత్తంబుద్ధిపూర్వోత్తరాఘంచ అనుభవైకవినాశ్యం।విద్యయాసంచితస్యనాశః।ప్రామాదికోత్తరాఘస్యాऽశ్లేషః । (2)(తస్యతావదేవచిరంయావన్నవిమోక్ష్యే అథసంపత్స్యే)ఇతిశ్రుతేః (3)(తదధిగమఉత్తరపూర్వా

(2) శ్రు॥ అ, ఉపాసకునకు, (లేక) దృప్తప్రపన్ననికి, (లేక) ఆర్తప్రపన్ననికిని, అభ్యుపగత అనభ్యుపగత రూపంబగు ప్రారబ్ధములును గూ ప్రాయశ్చిత్తముచే నివర్తిచేయబడని బుద్ధిపూర్వక ఉత్తరాఘములున్నూ యెంతవరకు అనుభవింపబడవో,, అభ్యుపగత ప్రారబ్ధమున్ను ప్రాయశ్చిత్తముచేయంబడని బుద్ధిపూర్వకంబైన యుత్తరాఘమును అనుభవింపబడవో,, ఆర్తి (అనగా దివ్యమానశరీరమందవలె) యుంటివరకునుబడ్డవో! అంతవరకు మోక్షమునుపొందడు. తరువాత బ్రహ్మము పొందుచున్నాడు.

(3) (సూ॥ అథ ఉక్తిగాని, లేక ప్రపత్తిగాని, పొందబడినచో ఉత్తరాఘమును నశించును. పూర్వాఘముసంబంధించదు అట్లుశ్రుతి

ఘయోఃఅశ్లేషవినాశౌతద్వ్యపదేశాత్)౪(అనారబ్ధకార్యేఏవతుపూర్వేతదవధేః)౫(ఇతరస్యాప్యేవమసంశ్లేషః పాతేతు)౬(భోగేనత్వితరేక్షపయిత్వాఽథసంపద్యతే)ఇత్యాదిసూత్రకారవచనాచ్చ॥దృష్టప్రపన్నస్యతు అభ్యుపగతప్రారబ్ధంఅకృతప్రాయశ్చిత్తంబుద్ధిపూర్వోత్తరాఘంచ అనుభవైకవినాశ్యం।ఉపాయమహిమ్నా సంచితాఽనభ్యుపగతప్రారబ్ధయోర్వినాశః। ప్రామాదికోత్తరాఘస్యాఽశ్లే

కలన. అనగా ఉపాసకునికి, సంచితము నశించుననియు అబుద్ధిపూర్వకంబైనయుత్తరాఘము సంబంధించదనియు, దృష్టప్రపన్నునికి, సంచితము అనభ్యుపగత ప్రారబ్ధమున్ను నశించుననియు, అబుద్ధిపూర్వకంబైన యుత్తరాఘము సంబంధించదనియు, దృష్టప్రపన్నునికి సమస్తపూర్వాఘము నశించుననియు సర్వవిధోత్తరాఘమును సంబంధించదనియును తాత్పర్యము.

(౪) శరీరపాతమువరకు యుండునని శ్రుతిచెప్పుటచేత. పూర్వమందు చేయఁబడిన పుణ్యపాపములు రెండున్ను వాటివాటిఫలము నిచ్చియే నశించును.

(౫) పుణ్యకర్మకునకుఁగూడ ఇటులనే శరీరావసానమందు సంబంధించక పోవుటగలదు.

(౬) (ఉపాసకుడు) (దృష్టప్రపన్నుండును) అనుభవముచేతనే ఇతరములైన పుణ్యపాపరూపంబులైన కర్మలను అనగా! క్రమముగ అభ్యుపగతా అనభ్యుపగత ప్రారబ్ధములనును) అభ్యుపగతప్రారబ్ధమును అనుభవముచే నశింపఁజేసి పిమ్మట బ్రహ్మను పొందుచున్నాడు అని తాత్పర్యము.

షః। ఆర్తప్రపన్నస్యతు సర్వంఉపాయవినాశ్యంనాస్త్యత్ర
రాఘమస్తి। ౭(ఆర్తానామాశు ఫలదాసకృదేవకృతాహ్య
సౌ । దృప్తానామపిజంతూనాం దేహాంతరనివారిణీ॥) ౮
(ప్రారబ్ధేతరపూర్వపాప మఖిలం ప్రామాదికంచోత్తరం
న్యాసేనక్షపయన్ అనభ్యుపగత ప్రారబ్ధఖణ్డంచనః। ధీపూ
ర్వోత్తరపాప్మనానుశసనాత్ జాతేపి తన్నిష్కృతేః కాటి
ల్యేసతిశిక్షయాప్యనఘయన్ క్రోడీకరోతి ప్రభుః) ఇత్యా
దికమత్రానుసంధేయం । విరహితం-ఏతాదృశప్రతిబంధ
కైర్విముక్తం। అయంమోక్షశబ్దార్థః।కుర్యాంకరిష్యామి।
అయంణిచ్ ప్రత్యయసహితల్యుడర్థః । శుచంశోకం । మా
కృథాః-మాకార్షీః । శుచమితిప్రకృత్యర్థః। కృథాః

---

(౭) ఈప్రపత్తి ఒకపర్యాయము చేయఁబడినదై ఆర్తప్రప న్నునికి తక్షణము ఫలము నిచ్చుచున్నది దృప్తునకు వర్తమాన శరీ రావసానమున మోక్షము నిచ్చుచున్నది.

(౮) సంచిత ప్రారబ్ధ రూపంబగు పూర్వాఘము నంతయు అబుద్ధిపూర్వకంబైనయుత్తరాఘమునున్ను దేహాన్తరముచేతననుభవింప దగిన ప్రారబ్ధమునున్ను, బుద్ధిపూర్వకంబైన యుత్తరాఘ మీప్రప న్నునికి గలుగదు గల్గినను దానికి ప్రాయశ్చిత్తము చెప్పంబడినది అట్లు ప్రాయశ్చిత్తముచాయక పోయినను అనుభవింపచేసి దానినిన్ని నశింపఁజేసియు, (ఈదృప్తప్రపన్నులమగు) మనను పాపరహితులనుగ జేసి మనను జేర్చుకొనుచున్నాడు. ఇత్యాద్యులుక్రమముగ ఆయాయధి కారికనుగుణముగ సర్వపాపములను నశింపఁజేసి మోక్షమునిచ్చు చున్నాడనుటకు ప్రమాణములు.

ఇతి ప్రత్యయార్థః। స్వరూపవిరుద్ధ సోపాయ సాధ్యోపాయాన్తరాణాం త్యాగవచనాత్ స్వరూపానురూప నిరపాయ సిద్ధసాధనస్వీకారవచనాచ్చ శోకనిమిత్తాభావాత్ శోకో న కార్యః ఇతి భావః। *(ప్రతిబంధకనివృత్తిపూర్వక భగవత్ప్రాప్తేః ఫలత్వేన అత్ర తయోరుభయోరేవ కీర్తనస్య త్వేపి మామేవైష్యసీతి పూర్వోదిత ఫలానుషంగాత్ ప్రతిబంధకనివృత్తిరేవ ప్రాధాన్యేనోక్తా ఇతి వేదితవ్యం॥ అథవా॥ సకలప్రతిబంధక నివృత్తౌ సత్యాం స్వరూపానుబంధినీ భగవత్ప్రాప్తిః స్వత ఏవ భవతీత్యభిప్రాయేణ తన్నివృత్తిమాత్రం అత్రోక్తమితి జ్ఞేయమ్॥) ౭॥

అవ॥ అథ శోకనిమిత్తం తన్నివృత్తి ప్రకారం చ దర్శయన్ స్వస్య యావచ్ఛరీరపాతం నిర్భరత్వానుసంధానం ఉపపాదయన్ నిగమయతి॥ (నిశ్చిత్యేతి)

---

*ప్రతిబంధకనివృత్తిని ముందుగ జెప్పి దానివలన కలుగు ఫలంబగు భగవత్ప్రాప్తి జెప్పందగినదగుటచే, ఇచ్చోటను ఆరీతిగ నా రెండును జెప్పదగినదైనను, (నన్ను బొందితివేని నీపాపములఁ బాపెదనని) ముందర నన్నుబొందుటయగు ఫలమును జెప్పి దానికి హేతుభూతమైన పాపముల నివృత్తిని పిదప జెప్పుటచే, ఈశ్లోకములో ప్రతిబంధక నివృత్తిమాత్రమే ప్రధానముగ జెప్పంబడినదని తెలియవలయును. (లేక) భగవత్ప్రాప్తికి ప్రతిబంధకములైన సర్వపాపములును నివర్తించినచో చేతనస్వరూపానుగుణంబైన భగవత్ప్రాప్తి తనంతటనే కలుగునని. ఇచ్చోట, ప్రతిబంధకనివృత్తిమాత్రమే జెప్పంబడినదియని గాని యుండవలయును. ఇది తాత్పర్యములో గానరానందున యిచ్చోట వ్రాయబడినది.

అవ.— పిమ్మట శోకమునకు కారణంబును తన్నివృత్తిప్రకారంబును జెప్పుచు, తన (జీవు) యొక్క నిర్భరత్వానుసంధానమును అనతిచ్చుచు (అనగా జీవుడు సర్వేశ్వరునే సర్వవిధఉపాయోపేయములుగ నమ్మిన దరువాత, నేను నీతిరువడిని యాశ్రయించినాను గనుక నాకేమియు కొరతలేదు నా భారమంతయు నీదే నేను నిర్భరుడను అని జీవుడు, తన శరీరమందు నంతవరకును అనుసంధించువిధమును జెప్పుచు) ఈగ్రంథమును ముగించుచున్నారు. (నిశ్చిత్య) అను శ్లోకముచేత.

మూ॥ నిశ్చిత్య త్వదధీనతాం మయిసదా కర్మాద్యుపా
యాన్ హరే కర్తుంత్యక్తుంఅపి ప్రపత్తుంఅనలంసీ
దామి దుఃఖాకులః। ఏతత్ జ్ఞానముపేయుషోమమ
పునస్సర్వాపరాధక్షయం కర్తాసీతిదృఢోస్మితేతు
చరమంవాక్యంస్మరన్ సారథేః॥

అన్వ.— హేహరే - ఆశ్రితుల పాపములను బోగొట్టునట్టి వాడా! మయి - నాయందు, సదా - యెల్లప్పుడును, త్వదధీనతాం - నీయందధీనండైన, నాయొక్క స్వరూపస్థితి ప్రవృత్తులను గలిగియుండుటను (నీకుపరతంత్రుడనై యుండుటనుట), నిశ్చిత్య-నిర్ణయించి, (నిశ్చయముగ తెలుసుకొని) కర్మాద్యుపాయాన్ - కర్మ మొదలగు (మోక్ష) సాధనములను (కర్మయోగజ్ఞానయోగభక్తియోగములను), కర్తుం-చేయుటకును, త్యక్తుం-(అకిఞ్చనులను) విడుచుటకును, ప్రపత్తుం-నీవేయుపాయోపేయములని దృఢముగ నధ్యవసించి యుండుటకును, అనలం-సమర్థుడను గాను, (గనుక) దుఃఖాకులః-శోకపూరితుండనై, సీదామి-(నేను) కృశించుచున్నాడను, (ఇట్లు దుఃఖకారణంబును జెప్పి పిమ్మట తన్నివృత్తికి కారణమును జెప్పుచున్నారు) సారథేః-(వా

త్సల్యగుణముచే అర్జునునికి)సారథివైన, తే-(ఆప్తతముండవైన) నీయొక్క,చరమం-(భగవద్గీతలలో) తుదనుండు, వాక్యం-వాక్యమందలి అర్థమును, (సర్వధర్మాన్పరిత్యజ్య అను చరమశ్లోకార్థము ననుట) స్మరన్ - అనుసంధించు కొనుచు, (ఆయనుసంధానము వలననే) పునః - తిరిగీ, ఏతత్-ఈ (వెనుకటి అర్థశ్లోకములో చెప్పఁబడిన), జ్ఞానం-భగవంతుడొక్కడే సర్వవిధోపాయంబను సుదృఢనిశ్చయ జ్ఞానమును, ఉపేయుషః- (నీయనుగ్రహమ్ముకల్లనే) పొందియున్న, మమ - (అజ్ఞుండను అశక్తుండను అప్రాప్తయునైన) నాయొక్క, సర్వాపరాధక్షయం —(క్రిందచెప్పంబడిన, అవిద్యాకర్మవాసనాది) యావత్పాపపుణ్యములయొక్క నాశమును, కర్తాసి - చేయగలవు, ఇతి-ఇట్లని, ధృఢోస్మి - స్థిరుండనైయున్నాను, దుఃఖము నివర్తించుటచే నిర్భరుండనగుచున్నానని యర్థము.

తా.— నిన్ను ఆశ్రయించిన వారల సమస్త దోషములను బోగొట్టునట్టి ఓ హరీ! నేను, నీకేపరతంత్రుడను. నారక్షణమును నేను జేసికొనుటకు నాకధికారమును శక్తియు లేదు అని శాస్త్రములవల్ల నిశ్చయముగ తెలిసికొనియున్నాను,, గనుక నే,నీప్రాప్తికై సాధనముగ కర్మజ్ఞాన భక్తియోగములను, నాపరతంత్రత్వమునకు విరోధంబగుటంబట్టియు అవిబహుకష్ట సాధ్యములగుటంబట్టియు అట్లుసమస్త క్లేశములను సహించినను అవి యపాయలేక తుదనెగ్గుట దుర్లభంబులగుటంబట్టియు అటుల ఒకవేళ నెరవేరినను నీకటాక్షములేక స్వయముగా మోక్షరూప ఫలంబు నివ్వజాలనివి యగుటంబట్టియు దేశకాల,జాతి, మొదలగు నియమముల నపేక్షించిన వగుటంబట్టియు శీఘ్రముగ ఫలము నివ్వనివి యగుటంబట్టియు బహుకాలమునకుగాని సాధించుటకలవిగానివియగుటంబట్టియు అట్టికర్మలు అనేకంబులగుటంబట్టియును వాటిని జేయజాలకున్నాడను, అయినను అకర్మాదులను,

బ్రాహ్మణాదివర్ణములకును బ్రహ్మచర్యాద్యాశ్రమములకునుచితంబుల గుటచేతను అవియుంగూడ కొన్నిఫలములకు అనగా స్వర్గాదులకును సాధనంబులగుటచేతను శాస్త్రవిహితంబులగుటచేతను ఆశాస్త్రము లందు నీచేత నేయుపదేశింపఁబడిన వగుటచేతనును నీయాజ్ఞా రూపం బులగు యీకర్మలనువిడుచుటచే ప్రత్యవాయముఘటస్థించునని భయ ముచేతను విడిచిపెట్టజాలకయున్నాడను.

మఱియు॥ చేతనుని పారతంత్ర్య స్వరూపమున కనురూపం బైనదియు సులభముగ జేయదగినదియు సుఖరూపంబును అపాయము లేనిదియు సిద్ధోపాయంబును స్వయముగ మోక్షఫలమును ఇచ్చునట్టి దియు జాత్యాది సాపేక్షలేనిదియును శీఘ్రముగ మోక్షఫలము నిచ్చునదియు ఇట్టిది అనేకములుగాక ఒక్కటిగానుండునదియు ఇట్లు సుకరంబగు ప్రపత్తిరూప ఉపాయంబు ఇట్టి దుఃఖమును బోగొట్టుటకై, నీచేత(సర్వధర్మాన్ పరిత్యజ్య) యను శ్లోకముచే చెప్పం బడినను, ఈప్రపత్తికి ముఖ్యాంగంబగు, సమస్తధర్మత్యాగము చేయ నలవిగాక యున్నందునను ఆట్టి ఆర్తియొక్క లేమివలననున్ను మోక్షార్థముగ కర్మాదులను కొంచమైన ననుష్ఠింపకుండనందునననున్ను దృఢమైన విశ్వాసము లేనందువలననున్ను సర్వధర్మత్యాగమంగ ముగగల ప్రపత్తినిఁజేయుటకశక్తుఁడనైయున్నాను. ఇందుచే నేమి యునుఁజేయజాలక, నిన్నుబొందుటకు సాధనము నెఱుంగక దుఃఖిం చుచు మిక్కిలికృశించుచున్నాను. అయినను. వాత్సల్యగుణాతిశయ ముచేతనర్జుననికి సారథియై యథార్థతత్త్వజ్ఞానోపదేశమునుచేసిన నీచే చెప్పంబడిన చరమశ్లోకార్థమును అనుసంధించుకొనుచు యీ యను సంధానముచేతనే ఈ బూర్వోక్తంబగు చరమశ్లోకములో నుత్తరా ర్థమునందు చెప్పంబడిన,భగవంతుడే ఉపాయంబను దృఢాధ్యవసాయ జ్ఞానమును నీయనుగ్రహమువలననే పొందియున్నాను. గనుక, అజ్ఞాం

నైనను శక్తిహీనుడును పరతంత్రుండునగు నాయొక్క సమస్తాపరాధ ములయొక్కయు (అపరాధమనగా! భగవన్నిగ్రహరూపంబు) అనగా! క్రిందచెప్పిన అవిద్యా కర్మ వాసనా రుచి ప్రకృతిసంబం ధములు, వీటివలనగలిగిన దేహంబులను అహంకార మమకారాదులు కలిగించిన నభ్యుదయప్రాప్తి పుణ్యపాప రూపంబులను పూర్వాఘ ములు పుణ్యపాపరూపంబులైన ప్రామాదికోత్తరాఘములు అనాది వాసనచేఁ జేయబడు కృత్యాకరణ అకృత్యకరణాదులు లోకాపవా ధిలిచేతను కరుణచేతను కౌటిల్యముచేతను చేయబడినవియును బుద్ధిపూర్వకముగ చేయఁబడినవియునైన భగవదాజ్ఞాతి లంఘనములను సర్వపాపములనుట. వీటియొక్క నాశమును (అనగా అశేష వినాశ రూపవాసనా నివృత్తిని) చేయగలనని దృఢ నిశ్చయముగలుగుటచే దుఃఖము నివర్తించి నిర్భరుఁడవగుమన్నాను అని తాత్పర్యము. అందు కర్మయోగమనగా! సమస్తశాస్త్రము లందును ప్రతిపాదింపఁబడు ఆత్మ పరింగితద్వారా తత్త్వమున నివని నిర్ణయము గలిగిన తరువాత, తనకాలమార్గముయొక్క సాక్షా త్కార జ్ఞానము దయింపుటకై చేరమనిచేఁజేయంబడు, యజ్ఞము దా నము తపస్సు మొదలగు కర్మలు. జ్ఞానయోగంబనగా! పైనచెప్పిన కర్మయోగముచే నిర్మలాంతఃకరణముగలవానికి గలిగెడు ఆత్మాను స్మరణము. భక్తియోగంబనగా! అజ్ఞానయోగముచే పొందబడిన యథా కారముగలవానికి గలిగెడు, తైలధారవలె విచ్ఛేదము లేనిదియు అపర బ్రహ్మయొక్క ధ్యానముతో సమానమైనదియు యత్యంత ప్రీతి రూపమైనదియునైన యాపరమాత్మవిషయకమైన యవిచ్ఛిన్నమైన (అనగా యవిచ్ఛిన్నమగుట) స్మరణపరంపర. ఇవియు కర్మయోగ, జ్ఞానయోగ, భక్తియోగములు.

ఇందు, కర్మజ్ఞానములతోఁగూడిన భక్తియోగమునకే మోక్షోపాయత్వముగాని, ప్రత్యేకించి కర్మయోగాదులకుపాయత్వమెచ్చటను లేదు అయినను, కామము, మోక్షము, ఇవి రెండు పురుషార్థములు(బురుషునిచే గోరఁబడినవి) అయినను వీటికుపయోగంబులగుటవలన, ధర్మార్థములనుగూడ బురుషార్థములని వాడుకయుండుపోలె, భక్తికంగంబులగుటవలన కర్మజ్ఞానములకుంగూడ మోక్షోపాయంబులని వ్యవహారముగాని ప్రత్యేకముగ వీటికుపాయత్వములేదు.

ఇట్లు పలు దుఃఖించుచున్నాను, దైన్యముగలవాడనగుచున్నాను అనుటవలన తన(జీవుని) యొక్క స్థితినిజూచుకొని దుఃఖమున్నూ, భగవంతుని, సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వాదులనుజూచి దైన్యమున్నూ యల్లప్పుడును అధికారి చేసినుండి వర్తింపవలయునని సూచింపఁబడు చున్నది. మఱియు, ఈశ్లోకములో (అస్మి) యనువర్తమాననిర్దేశమువలన అధికారికిగల్గిన, భగవంతుడే ఉపాయమను అధ్యవసాయమునకు చాంచల్యముండఁగూడదని సూచితంబయ్యె.

నీవు ఉపాయమని ఉపదేశించిన వాక్యమును విని, అశక్తుండను అల్పజ్ఞుండను పాపినియగు నాకిట్లు భగవత్ప్రాప్తి గలుగునను దుఃఖము నివర్తించి, సర్వశక్తియు సర్వజ్ఞుండవునగు నీవు నాపాపములను బోగొట్టి నీప్రాప్తిని లభింపజేయుదవని దృఢముగ నమ్మియున్నాను అని, ఈగ్రంథకర్తలగు భట్టరువారు, ఇట్టి అనుష్ఠానమును, తామనుష్ఠించి లోకమునకు జూపుచు ఈ గ్రంథమును నిగమించుచున్నారు.

ఇట్లు ఆంధ్రప్రతిపద టీకా తాత్పర్యసహితంబగు
అష్టశ్లోకి ముగిసెను.

శ్రీభట్టరుతిరువడిఘళేశరణం.

***

వ్యా॥ హేహారే! ఆశ్రితదురితనివర్తక। మయి।సదా-సంతతం, సార్వకాలికమిత్యర్థః । త్వయ్యధీనఃత్వదధీనః తస్యభావః । తత్తాతాం త్వదాయత్తస్వరూపస్థితిప్రవృత్తికత్వం, త్వదేకపారతన్త్ర్యమితియావత్ । నిశ్చిత్య* (ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేర్జునతిష్ఠతి । భ్రామయన్సర్వభూతానియంత్రారూఢానిమాయయా)౧(భూమిరాపోనలోవాయుఃఖం మనోబుద్ధిరేవచ।అహంకార ఇతీయంమేభిన్నాప్రకృతిరష్టధా॥అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధిమేపరాం । జీవభూతాం మహాబాహో యయేదంధార్యతేజగత్) ఇత్యాది పూర్వోక్తరీత్యా నిర్ణీయ,కర్మఆదిఃయేషాంతేకర్మాదయః తేచతే ఉపాయాశ్చ తాః కర్మాద్యుపాయాః కర్మయోగ జ్ఞానయోగ భక్తియోగాః ఇత్యర్థః, తత్రకర్మయోగోనామ-శాస్త్ర

---

* ౩౧ పు-౨౦ పఙ్క్తిచూచేది.

(౧) భూమియు జలము అగ్నియు వాయువు ఆకాశము మనస్సు బుద్ధి అహంకారము ఇట్లని ఎనిమిది విధంబులుగనుండు ఈ ప్రకృతి నాకు శేషభూతము ఈప్రకృతి తక్కువైనది, దీనికంటెను ఇతరంబైనదియు ప్రధానంబైనదియునైన ప్రకృతిని జీవాత్మరూపంబైనదానినిగ తెలిసికొనుము. ఏ (జీవరూపంబైన) ఈప్రకృతిచేత ఈ జగత్తు ధరింపబడుచున్నదో!

ఇత్యాదులు, చేతనాచేతనములు ఈశ్వరునికి అధీనములను టకు సాధకవచనములు.

ర్థతత్త్వ నిర్ణయానన్తరం జ్ఞాననిష్పత్తయె క్రియమాణ యజ్ఞదానతపః ప్రభృతికం। తేనజితస్వాంతస్య పరిశుద్ధాత్మ భావనాజ్ఞానయోగః। తేనలబ్ధాధికారస్య, తైలధారావత్ అవిచ్ఛిన్నదర్శనసమానాకారప్రీతిరూపాపన్నస్మృతిసన్త తిః భక్తియోగః। కర్మజ్ఞానాంగికాయాః భక్తేరేవఉపాయ త్వేనకర్మజ్ఞానయోః పృథగుపాయత్వాభావేపి అత్రసర్వే షాంతుల్యవదుపాయత్వోక్తిః,, చత్వారః పురుషార్థా ఇతి ప్రణాళికామపేక్ష్య. కామమోక్షౌహి పురుషార్థాః తదుపయోగినౌ ధర్మార్థౌ కర్మజ్ఞానయోగాది సాధనాను ష్ఠానయోగ్యతాపాదకస్నానసంధ్యోపాసనాది నిత్యనైమి త్తికానాంఅవతారరహస్యజ్ఞాన పురుషోత్తమవిద్యా దివ్య దేశవాస నామసంకీర్తన దీపారోపణ మాల్యసమర్పణాదీ నాంచ యథాసంభవం కర్మజ్ఞానాద్యేవఅన్తర్భావః । అవతారరహస్యజ్ఞానాదీనాం మోక్షోపాయత్వోక్తిః భ క్త్యంగతయాప్రధానఫలేనైవఫలవత్త్వాభిప్రాయా। కర్తు మనలం - స్వరూపవిరుద్ధత్వాత్ దుఃఖబహుళత్వాత్ సా పాయత్వాత్ స్వతఃఫలాఽసాధనత్వాత్ సాపేక్షత్వాత్ వి ళంబ్యఫలప్రదత్వాత్ చిరకాలసాధ్యత్వాత్ అనేకత్వాచ్చ అనుష్ఠాతుంఅసమర్థః, త్యక్తుమనలం - వర్ణాశ్రమోచిత త్వేన అభిమతఫలసాధనత్వేనచ శాస్త్రచోదితత్వాత్ త్వ యోపదిష్టత్వాచ్చ ప్రత్యవాయభీత్యావిహాతుంఅసమర్థః,

అత్రాయంనిర్ణయః। భక్తియోగస్యఅంగభూతకర్మయోగ జ్ఞానయోగాది కరణాత్కారణంతత్త్యాగాత్త్యాగః । సవిశే షణేహీతి న్యాయాత్, భోజనపూర్వభావిన్యాః క్షుధ ఇవకైంకర్య పూర్వభావిన్యాఃభక్తేఃత్యాగాయోగాత్ ని త్యనైమిత్తికానాం సాధనానుష్ఠానయోగ్యతా పాదక త్వాకారేణత్యాగః భగవదారాధనే యోగ్యతాపాదక త్వాకారేణ కైంకర్యత్వాకారేణచ అనుష్ఠానమవగత మితి । ప్రపత్తిమప్యనలం । స్వరూపానురూపత్వసుకరత్వ సుఖరూపత్వనిరపాయత్వ సిద్ధత్వస్వతఃఫలసాధనత్వనిరపే క్షత్వఅవిలంబఫలప్రదత్వ ఏకత్వాదిభిఃసుకరోపాయెశోక నివృత్త్యర్థమభిహితేఽపి, తదంగభూతసర్వధర్మత్యాగస్య ఆవశ్యకత్వాత్ దార్ఢ్యభావాత్ ఆకించన్యాభావాత్ మహా విశ్వాసాభావాచ్చసర్వధర్మత్యాగాంగకంప్రపదనం కర్తు మప్యసమర్థః అహందుఃఖాకులఃశోకావిష్టస్సన్। సీదామి కృశీభవామి । ఏవంశోకనిమిత్తంఉక్త్వాశోకనివృత్తిహే తుమాహ ।ఏతదిత్యాదినా। సారథిః-వాత్సల్యాతిరేకాత్ అర్జునసారథీభూతస్య, తే-పరమాప్తస్యభవతస్తు,చరమం- అంతిమం, వాక్యం-వాక్యార్థం, సర్వధర్మానిత్యాది చర మశ్లోకార్థమిత్యర్థః । స్మరన్-అనుసంధధానస్సన్, తతఎ వహితోః। పునః। ఏతత్పూర్వోక్తం జ్ఞానం-పూర్వా [illegible]క్తభగవదేకోపాయత్వాధ్యవసాయం । ఉపేయుషః-

త్వత్ప్రసాదాత్ప్రవ్రత్తః। మమ-అజ్ఞస్యఅశక్తస్యఅప్రాప్తస్యమె, సర్వాపరాధక్షయం-సర్వేషాంఅపరాధానాం అవిద్యాకర్మవాసనారుచిప్రకృతిసంబంధానాంతదవాన్తరభేదానాం అహంకారమమకారాదీనాంసంచితానభ్యుపగతప్రారబ్ధపుణ్యపాపరూపపూర్వాఘానాం పుణ్యపాపరూపప్రామాదికోత్తరాఘానాం అనాదివాసనాకృతతృణచ్ఛేదకండూయనాదీనాం లోకాపవాదభీత్యాకరుణయాకాలుష్యేణచకృతానాం కేషాంచిద్బుద్ధిపూర్వకృతానాంచసర్వేషాంప్రాప్తివిరోధినాం । క్షయం-అశ్లేషవినాశరూపనవాసనానివృత్తిం,అపరాధశబ్దేనపాపానాంభగవన్నిగ్రహరూపత్వముక్తం।-౨(యత్త్వత్ప్రియంతదిహపుణ్యంఅపుణ్యమన్యత్ నాన్యత్ తయోఽభవతిలక్షణమత్రజాతు । ధూర్తాయితం తవతుయత్కిలరాసగోష్ఠ్యాంతత్ కీర్తనంపరమపావనం ఆమనన్తి) ఇత్యభియుక్తోక్తేః । తన్నివృత్తిశ్చత్వత్ క్షమయైవభవతి॥ 3(యద్బ్రహ్మకల్పనియుతానుభ

(౨) ఏది నీకు అభిమతంబో అదియే పుణ్యము. నీకభిమతము గానిదియే పాపము ఇంతకంటె వేరొకటనుగా, ఆపుణ్యపాపములకు లేదు. (ఇందుకుదృష్టాంతము) రాసక్రీడ యందలి ఏ నీయొక్క పూర్త వ్యాపారముగలదో! దానిని కీర్తనముచేయుటయే పరమపావనంబని (మహాత్ములు) చెప్పుచున్నారు.— ... భగవన్నిగ్రహ రూపంబనుటకు ప్రమాణము.

(3) అనేకకోటిబ్రహ్మకల్పములప్రమాణ కాలమనుభవించినను

వేష్యనాశ్యంతత్కిల్బిషం స్పృశతిజన్తురిహాక్షణార్ధే। ఏవంస దాసకలజన్మసుసాపరాధం త్వామ్యస్యహోతదభిసంధి విరామమాత్రాత్) ఇత్యాచార్యవచనమత్రప్రమాణం।అశ్లేషో నామ ఉత్పత్స్యమానశక్తిప్రతిబంధః। వినాశోనామ ఉత్పన్నశక్తివినాశః । అశ్లిష్టవినష్టయోరుత్తరపూర్వసుకృతయోస్తు దృశయోస్తద్దుష్కృతయోశ్చ శరీరావసానేను హృద్విషత్ సంక్రమణంశ్రూయతే । ౪(తస్యపుత్రాదాయముపయంతి । సుహృదస్సాధుకృత్యాం । ద్విషంతః పాపకృత్యాం । తస్యప్రియాజ్ఞాతయస్సుకృతముపయాంతి। అప్రి

తీరనియేపాపము గలదో! అట్టిదోషములను చేయనుందును ఒక అరక్షణ కాలములో జేయుచున్నాడు, ఇటులనెల్లప్పుడును ప్రతిజన్మయందును అపరాధియైనను వీనిని, ఒకపాపమును జేసి ముగించినపిదప మరియొక పాపమును జేయవలయునను జ్ఞానము బుట్టుటకుముందలి నిముష ములో వీడుపాపమును చేయలేదనియెంచి ఇంతమాత్రమును ఆధారము గా జేసికొని రక్షించుచున్నావు. ఇదియేమి ఆశ్చర్యము.

ఇట్టి పూర్వాచార్య శ్రీసూక్తి, అట్టిపాపమునకు నాశమును నీయొక్క క్షమాగుణముచేతనే గలుగుననుటకు ప్రమాణము.

(౪) ఆముక్తపురుషుని పుత్రులు (వీని) దాయమును పొందుచున్నారు (వీనికి) మిత్రులు (వీని) పుణ్యకృత్యములను పొందుచున్నారు. శత్రువులు పాపకృత్యములను పొందుచున్నారు. వానికి ప్రియులైన జ్ఞాతులు, సత్కృత్యమును పొందుచున్నారు. శత్రువులు దుష్కృత్యమును పొందుచున్నారు. క్రింద బ్రహ్మజ్ఞానికి పూర్వాఘము నశించుననియు ఉత్తరాఘము అంటదనియు చెప్పియున్నారు

యాదుష్కృతం) ఇత్యాది । ఏతత్ప్రపఞ్చో భాష్యాదౌ
ద్రష్టవ్యః । కర్తాసి-కరిష్యసి, ఇతిదృఢోఽస్మి - అవసాదనివృ
త్త్యానిర్భరోభవామి ఇత్యర్థః. సీదామిదృఢోఽస్మీత్యా
భ్యాం స్వావలోకనేన అవసాదః భగవద్గుణావలోకనేన
దార్ఢ్యంచ, అధికారిణో యావజ్జీవ మనువర్తనీయమితి
సూచితం। అస్మి ఇతివర్తమాననిర్దేశేన అధ్యవసాయస్య
చాంచల్యాభావస్సూచితః। స్మరన్నితివర్తమాననిర్దేశేన,
తదర్థానుసంధానేనైవకాలక్షేపః కర్తవ్యః ఇతిసూచితః।
౫ (కర్మజ్ఞానముపాసనంచ శరణవ్రజ్యా ఇతిచావస్థితాః
సన్మార్గాః అపవర్గసాధనవిధౌ సద్వారకాఽద్వారకాః ।

అయితే ఇవి యేమియగుననగా! అజ్ఞానియొక్క పుణ్యకర్మను వాని మిత్రులు బొందుదురనియు పాపమును వీనిశత్రువులు (అనగా బ్రహ్మవేత్తను నిందించినవారలు) బొందుదురనియును చెప్పంబడినది. పై శ్రుతులన్నియు నిందుకు ప్రమాణములు. ఈసంగతి శ్రీభాష్యములో విస్తారముగ చెప్పంబడినది.

(౫) మోక్షమునుసాధించుటకు మంచిమార్గములైనవి (అనగా ఉపాయములనుట) కర్మయోగము, జ్ఞానయోగము, భక్తియోగము, ప్రపత్తి అను ఈనాలుగుపాయములు,, వీటిలోకొన్ని అద్వారకములును గొన్నిసద్వారకములును అయివున్నవి. (అద్వారకము లనగా ఇతరసాపేక్షలేక స్వయముగా మోక్షమునిచ్చునవి అనగా సిద్ధోపాయరూపంబగు ప్రపత్తి). సద్వారకములనగా! ఇతరసాపేక్షలేక స్వయముగా మోక్షము నివ్వజాలని, కర్మయోగము జ్ఞానయోగము భక్తిఅనునవి. మఱియు నీకర్మజ్ఞానాదులు వాల్గును, ఏకాకృతియో

ఏకద్వ్యాకృతి యోగసంభృత పృథగ్భావాను భావాని
మార్గే సమ్యక్ప్రతిష్ఠే శరణ్యసారథిగిరామస్త్రేరమస్త్రైబు
ధాః ॥ ౬ (శాఖానాముపరిస్థితేన మనునామూలేన లబ్ధా
త్మకః సత్తాహేతుసకృజ్జపేన సకలం కాలం ద్వయేనక్షిపన్।

గము ద్వ్యాకృతియోగము అను వేరైన, రెండు భావములు గలది: అనగా! ప్రపత్తి ఏకాకృతియోగముగలదనియు భక్తి కర్మజ్ఞానములంబైన రెండు ఆకృతుల సంబంధము గలదనియు నర్థము. ప్రపత్తిసాధనంబనియు సిద్ధోపాయము సర్వేశ్వరుండనియును, వేదాంతదేశికులవారి సిద్ధాంతము, గనుకనే ఈశ్లోకములో వేదాన్తదేశికులవారు ఏకాకృతియోగముగలది ప్రపత్తియనిపాదించియున్నారు. పిళ్లలోకాచార్యులవారు ప్రపత్తికి సాధనత్వము నంగీకరించలేదు. ఇట్లు సద్వారక అద్వారకములనియు ఏకాకృతియోగము ద్వ్యాకృతియోగము అను భేదములుగలవియునైన ఈనానుపాయములను బాగుగ పరిశీలించి జ్ఞానవంతులు (సకలజగ) ద్రక్షకుండును (అర్జునునికి) సారథియునైనవానిచే చెప్పంబడిన భగవద్గీతాశాస్త్రకంబైన వాక్యములయొక్క తుదనుండునట్టి చరమశ్లోకమందు రమించుచున్నారు. అనగా! కృష్ణునిచే చెప్పంబడిన ప్రపత్తియేముఖ్యోపాయంబనియెంచి దానియందు మిక్కిలి అభినివేశముగలవారలై జ్ఞానులు ప్రపత్తినే యనుష్ఠింపుచున్నారని తాత్పర్యము.

(౬) వేదాంతములందు విలసిల్లుచున్నట్టి మూలమంత్రముచేపొందబడినఆత్మజ్ఞానముగలవారును ఒక్కమారుచ్ఛరించిననే మోక్షసత్తకు కారణంబైన ద్వయమంత్రానుసంధానముచేతనే కాలయాపనము

వేదోక్తం సవిహారసారథిదయాగుమ్ఫేన విస్రమ్భితాస్సార
ఙ్ఞోయదికల్పిద స్త్రిభువనే నాథస్సయూథస్యనః) ఇత్యాదిక
మన్త్రానుసంధేయమ్ । దృఢోస్మీతిస్వనిష్ఠాప్రదర్శనేన ప్ర
బంధశ్చనిగమితః ॥ ౮ ॥ ౭(ఇత్థంబాలప్రబోధార్థం అష్ట
శ్లోక్యాయథాశ్రుతప్ర వర్ణితా౭గ్గోమహాత్మానః క్షమంతుమ
ర్హథసాహసమ్॥ ౭

ఇత్యష్టశ్లోకీ సవ్యాఖ్యా సంపూర్ణా.

శ్రీః శ్రీః శ్రీః.

***

చేయువారును, వేదాన్తములందు విహరించునట్టి సారథియైన కృష్ణుని యొక్క దయాగుణముచే విశ్వసింపజేయబడినవారునై ఇట్లు రహస్యత్రయసారమును బాగుగ నెఱింగినవారలవగైనను బుడమియందుండిరేని అట్టివారల మాసమూహమునకు నాథులు అనిఅర్థము. అనగా! విధిరూపంబగు తిరుమంత్రార్థజ్ఞానముగలవారలై తదనుష్ఠాన ప్రతిపాదకంబగుద్వయార్థానుసంధానమునొనరించుచు శరణ్యుండగు ఈశ్వరునిచే చేయదగుసకలపాపనివృత్తిని వానిచే స్వయముగా ప్రతిపాదించునట్టి చరమశ్లోకార్థజ్ఞానముగలిగి దానిచే విశ్వాసముగలవారలైన ప్రపన్నసార్వభౌములే మాకును మాసంబంధులకును నాయకులని తాత్పర్యము.

(౭) ఇటుల బాలులకందరికిని సులభముగ అష్టశ్లోకియొక్క అర్థము తెలియుటకై ఈయష్టశ్లోకి ఆచార్యులవలన వినబడిన అర్థముల ఈవ్యాఖ్యానరూపంబుగ నాచేత చెప్పంబడినది. ఓమహాత్ములారా ఈసాహసమును క్షమింతురుగాక.

శ్రీమదష్టాక్షరమంత్రార్థః। జీవః విష్ణోరేవ శేషభూతః నస్వతంత్రః జీవస్యభగవానేవరక్షకః నస్వయం। సర్వశేషిణేనారాయణాయ సర్వదేశసర్వకాల సర్వావస్థోచిత సహజ సకలవిధకైంకర్యాణి కర్తవ్యానినస్వార్థం ఇతివిధిప్రకారః ॥ అహంవిష్ణోరేవ శేషభూతః నస్వతంత్రః మమభగవానేవరక్షకః నాహం. అహం సర్వశేషిణే నారాయణాయ సర్వదేశ సర్వకాల సర్వావస్థోచిత సహజ సకలవిధకైంకర్యాణి కరవాణిమదర్థంనకరవాణి ఇత్యనుసంధానక్రమః॥

మూలమంత్రార్థము.

జీవుడు విష్ణువునకే శేషభూతుండు (అనగా యథేష్టవినియోగార్హుండు) తనకుతాను స్వతంత్రుండుగాడు,, ఈజీవునికి భగవంతుడే రక్షకుండుగాని తానుగాడు,, సమస్తచేతనా చేతనములకును శేషియగు శ్రీమన్నారాయణునికొరకే, సర్వదేశసర్వకాల సర్వావస్థలయందును యథోచితంబులై స్వభావసిద్ధంబులైన కైంకర్యములను చేయవలయును తనకొరకై ఒకటియుంజేయగూడదు. ఇట్లని ఈమంత్రము, స్వస్వరూపపరస్వరూప ఉపాయస్వరూప ఉపేయస్వరూప విరోధిస్వరూపములనువిధించి చెప్పుచున్నది. ఈఅర్థములను చేతనుండనుసంధించుక్రమము॥ నేనువిష్ణువునకే శేషభూతుడను నేను స్వతంత్రుడనుగాను,, నాకుభగవంతుడే రక్షకుండు నేనుగాను,, నేను నారాయణునికొరకే, సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందు నుచితంబులైన కైంకర్యములను సహజసిద్ధముగ చేయుచున్నాను నాకొరకు నేనుచేయుటలేదు, ఇట్లని చేతనుండు ఈమంత్రార్థము ననుసంధించుకొను విధానము.

అథద్వయార్థః॥ శ్రియంపురుషకారతయాఽఽశ్రిత్యత యానిత్యసంశ్లిష్టస్య ఆశ్రయణసౌకర్యాపాదక ఆశ్రితకా ర్యాపాదక వాత్సల్యస్వామిత్వసౌశీల్యసౌలభ్య జ్ఞానశక్తి పూర్తిప్రాప్తిగుణశాలినోభగవతఃచరణౌ ఉపాయత్వేన అధ్యవస్యామి ప్రాప్యభూతయా శ్రియానిత్యసంశ్లిష్టాయ సర్వశేషిణే నారాయణాయ సర్వదేశ సర్వకాల సర్వా వస్థోచిత సహజసకలవిధకైంకర్యాణి కరవాణి. మదర్థం నకరవాణి ఇతిద్వయార్థః॥

ద్వయమంత్రార్థము.

ముందుగ లక్ష్మిని పురుషకారభూతురాలుగ నాశ్రయించి, ఆమెతోడ నెల్లప్పుడును గూడియుండువాడును, తననాశ్రయిం చుటకు సౌకర్యములను జేయునట్టివియు ఆశ్రయించిన వార ల గార్యములను నెరవేర్పందగియుండు నట్టివియునైన, వాత్స ల్యము, స్వామిత్వము, సౌశీల్యము, సౌలభ్యము, జ్ఞానము, శక్తి, పూర్తి, ప్రాప్తి, ఇట్టికళ్యాణగుణములుగలవాడునైన భగవంతుని యొక్క పాదపద్మములను(తిరువడిని) ఉపాయముగనమ్ముచున్నాను. (మఱియు) ప్రాప్యురాలగు ఆలక్ష్మితో (పిరాట్టితో) ఎల్లప్పుడును గూడియుండు సర్వశేషియగు శ్రీమన్నారాయణునికే, సర్వదేశసర్వ కాల సర్వావస్థోచిత సకలసహజకైంకర్యములను జేయుచున్నా డను నాకై నేనుజేసుకొనను. ఇట్లు ద్వయమంత్రార్థము.

అథచరమశ్లోకార్థః॥సాధనబుధ్యాక్రియమాణాన్ శ్రుతిస్మృతిచోదితనిత్యనైమిత్తికాదిరూపాన్ కర్మజ్ఞానభక్తి యోగాన్ రుచివాసనాభిస్సహ అపునర్భవంవిహాయ ఆశ్ర

యణసౌకర్యాపాదక వాత్సల్యస్వామిత్వసౌశీల్య సౌలభ్య గుణశాలినంమామేవ ఉపాయతయా అధ్యవస్య. ఆశ్రిత కార్యాపాదక జ్ఞాన శక్తి పూర్తి ప్రాప్తిగుణశాల్యహం మామేవోపాయతయాఆశ్రితం అజ్ఞంఅశక్తంఅప్రాప్తం భవన్తం సర్వేభ్యఃమత్ప్రాప్తిప్రతిబంధకేభ్యః ముక్తం కరిష్యామి శోకంమాకార్షీః ఇతిచరమశ్లోకార్థః॥ శ్రీరస్తు.

చరమశ్లోకార్థము.

మోక్షసాధనములనే జ్ఞానముచేఁజేయుంబడు శ్రుతిస్మృతివిహితంబులై నిత్యనైమిత్తికాదిరూపంబులైన కర్మజ్ఞాన భక్తియోగములన్నిటి యుపాయత్వబుద్ధిని, రుచివాసనలతోఁగూడ తిరిగి బుట్టకుండునట్లు విడిచి ఆశ్రయణసౌకర్యాపాదకములైన సౌశీల్యసౌలభ్య గుణపూర్తిగల నన్నునే సర్వవిధోపాయంబుగ నమ్మియుండుము. నన్నే యుపాయముగా నమ్మినవాడవును అజ్ఞుండవును అశక్తుండవును అప్రాప్తయు (నచేతనీవుబొందువాడవుగావనుట) నైననిన్నును, ఆశ్రితులకార్యములను జేయునట్టి జ్ఞాన శక్తి పూర్తి ప్రాప్తి యను గుణములుగలనేను, నన్నుబొందుటకు ప్రతిబంధకములైన సమస్త పుణ్యపాపములవల్లనుండియు విముక్తునిగ జేసెదను. గనుక దుఃఖింపకుము. ఇట్లుచరమశ్లోకార్థము.

ఇట్లు, అష్టశ్లోకికి శ్రీ-ఉ-వే-శ్రీమాన్, కవివల్లభ బిరుదా
ంకితులైన అ-తి-కాం-భాష్యకారాచార్యులవారిచే
వ్రాయఁబడిన ఆంధ్రప్రతిపదటీకాతాత్పర్యములును
రహస్యత్రయసారార్థ తాత్పర్యమును ముగిసెను.

శ్రీరస్తు.